మన సమగ్ర
# ప్రజావాణి
తెలుగు డైలీ
RNI NO:TGTEL/25/A5443
MANA SAMAGRA PRAJAVANI TELUGU DAILY

| రాజన్న సిరిసిల్ల | మంగళవారం | 04.08.2026 | సంపుటి : 01 | సంచిక : 213 | పేజీలు : 12 | వెల : 2/- |
|---|---|---|---|---|---|---|
| RAJANNA SIRICILLA | TUESDAY | 04.08.2026 | Volume : 01 | Issue :213 | Pages : 12 | Cost : 2/- |


Wanted Reporters
తెలుగు రాష్ట్రాల్లో దిగ్విజయంగా నడుపబడుతున్న
ప్రజావాణి దిన పత్రిక మరియు ప్రజావాణి చానెల్
నందు పనిచేయుటకు జిల్లాలు మరియు మండలాల వారీగా
విలేఖరులు కావలెను
(కొత్తవారికి అవకాశం, అనుభవం కల వారికి ప్రాధాన్యత)
Ph: 9440032006

## నిమ్స్‌లో రెండున్నరేళ్లలో వెయ్యి రోబోటిక్
# శస్త్రచికిత్సలు పూర్తి

**హైదరాబాద్, ఆగస్టు 3 :** నిమ్స్‌లో రెండున్నరేళ్లలో వెయ్యి రోబోటిక్ శస్త్రచికిత్సలు విజయవంతంగా పూర్తి అయ్యాయని తెలంగాణ ముఖ్యమంత్రి ఎ. రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. ఈ ఘనత సాధించినందుకు నిమ్స్? డైరెక్టర్? రాహుల్? దేవరాజ్‌తో పాటు వైద్య బృందం, నర్సింగ్ సిబ్బంది, ఆపరేషన్ థియేటర్ బృందానికి అభినందనలు తెలిపారు. ప్రభుత్వ ఆస్పత్రుల్లో అత్యాధునిక వైద్య సేవలను సామాన్య ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలనే ప్రజా ప్రభుత్వ సంకల్పం నెరవేరిందని వ్యాఖ్యానించారు. నిమ్స్‌లో ఇప్పటివరకు నిర్వహించిన రోబోటిక్ సర్జరీల్లో 90 శాతానికి పైగా ఆరోగ్యశ్రీ, ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా ఉచితంగా నిర్వహించడం ప్రత్యేకంగా అభినందించాల్సిన విషయమని సీఎం పేర్కొన్నారు. ఇటీవలే రెండు వేల కిడ్నీ మార్పిడి శస్త్రచికిత్సలను పూర్తి చేసిన నిమ్స్, ఇప్పుడు వెయ్యి రోబోటిక్ సర్జరీల మైలురాయిని చేరుకోవటం ద్వారా కొత్త రికార్డు నెలకొల్పిందని చెప్పుకొచ్చారు. వైద్య రంగంలో నిమ్స్ మరిన్ని మైలురాళ్లు సాధించాలని సీఎం రేవంత్‌రెడ్డి ఆకాంక్షించారు. ప్రభుత్వాస్పత్రుల్లో అత్యాధునిక వైద్య సేవలు: దామోదరనిమ్స్‌లో రెండున్నరేళ్లలో 1,000 రోబోటిక్ సర్జరీలు పూర్తి అయ్యాయని తెలంగాణ మంత్రి దామోదర రాజనర్సింహ వ్యాఖ్యానించారు. ఈరోజు (సోమవారం) రాష్ట్ర సచివాలయంలో నిమ్స్ వైద్య



బృందం మంత్రిని కలిశారు. ఈ సందర్భంగా వారిని మంత్రి దామోదర అభినందించారు. ఈ సందర్భంగా మంత్రి దామోదర మాట్లాడారు. ప్రభుత్వాస్పత్రుల్లో అత్యాధునిక వైద్య సేవలకు నిదర్శనమని పేర్కొన్నారు. ఇప్పటికే 2,000 కిడ్నీ మార్పిడి శస్త్రచికిత్సల ను నిమ్స్ పూర్తి చేసిందని వెల్లడించారు. దక్షిణ భారత ప్రభుత్వ రంగంలో తొలి రోబోటిక్ కిడ్నీ ట్రాన్స్ ప్లాంట్‌ను నిమ్స్ చేసిందని మంత్రి దామోదర చెప్పుకొచ్చారు. 90 శాతానికి పైగా రోబోటిక్ సర్జరీలు ఆరోగ్యశ్రీ, సీఎంఆర్ఎఫ్ ద్వారా ఉచితమని తెలిపారు. యూరాలజీలో 590, గ్యాస్ట్రోలో 248, ఆంకాలజీలో 162 రోబోటిక్ సర్జరీలు జరుగుతాయని వివరించారు. ఎంఎన్‌జే లోనూ విజయ వంతంగా రోబోటిక్ సర్జరీలు నిర్వహి స్తున్న ట్లు చెప్పుకొచ్చారు. కొత్త టిమ్స్, గాంధీ, ఉస్మానియాలో రోబోటిక్ ఆపరే షన్ థియేటర్లు ఏర్పాటు చేస్తున్నట్లు వెల్లడించారు. ప్రపంచ స్థాయి వైద్య సేవల ను అందుబాటులోకి తెస్తున్నామని మంత్రి దామోదర రాజనర్సింహ పేర్కొన్నారు.

## ఆ కోల్ బ్లాక్ సింగరేణికి దక్కడం
# సంతోషకరం



**ఢిల్లీ, ఆగస్టు 3 :** డిప్‌సైడ్ కోల్ బ్లాక్ సింగరేణికి దక్కడం సంతోషకరమని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా సింగరేణి కార్మికులకు, కార్మికుల కుటుంబ సభ్యులకు, కార్మిక సంఘాల ప్రతినిధులకు, సింగరేణి అధికారులకు. తెలంగాణ ప్రజలకు అభినందనలు తెలిపారు. ఈ మేరకు కిషన్‌రెడ్డి ఓ ప్రకటన విడుదల చేశారు. ఇటీవల.. ఒడిశాలోని నైని కోల్ బ్లాక్, తాడిచర్ల -2 బ్లాక్ సింగరేణి సిగలో చేరిన సందర్భంలో.. డిప్ సైడ్ బ్లాక్‌ను కూడా సింగరేణికే దక్కేలా చొరవ తీసుకోవాలని కార్మికులు, యూనియన్ లీడర్ల నుంచి డిమాండ్లు వచ్చాయని ప్రస్తావించారు.

ాఖూజ–2 డిప్‌సైడ్ బ్లాక్ సింగరేణికి వచ్చే విధంగా అన్ని రకాలుగా బాధ్యత వహిం చానని తెలిపారు. తాను కేంద్ర మంత్రిగానే కాకుండా తెలంగాణ బిడ్డగా.. సింగరేణి శ్రేయస్సు, అభివృద్ధి, సింగరేణి కార్మికులను ప్రేమించే వ్యక్తిగా ప్రత్యేక కృషి చేశానని చెప్పుకొచ్చారు. 25 ఏళ్లపా టు ఈ మైన్ నడుస్తుంది. తన సహకారం ఫలితంగా సింగరేణి విజయం సాధించడం చాలా సంతోష కరమైన విషయమని కిషన్‌రెడ్డి వ్యాఖ్యానించారు. ఈ నేపథ్యంలో (3 ఆగస్టు, 2026) వేలం ప్రక్రియ పూర్తయి పోయిందని వెల్లడించారు. ఈ విధానంలో సింగరేణి సంస్థకు మణుగూరు ాఖూజ–2 డిప్‌సైడ్ బ్లాక్‌ను కేటాయిస్తున్నట్లు తెలిపారు. దక్షిణ భారతదేశంలో ఉన్న ఏకైక బొగ్గు ఉత్పత్తి సంస్థ అయిన సింగరేణి సంస్థ.. ఈ డిప్ సైడ్ బ్లాక్ వల్ల సుమారు 180 మిలియన్ టన్నుల బొగ్గు రిజర్వ్ ఉన్నాయని వెల్లడించారు. ఈ సంవత్సరానికి 6 మిలియన్ టన్నుల చొప్పున 25 ఏళ్లపాటు ఈ మైన్ నడుస్తుందని స్పష్టం చేశారు.

## జోగినిలకు ప్రత్యేక గుర్తింపు..
# గుర్తింపు కార్డులు జారీ చేస్తాం



**హైదరాబాద్, ఆగస్టు 3:** లాల్‌దర్వాజా సింహవాహిని మహంకాళి బోనాల సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ కీలక ప్రకటనలు చేశారు. జోగినిలకు ప్రత్యేక గుర్తింపు, గుర్తింపు కార్డుల జారీతో పాటు భవిష్యత్తులో వారికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రభుత్వం అన్నివిధాలా అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈ తెలంగాణ ప్రజలందరికీ శుభదినమని అన్నారు. అమ్మవారి ఆశీర్వాదంతో రాష్ట్రంలో సమృద్ధిగా వర్షాలు కురిసి ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బోనాల జాతర కోసం ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేసిందని తెలిపారు. ఈసారి భక్తులు భారీ సంఖ్యలో తరలిరావడం తో కొంత ఒత్తిడి ఏర్పడినా, దర్శనాలు సజావుగా జరిగేలా అధికారులు సమన్వయంతో పనిచేశారని చెప్పారు. జోగినిలకు ప్రత్యేక గుర్తింపు కల్పించాలని వారు కోరిన విషయాన్ని ప్రభుత్వం సానుకూలంగా పరిశీలిస్తోందని మంత్రి వెల్లడించారు. భవిష్యత్తులో జోగినిలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకుంటామని, వారికి గుర్తింపు కార్డులు జారీ చేసే అంశాన్ని పరిశీలిస్తున్నామని చెప్పారు. అలాగే మున్సిపల్ ఎన్నికల్లో వారిని కో–ఆప్షన్ సభ్యులుగా తీసుకునే దిశగా కూడా ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని తెలిపారు. అమ్మవారికి సేవ చేసే వారికి మూడు శాఖల సమన్వయంతో లాల్‌దర్వాజా బోనాల సందర్భంగా మరింత మెరుగైన ఏర్పాట్లు చేస్తామని, జోగినిలకు అధికారిక గుర్తింపు కల్పించే అంశంపై సంబంధిత మంత్రితో చర్చించి తుది నిర్ణయం తీసుకుంటామని మంత్రి పొన్నం ప్రభాకర్ స్పష్టం చేశారు.

### వాటిపై వివరణ ఇచ్చేందుకు మోదీ, అమిత్ షా సభకు రావాలి



**న్యూ ఢిల్లీ :** ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర హోం మంత్రి అమిత్ షాపై కాంగ్రెస్ చీఫ్ మల్లికార్జున ఖర్గే మండిపడ్డారు. ఇటీవల జరిగిన విద్యార్థుల నిరసనల అణచివేత, అయోధ్య రామమందిర విరాళాల దుర్వినియోగం వంటి అంశాలపై ప్రభుత్వ వైఖరిని వివరించేందుకు ప్రధాని మోదీ, అమిత్ షా పార్లమెంట్‌కు రావాలని డిమాండ్ చేశారు. ఈ విషయాలపై ఇరువురు సభకు వచ్చి తమ అభిప్రాయాలను తెలియజేయాలని తాము కోరుతున్నామని తెలిపారు. ఈ అంశాలపై మోదీ, అమిత్ షా తమ వైఖరి ఏంటో తెలియజేయాలని కోరారు. ఈ మేరకు ప్రముఖ వార్తాసంస్థతో ఏఎన్ఐతో మాట్లాడుతూ ఖర్గే వ్యాఖ్యానించారు. ఢిల్లీ లోని జంతర్ మంతర్ వద్ద జులై 20న విద్యార్థులు చేపట్టిన నిరసనలను మోదీ ప్రభుత్వం నిర్వహించిన తీరును మల్లికా ర్జున ఖర్గే తప్పుపట్టారు. “ఢిల్లీలో విద్యార్థుల నిరసనల సమయంలో స్టూడెంట్స్‌పై పోలీసులు లాఠీఛార్జ్ చేశారు.

## నేను సంతోషంగా లేను..
# తీవ్ర ఆగ్రహంతో ఉన్నాను

**సికింద్రాబాద్ :** ఉజ్జయిని మహంకాళి అమ్మవారి బోనాల జాతర ముగింపు ఘట్టానికి చేరుకుంది. బోనాల ఉత్సవాల్లో అత్యంత కీలకమైన సంప్రదాయ 'రంగం' కార్యక్రమంలో మాతంగి స్వర్ణలత పచ్చిండీ (మట్టికుండ) పై నిలబడి అమ్మవారి భవిష్యవాణిని వినిపించారు. ఆలయంలోకి ప్రవేశించిన ఆమె తీవ్ర భావోద్వేగానికి, ఆగ్రహానికి లోనై మాట్లాడటం భక్తులను విశేషంగా ఆకట్టుకుంది. తన ప్రశ్నలకు ఎవరూ సరైన సమాధానం చెప్పడం లేదని, చెప్పిన మాటలను ఆచరించడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తూ అమ్మవారు తీవ్ర ఆగ్రహంతో ఉన్నట్లు తెలిపారు. ఇచ్చిన మాట ఏదీ?.. నేను ఆగ్రహంతో ఉన్నాను. రంగం భవిష్యవాణిలో స్వర్ణలత మాట్లాడుతూ అధికారుల తీరుపై, ప్రజల ప్రవర్తనపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు..నేను సంతోషంగా రాలేదు.. తీవ్ర ఆగ్రహంతో వచ్చాను! గత రెండేళ్లుగా నా విగ్రహాన్ని ప్రతిష్ఠిస్తామని చెబుతున్నారు తప్ప ఇప్పటివరకు ఆ పని పూర్తి చేయలేదు. మీపై నాకు కోపం ఉన్నప్పటికీ, ఎలాంటి ప్రమాదాలు రాకుండా నేనే కాపాడుకుంటూ వస్తున్నాను. ఇప్పటికైనా ఇచ్చిన మాట నిలబెట్టుకోండి. మరో ఆరు నెలల్లో నా విగ్రహ ప్రతిష్ఠాపన పూర్తి చేయాలి. అది పూర్తయితే మీరు కోరినవన్నీ నెరవేర్చి మేలు చేస్తాను. భారీ వర్షాలు, అగ్నిప్రమాదాల హెచ్చరికఈ ఏడాది ప్రకృతి విపత్తులు సంభవించే అవకాశముందని భవిష్యవాణిలో స్పష్టం చేశారు..వర్షాలు ఌ వరదలు: ఈ సంవత్సరం



వర్షాలు కుంభవర్షాల్లా కురుస్తాయని, భారీ వర్షాలు ఇంకా వరదల వల్ల ప్రజలు తీవ్రంగా నష్టపోయే, కొట్టుకుపోయే పరిస్థితులు వస్తాయని హెచ్చరించారు. ప్రమాదాలు: ఆకస్మిక అగ్నిప్రమాదాలు, తీవ్ర ప్రాణనష్టాలు జరిగే అవకాశాలు ఉన్నాయని చెప్పారు. అయితే పాడిపంటలు మాత్రం సమృద్ధిగా బాగుంటాయని ఓదార్చారు.

## డేటా ఆధారిత పాలనకు
# ప్రాధాన్యం ఇవ్వాలి



**అమరావతి, ఆగస్టు 3 :**
అన్ని శాఖల్లో డేటా ఆధారిత పాలనకు ప్రాధాన్యం ఇవ్వాలని ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయు డు అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఆర్‌టీ జీఎస్‌లో డేటా ఆధారిత నిర్ణయాలపై సీఎం చంద్రబాబు (సోమవారం) సమీక్ష సమావేశం నిర్వహించారు. పై అధికారులకు సీఎం మార్గ నిర్దేశం చేశారు. సీఎం సమీక్షకు ఏపీ ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి సాయిప్రసాద్, ఐటీ, ఆర్‌టీజీ ఎస్, వ్యవసాయం, మున్సిపల్, సంక్షేమ శాఖల ఉన్నతాధికారులు హాజరయ్యారు. రియల్ టైమ్ గవర్నెన్స్ వ్యవస్థ పనితీరుపై ముఖ్యమంత్రి సమీక్షించారు. ఆర్‌టీజీ ద్వారా పాలన మరింత సమర్థవంతంగా, సులభంగా ప్రజలకు అందుబాటులో ఉండాలని సూచించారు. ప్రభుత్వ నిర్ణయాలతో డేటా వినియోగాన్ని పెంచాలని ఆదేశించారు. ఆయా శాఖల వారీగా డేటా సమన్వయంపై అధికారులతో సీఎం చంద్రబాబు చర్చించారు.

## పెద్ది సుదర్శన్ రెడ్డిపై ప్రభుత్వం ఒత్తిడి చేసిన
# మాట వాస్తవం



**హైదరాబాద్, ఆగస్టు 3:** దివంగత మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి ఒత్తిడిలో ఉన్న మాట వాస్తవం.. ఆయనపై రేవంత్ సర్కార్ ఒత్తిడి చేసిన మాట వాస్తవమని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. కొంత మంది ప్రభుత్వంలో ఉన్న వెదవలు ఆయన చేస్తున్న దాడిని, విమర్శలను తట్టుకోలేకపోయారని అన్నారు. తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కేటీఆర్ మాట్లాడుతూ.. పెద్దిసుదర్శన్ రెడ్డి ఇదే భవన్ నుంచి ఇదే సీట్‌లో కూర్చొని సివిల్ సప్లై స్కాంను బయటపెట్టారు. ఇదే సీట్‌లో కూర్చొని విద్యాశాఖలో జరిగిన బంకర్ బెడ్స్ కుంభకోణాన్ని బయటపెట్టారు. మా సుదర్శన్ రెడ్డి అంతటితో ఆగకుండా ఆ కాగితాలు, ఆధారాలు తీసుకెళ్లి ఈడీ ఆఫీస్‌కు వెళ్లి అక్కడ ఇచ్చారు. తర్వాత సుప్రీంకోర్టుకు పోయాడు. బాధాకరమెక్కడంటే సుదర్శన్ రెడ్డి చనిపోయిన మరునాడు మాకు సుప్రీంకోర్టు నుంచి కొంత రిలీఫ్ వచ్చింది.. గైడెన్స్ కూడా వచ్చింది. వీరికి నోటీస్ వచ్చింది. ఇది వాస్తవం ఈ రాష్ట్రంలో మా నాయకులెవరినీ కూడా వేధించకుండా, టార్చర్ చేయకుండా ఈ ప్రభుత్వం లేదు. దురదృష్టవశాత్తు సుదర్శన్ రెడ్డి విషయంలో అన్యాయం జరిగింది. మీరు చూశారు కదా.. అన్నారు. బీసీ రిజర్వేషన్లు మోదీ ఆపారని రేవంత్ రెడ్డి బుకాయిస్తున్నడు. నువ్వు చేసిన తీర్మానం.. చిత్తు కాగితం. విద్యా హక్కు చట్టాన్ని తుంగలో తొక్కేలా రేవంత్ వ్యాఖ్యలు. విద్యా హక్కు చట్టాన్ని తెచ్చింది సోనియా గాంధీ. ఉద్యోగాలు తగ్గిపోయాయి. 7 వేల ఐటీ ఉద్యోగాలు పోయాయి. ఎందుకు పోయా యో ప్రభుత్వం సమాధానం చెప్పాలి. సీఎం రేవంత్, విద్యా శాఖ అట్టర్ ఫ్లాప్. అసమర్థతను కప్పిపుచ్చుకోవడానికే రేవంత్ అర్థం లేని మాటలు మాట్లాడుతున్నారన్నారు.

## న్యాయమూర్తుల సంఖ్య సవరణ
# బిల్లు ఆమోదం



**ఢిల్లీ:** లోక్‌సభలో సుప్రీంకోర్టు న్యాయమూర్తుల సంఖ్య సవరణ బిల్లు–2026 ఆమోదం పొందడంపై బీజేపీ ఎంపీ రఘునందన్ రావు హర్షం వ్యక్తం చేశారు. సుప్రీంకోర్టులో దాదాపు లక్ష పెండింగ్ కేసులు ఉన్నాయని, వాటిని పరిష్కరించేందుకు కేంద్రం చర్యలు చేపట్టినట్లు ఆయన పేర్కొన్నారు. ఒక్క సంవత్సరంలో 65 వేల కేసులను డిస్పోజ్ చేస్తే.. 75 వేల కొత్త కేసులు నమోదవుతున్నాయని ఈ సందర్భంగా ఎంపీ తెలిపారు. దీంతో కేసుల విచారణను వేగవంతం చేయాలనే లక్ష్యంతోనే సుప్రీంకోర్టు న్యాయమూర్తుల సంఖ్య పెంపు బిల్లును కేంద్రం తీసుకొచ్చిందని రఘునందన్ రావు చెప్పుకొచ్చారు. జడ్జిల సంఖ్య పెంపుతో కక్షిదారులకు ఇబ్బందులు కలగకుండా కేంద్రం చర్యలు తీసుకుంటుందని ఎంపీ రఘునందన్ రావు చెప్పారు. ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో 2019లో ఒకసారి, ఇప్పుడు మరోసారి జడ్జిల సంఖ్య పెంచారని తెలిపారు. దేశ ప్రజలకు వేగంగా న్యాయం జరగాలనే ఉద్దేశంతోనే ఈ బిల్లులను కేంద్రం తీసుకొచ్చిందని ఆయన పేర్కొన్నారు. ఇప్పటికే ప్రజలకు సత్వర న్యాయం అందించేందుకు కేంద్రం రూ.7 వేల కోట్లు ఖర్చు చేసిందని ప్రశంసించారు. కొలిజియం విధానానికి వ్యతిరేకంగా సర్వీస్ కమిషన్ తీసుకురావాలని గతంలో ప్రయత్నం జరిగిందని, అయితే సుప్రీంకోర్టు దానిని కొట్టివేసిందని రఘునందన్ రావు గుర్తు చేశారు.

# ఈ ఏడాది కుంభవృష్టి వర్షాలు : భవిష్యవాణి వినిపించిన మాతంగి స్వర్ణలత



ఈ ఏడాది కుంభవృష్టి వర్షాలు కురుస్తాయని మాతంగి స్వర్ణలత తెలిపారు. సికింద్రాబాద్? ఉజ్జయిని మహంకాళి బోనాల (లష్కర్?) ఉత్సవాల్లో ప్రధాన ఘట్టమైన రంగం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా మాతంగి స్వర్ణలత భవిష్యవాణి వినిపించారు. కుంభవర్షాలతో ప్రజలు కొట్టుకుపోయే పరిస్థితి ఉందని ప్రాణనష్టం, అగ్ని ప్రమాదాలు సంభవిస్తాయని హెచ్చరించారు. వావివరసలు లేకుండా జనాలు ప్రవర్తిస్తారని భవిష్యవాణిలో మాతంగి స్వర్ణలత తెలిపారు. వరదలు, అగ్నిప్రమాదాలతో జాగ్రత్త : తన విగ్రహ ప్రతిష్ఠ చేస్తామన్నారు కానీ చేయటం లేదని, అందరినీ కాపాడుతున్నాను కానీ తన మాటను ఆచరించడం లేదని మాతంగి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆ విషయం తనకు ఆగ్రహాన్ని కలిగిస్తుందన్నారు. ఎవరు అడ్డొచ్చినా విగ్రహ ప్రతిష్ఠ చేయించుకుని తీరుతానన్నారు. ఈ ఏడాదిలో కుంభవృష్టి వర్షాలు ఉన్నాయని, ప్రజలు జాగ్రత్తగా ఉండాలని హెచ్చరించారు. వరదల్లో కొట్టుకుపోయే అవకాశం ఉందని భవిష్యవాణి వినిపించారు. ప్రాణనష్టం కూడా జరుగుతుందన్నారు. అగ్ని ప్రమాదాలు సైతం ఉన్నాయని వివరించారు."నేను సంతోషంగా రాలేదు, కోపంతో వచ్చా. నా విగ్రహ ప్రతిష్ఠ చేస్తానని చేయలేదు. మీ ప్రశ్నలకు సమాధానాలు ఎందుకు చెప్పాలి. ఈ ఏడాది కుంభవర్షాలు ఉన్నాయి. కుంభవర్షంలో ప్రజలు కొట్టుకుపోయే పరిస్థితి ఉంది. ప్రాణనష్టం, అగ్నిప్రమాదాలు సంభవిస్తాయి. నా విగ్రహ ప్రతిష్ఠ చేస్తే కోరికలు నెరవేరుస్తాను. ఆర్నెళ్లలో విగ్రహ ప్రతిష్ఠ జరగకుంటే వాడవాడలా ప్రాణనష్టమే" - స్వర్ణలత, మాతంగి6 నెలల్లో విగ్రహం ప్రతిష్ఠించకపోతే ప్రాణనష్టం : వావి వరసలు మరిచి ఘోరాలు చేస్తారని, సంతోషమనేది లేకుండా చేస్తున్నారని మాతంగి స్వర్ణలత భవిష్యవాణి వినిపించారు. బాల బచ్చలను కాపాడుకుంటానని అభయమిచ్చారు. ఈ ఏడాది బాగా నిరుత్సాహపరిచారన్నారు. మనసు తృప్తి లేకుండా చేస్తున్నారని మాతంగి స్వర్ణలత తెలిపారు. తాను దోసెడంత కల్పిస్తున్నా, తనకు మాత్రం గోరంత చేయలేకపోతున్నారని అన్నారు. కోరిందల్లా కొంగు బంగారం చేస్తానని, తన విగ్రహ ప్రతిష్ఠ చేయాలన్నారు. 6 నెలల్లో విగ్రహం ప్రతిష్ఠించకపోతే వాడవాడలా ప్రాణనష్టం కలిగిస్తానని హెచ్చరించారు. అడ్డొచ్చిన వారిని కాలికింద నలిపేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రి పొన్నం ప్రభాకర్, ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్, దేవాదాయశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రాప్రతిష్ఠించకపోతే వాడవాడలా ప్రాణనష్టం మయ్యర్, కమిషనర్ హనుమంతరావు, జిల్లా కలెక్టర్ ప్రియాంక ఆల తదితరులు పాల్గొన్నారు. జోగినీలకు ఐడీ కార్డులు ఇచ్చేలా ప్రయత్నిస్తాం : రాష్ట్రంలో వర్షాలు సమృద్ధిగా కురుస్తాయని, అమ్మవారి ఆశీర్వాదం అందరిపై ఉంటుందని రంగం భవిష్యవాణిలో తెలిపారని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. తెలంగాణ సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బోనాల కోసం అన్ని ఏర్పాట్లు చేశామని చెప్పారు. ప్రజలు అధికంగా రావటంతో కాస్త ఒత్తిడి జరిగిందన్నారు. జోగినిలు ప్రత్యేక గుర్తింపు కావాలని కోరారని, భవిష్యత్?లో వారికి ఇబ్బంది లేకుండా చూస్తామని పేర్కొన్నారు.సరైన విధంగా దర్శనాలు జరిగే విధంగా చూస్తామని చెప్పారు. వారికి ఐడీ కార్డులు ఇచ్చేవిధంగా చూస్తామన్నారు. మున్సిపల్ ఎన్నికల్లో వారిని కో-ఆప్షన్?గా తీసుకోవాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని చెప్పారు. అమ్మవారికి సేవ చేసే వారికి 3 శాఖల సమన్వయంతో లాల్ దర్వాజా బోనాలలో ఏర్పాటు చేస్తామన్నారు. వారికి గుర్తింపు ఇచ్చే విషయంలో సంబంధిత మంత్రితో మాట్లాడి నిర్ణయం తీసుకుంటామని పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు.బోనాలను దేశవ్యాప్తంగా అందరూ వీక్షించారు : మహంకాళి బోనాలను దేశవ్యాప్తంగా అందరూ వీక్షించారని ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ తెలిపారు. నిన్న ఉదయం నుంచే వేలాది మంది మహిళలు బోనాలను సమర్పించారన్నారు. రంగం కార్యక్రమం విజయవంతగా పూర్తయిందని, అంబారీ ఉరేగింపు జరుగుతుందని వివరించారు. ఉజ్జయిని మహంకాళి ఆలయానికి ఓ చరిత్ర ఉందని, 200 ఏళ్ల నుంచి ఇక్కడ బోనాల పండుగ జరుగుతూ వస్తోందన్నారు.

# 'మణుగూరు మనుగడ కోసం ఏఐటీయూసీ రాజీలేని పోరాటం'



**రుద్రంపూర్, ఆగస్టు 03 :** మణుగూరు పీకే ఓసి డీప్ సైడ్ బొగ్గు బ్లాక్ వేలంపాటలో జెన్‌కో, సింగరేణి సంస్థలు పోటీ పడగా చివరకు 6.5 శాతం రెవెన్యూ షేర్‌తో సింగరేణి దక్కించుకోవడం గుర్తింపు సంఘం ఏఐటీయూసీ చేపట్టిన నిరంతర పోరాటాలు, ఉద్యమాలు, కార్మికుల ఐక్యస్ఫూర్తికి దక్కిన ఘన విజయమని సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వాసిరెడ్డి సీతారాయ్య, ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్‌కుమార్ అన్నారు. ఈ మేరకు సోమవారం ఓ ప్రకటన విడుదల చేశారు. మణుగూరు పీకే-2 డీప్ సైడ్ బొగ్గు బ్లాకు విషయంలో జెన్కోను వేలంపాట ప్రక్రియ నుంచి తప్పించాలని ఉద్యమం చేసిన ఏకైక కార్మిక సంఘం ఏఐటీయూసీ అన్నారు. అదేవిధంగా సింగరేణి మాత్రమే వేలంపాటలో పాల్గొనేలా చేసి బ్లాకును సింగరేణికే కేటాయించాలని డిమాండ్ చేసింది, మణుగూరు పీకే--2 డీప్ సైడ్ బ్లాక్‌ను సింగరేణికే కేటాయించాలని డిమాండ్ చేస్తూ ఏఐటీయూసీ ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్షలు, ధర్నాలు, రాస్తారోకోలు, గనుల వద్ద ఆందోళనలు, వినతిపత్రాల సమర్పణ, నిరసన కార్యక్రమాలు నిర్వహిం చడమే కాకుండా, అరెస్టులను సైతం లెక్కచేయ కుండా ఉద్యమాన్ని నిరంతరం కొనసాగిం చామని గుర్తు చేశారు.ఆ ఉద్యమాల ఫలితంగా నే నేడు సింగరేణి వేలంలో పాల్గొని 6.5 శాతం రెవెన్యూ షేర్‌తో మణుగూరు పీకే--2 డీప్ సైడ్ బ్లాక్‌ను దక్కించుకుందని తెలిపారు. ఈ విజయానికి సీపీఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరా వు రాష్ట్ర ప్రభుత్వానికి రాసిన లేఖల ం, ఏఐటీ ూసీ చేపట్టిన ఉద్యమాలు కీలకంగా దోహద పడ్డాయన్నారు. పీకే--2 డీప్ సైడ్ బ్లాక్ సింగరేణి మనుగడకు ప్రాణాధారమని, వేలాది మంది కార్మికుల ఉపాధి, మణుగూరు ప్రాంత అభివృద్ధి, సింగరేణి సంస్థ భవిష్యత్ ఈ బ్లాక్‌పై నే ఆధారపడి ఉందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఒత్తిడితో మణుగూరు బ్లాక్‌ను జెన్‌కో పేరుతో వేలంలో ప్రవేశపెట్టి, చివరకు ప్రైవేట్ కంపెనీలకు అప్పగించేందుకు జరిగిన ప్రయత్నాలను ఏఐటీయూసీ తీవ్రంగా ప్రతిఘ టించిందన్నారు "జెన్‌కో కాదు. సింగరేణికే మణుగూరు డీప్ సైడ్ బొగ్గు బ్లాక్ కేటాయిం చాలి" అనే నినాదంతో చేపట్టిన ఉద్యమం చివరకు విజయాన్ని సాధించిందని తెలిపారు.' 'సేవ్ సింగరేణి -- సేవ్ మణుగూరు" నినాదంతో సాగిన ఈ ఉద్యమం కార్మికుల ఐక్యతకు, సంకల్పానికి ప్రతీకగా నిలిచిందన్నారు. జెన్‌కోపై పైచేయి సాధిస్తూ సింగరేణి 6.5 శాతం రెవెన్యూ షేర్‌తో పీకే--2 డీప్ సైడ్ బ్లాక్‌ను దక్కించుకోవడం ఏఐటీయూసీ ఉద్యమ చరిత్రలో మరో చిరస్మరణీయ విజయమని మయ్య, కొరిమి రాజ్‌కుమార్ స్పష్టం చేశారు.

# ఖాళీగా ఉన్న ఉద్యోగాలను వెంటనే భర్తీ చేయాలి

**హైదరాబాద్ :** యువతకు ఇచ్చిన హామీ మేరకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలలో ఖాళీగా ఉన్న ఉద్యోగాలన్నిం టినీ వెంటనే భర్తీ చేయాలని బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ లీడర్ వద్దిరాజు రవిచంద్ర డిమాండ్ చేశారు. ఎన్నికల సమయంలో తాము అధికారంలోకి వచ్చాక ప్రతి ఏటా 2 కోట్ల ఉద్యోగాలిస్తామని బీజేపీ, 2లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తామంటూ కాంగ్రెస్ పార్టీలు నిరుద్యోగ యువతకు,విద్యార్థులకు కల్లబొల్లి కబుర్లు చెప్పాయన్నారు. కాంగ్రెస్ సర్కార్ జాబ్ కేలండర్ ప్రకారం ఉద్యోగాల భర్తీకి ఎటువంటి నోటిఫికేషన్లు జారీ చేయక పోవడంతో ఖమ్మం జిల్లా న్యాలక్ష్మీపురంకు చెందిన వేణుకుమార్ ఆత్మహత్యకు పాల్పడడం తీవ్ర విచారకరమన్నారు.దవాఖానలో చికిత్స పొందుతున్న ఆయన త్వరితగతిన కోలుకోవాలని ఎంపీ రవిచంద్ర ఒక ప్రకటనలో



ఆకాంక్షించారు. కాంగ్రెస్ నాయకురాలు ప్రియాంక గాంధీ యువ డిక్లరేషన్ పేరిట సరూర్ నగర్ స్టేడియంలో 2023 మే 8వతేదీన బహిరంగ సభ పెట్టి తాము అధికారంలోకి వచ్చాక ఏటా 2లక్షల ఉద్యోగాలిస్తామన్న హామీని గత నెల 18న బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అదే చోట జరిగిన మీటింగులో మరోసారి గుర్తు చేశారన్నారు.

# హైదరాబాద్‌లో కొత్త ఆర్టీసీ బస్ డిపోలు

## ఈ ప్రాంతాల్లోనే నూతన డిపోలు, ఈవీ ఛార్జింగ్ స్టేషన్లు

**హైదరాబాద్ :** గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో ప్రయాణికులకు మెరుగైన రవాణా సేవలు అందించేందుకు తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ కీలక నిర్ణ యం తీసుకుంది. నగరంలో ఎలక్ట్రిక్ బస్సుల సంఖ్య రోజురోజుకూ పెరుగుతుండటం, మరో వైపు నగర శివారు ప్రాంతాలు వేగంగా విస్తరి స్తుండటంతో పెరిగిన రద్దీకి అనుగుణంగా కొత్త బస్ డిపోలను అందుబాటులోకి తేనుంది. సంస్థ అవసరాలు, భవిష్యత్తు రవాణా ప్రణాళికలను దృష్టిలో ఉంచుకుని నగరంలో కొత్తగా 3 నుంచి 5 వరకు బస్ డిపోలను ఏర్పాటు చేయాలని ఆర్టీసీ ఉన్నతాధికారులు భావిస్తున్నారు. ఈ విస్తరణ ప్రణాళికలో భాగంగా ముందస్తుగా ముషీరాబాద్‌లోని 5 ఎకరాల స్థలంలో హైదరాబాద్-3 డిపోను, నాగారం రోడ్డులోని 5 ఎకరాల విస్తీర్ణంలో జవహర్‌నగర్ డిపోను



ఏర్పాటు చేసేందుకు ఆర్టీసీ యాజమాన్యం వేగంగా చర్యలు తీసుకుంటోంది. వీటితో పాటు గతంలో రకరకాల కారణాలతో మూతబడిన రాణిగంజ్-2 డిపోను పునరుద్ధరించి, ఆధునిక వసతులతో రీ-మోడిఫికేషన్ చేసి త్వరలోనే పునఃప్రారంభించాలని నిర్ణయించారు. ప్రస్తుతం గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో 26 బస్ డిపోలు కొనసాగుతుండగా.. ఈ ఏడాది డిసెంబరు నాటికి వీటి సంఖ్యను 31కి పెంచాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. ఈ నేపథ్యంలో శివారు ప్రాంతాల్లో కొత్త డిపోల ఏర్పాటుకు తగిన స్థలాలు కేటాయించాలని రంగారెడ్డి, మేడ్చల్ జిల్లాల కలెక్టర్లను ఆర్టీసీ అధికారులు కోరారు. శివారు ప్రాంతాల్లో డిపోలు అందుబాటులోకి వస్తే నగర శివార్ల ప్రజలకు ప్రజారవాణా మరింత సులభతరం కానుంది.ప్రస్తుతం గ్రేటర్ ఆర్టీసీ ప్రతినిత్యం సుమారు 2800 బస్సులను నడుపుతుండగా.. వాటిలో 493 ఎలక్ట్రిక్ బస్సు లు సేవలు అందిస్తున్నాయి. ప్రస్తుతం హయత్ నగర్-2 డిపో నుంచి 98, హెచ్‌సీయూ డిపో నుంచి 101, కూకట్‌పల్లి డిపో నుంచి 20, మియాపూర్-2 డిపో నుంచి 100, కంటోన్మెంట్ డిపో నుంచి 80, రాణిగంజ్ డిపో నుంచి 75 ఎలక్ట్రిక్ బస్సులు నడుస్తున్నాయి. గ్రేటర్ హైదరాబాద్‌ను పూర్తిస్థాయి ఈవీ జోన్‌గా మార్చాలనే లక్ష్యంతో ప్రస్తుతం ఉన్న 26 డిపోలలోనూ ఈవీ ఛార్జింగ్ స్టేషన్లు అందుబాటులో ఉండేలా విస్తృత ఏర్పాట్లు చేస్తున్నారుహైదరాబాద్: షాపులోకి వెళ్లొచ్చేలోపే స్కూటీ మాయంనగర శివారు ప్రాంతాల్లోని ప్రతి డిపోలో ఈవీ ఛార్జింగ్ స్టేషన్లు ఏర్పాటు చేయడం వల్ల ఎంతో మేలు జరుగుతుందని అధికారులు భావిస్తున్నారు. జిల్లాల నుంచి హైదరాబాద్ నగరానికి వచ్చే ఎలక్ట్రిక్ బస్సులు కూడా రాత్రి వేళల్లో సమీపంలోని ఈ డిపోలలో సులువుగా ఛార్జింగ్ చేసుకొని తెల్లవారుజామున మళ్లీ జిల్లాలకు తిరుగు ప్రయాణమయ్యే వెసులుబాటు కలుగుతుంది. ఈ చర్యల ద్వారా పర్యావరణహిత రవాణాతో పాటు నగరంలో బస్సు సర్వీసుల సమర్థత మరింత ఆర్టీసీ అధికారులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

# ఎస్‌పీఆర్ స్కూల్‌పై చర్యలు తీసుకోవాలి

**కొండమల్లేపల్లి, ఆగస్టు 03 :** నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న నల్లగొండ జిల్లా కొండమల్లేపల్లిలోని 'స్రా=' (సర్వేపల్లి రాధాకృష్ణ) హైస్కూల్‌పై తక్షణమే కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ జిల్లా కలెక్టర్, అడిషనల్ కలెక్టర్, జిల్లా విద్యాశాఖాధికారి, జిల్లా చైల్డ్ వెల్ఫేర్ అధికారులకు ప్రజా, విద్యార్థి సంఘాల నాయకులు సోమవారం ఉమ్మడిగా ఫిర్యాదు ప్రతులు సమర్పించారు. ?రైట్ టు ఇన్ఫర్మేషన్ సర్వీస్ సొసైటీ నేతృత్వంలో , , తదితర ప్రజా, విద్యార్థి సంఘాల నాయకులు బృందంగా వెళ్లి పాఠశాల యాజమాన్య చట్టపర ఉల్లంఘనలపై అధికారులకు ఆధారాలతో వినతి పత్రాలు అందించినట్లు తెలిపారు. ?ఈ సందర్భంగా ఫౌండర్ ః నేషనల్ ప్రెసిడెంట్ కేతావత్ బాబురామ్ నాయక్, దేవరకొండ ఇన్‌చార్జి జార్పుల జగన్ నాయక్, జిల్లా అధ్యక్షుడు ఎండి. సిరాజ్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు కె.రమేష్ నాయక్ మాట్లాడుతూ..ఆర్‌జేడీఎస్‌ఈ హైదరాబాద్ (ప్రొసీడింగ్స్) ప్రకారం 'స్రా=' (సర్వేపల్లి రాధాకృష్ణ) అనే పేరును వాడటానికి వీల్లేదని స్పష్టమైన ఆదేశాలు ఉన్నప్పటికీ యాజమాన్యం కోర్టు, విద్యాశాఖ ఉత్తర్వులను



దిక్కరిస్తోందన్నారు. విద్యాశాఖ నిబంధనలు (1) ప్రకారం పేరు మార్పు అధికారికంగా అయ్యే వరకు ఈ పాఠశాలలో తరగతులు నిర్వహించడం లేదా నూతన అడ్మిషన్లు చేపట్టడం పూర్తిగా చట్టవిరుద్ధం అన్నారు. అటువంటిది సదరు పాఠశాల నిర్మాణం ఎఫ్‌టీఎల్ పరిధిలో ఉండడం, అడ్మిషన్లు చేపట్టడం, హాస్టల్ నిర్వహించడం చేస్తుందన్నారు. కావునా అధికారులు స్పందించి సమగ్ర విచారణ జరిపి నిబంధనల ప్రకారం చర్యలు చేపట్టాలని కోరారు. అదేవిధంగా నల్లగొండలోని దేవరకొండ రోడ్డు బ్రాంచ్‌లో జరుగుతున్న ఉల్లంఘనలపై కూడా విచారణ జరిపించాలన్నారు.

# శాంతించిన గోదావరి - భద్రాచలంలో పారిశుద్ధ్య చర్యలు అత్యవసరం

**భద్రాచలం:** భద్రాచలం వద్ద గోదావరి వరద పూర్తిగా సాధారణ స్థాయికి చేరుకుంది. ఈసారి వరద ఉద్ధృతి ఎంత వేగంగా పెరిగిందో, అదే వేగంతో తగ్గిపోవడం విశేషంగా నిలిచింది. కేవలం 24 గంటల వ్యవధిలో మూడు ప్రమాద హెచ్చరికలను అధికారులు వరుసగా ఎత్తివేశారు. శనివారం రాత్రి 11:16 గంటలకు నీటిమట్టం 52.90 అడుగులకు తగ్గడంతో మూడో ప్రమాద హెచ్చరికను తొలగించారు. ఆదివారం ఉదయం 7:45 గంటలకు 47.90 అడుగులకు చేరడంతో రెండో హెచ్చరికను, సాయంత్రం 5:12 గంటలకు 42.90 అడుగులకు తగ్గడంతో మొదటి ప్రమాద హెచ్చరికను కూడా ఎత్తివేశారు. ప్రస్తుతం ఎలాంటి ప్రమాద హెచ్చరికలు లేకుండానే గోదావరి ప్రవహిస్తోంది. వరద నీరు తగ్గడంతో ప్రధాన రహదారులు కూడా అందుబాటులోకి



రావడంతో వాహన రాకపోకలు పునఃప్రారంభమయ్యాయి. అయితే వరద మిగిల్చిన బురద స్థానికులకు ఇబ్బందులు కలిగిస్తోంది.పారిశుద్ధ్య చర్యలు అత్యవసరం : గంటగంటకూ నీటిమట్టం తగ్గుతుండటంతో స్నాన ఘాట్‌లు కూడా నీటి నుంచి బయటపడుతున్నాయి. మరికొంత నీరు తగ్గితే శ్రీ సీతారామచంద్ర స్వామి ఆలయానికి వచ్చే భక్తులకు స్నానాల రేవులోకి ప్రవేశం కల్పించే అవకాశం ఉంది. అయితే నీరు తగ్గిన తర్వాత ఘాట్‌ల మెట్లు, కల్యాణకట్ట పరిసరాల్లో బురద పేరుకుపోయే అవకాశం ఉండటంతో అధికారులు ముందస్తు చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉంది. సరిపడా కార్మికులు, మోటార్లను సిద్ధంగా ఉంచి బురదను వెంటనే తొలగించాలి. అలాగే దోమల నివారణ కోసం మందు పిచికారీ, ఫాగింగ్ చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు. దేశం నలుమూలల నుంచి భక్తులు వచ్చే ప్రాంతం కావడంతో గ్రామ పంచాయతీ, వైద్యశాఖ సమన్వయంతో పారిశుద్ధ్య చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉంది.పుష్కరాల పనులకు సన్నాహాలు : మరోవైపు రానున్న గోదావరి పుష్కరాలను దృష్టిలో ఉంచుకుని అభివృద్ధి పనులకు అధికారులు వేగం పెంచుతున్నారు. సుమారు కోటి మంది భక్తులు వస్తారనే అంచనాతో రూ.36.94 కోట్ల వ్యయంతో ఘాట్‌ల అభివృద్ధి పనులకు నీటిపారుదల శాఖ టెండర్లను ఖరారు చేసినట్లు సమాచారం. త్వరలోనే పనులు ప్రారంభించి పాత నిర్మాణాలను తొలగించి ఆధునిక సదుపాయాలతో కొత్త ఘాట్‌లను నిర్మించనున్నారు. అన్నీ అనుకున్నట్లు జరిగితే ఈ నెలలోనే పనులు ప్రారంభించి వచ్చే శ్రీరామనవమి నాటికి పూర్తి చేయాలని అధికారులు లక్ష్యంగా పెట్టుకున్నారు.

# సమస్యలపై ఆరోగ్య శాఖ మంత్రికి వేముల ప్రశాంత్ రెడ్డి విజ్ఞప్తి

**హైదరాబాద్:** సచివాలయం లో రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ అధ్యక్షతన సోమవారం ఆరోగ్య శాఖ సమీక్ష నిర్వహించారు. నిజామాబాద్ జిల్లా ఆరోగ్య శాఖకు సంబంధించిన సమీక్ష సమావేశంలో మాజీ మంత్రి, బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సమావేశంలో నియోజకవర్గాల వారీగా ఆరోగ్య సంబంధిత సమస్యలు, ప్రభుత్వ వైద్య సంస్థల పనితీరు, మౌలిక సదుపాయాల కల్పన, మందుల లభ్యత, వైద్యులు, సిబ్బంది అందుబాటు, ప్రజారోగ్య సేవల మెరుగుదల తదితర అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా బాల్కొండ నియోజకవర్గ ఆరోగ్య శాఖ కు సంబంధించి పలు ప్రతిపాదనలు మంత్రికి అందించి మంజూరు చేయాలని ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు.ప్రతిపాదనలు.బాల్కొండ నియోజకవర్గంలోని భీమ్‌గల్ పట్టణంలో నిర్మాణంలో ఉన్న 100 పడకల ఏరియా ఆస్పత్రి పనులను త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి వెంటనే తేవాలని , పెండింగ్‌లో ఉన్న హాస్పిటల్ బిల్లులను విడుదల చేయాలని కోరారు. ఏర్పాటుకు పరిపాలనా అనుమతి మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. మోర్తాడ్ మండలంలోని పాలెం లేదా తిమ్మాపూర్ గ్రామంలో కొత్త ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఏర్పాటు కోసం పరిపాలనా అనుమతి మంజూరు చేయాలని కోరారు.

# అసెంబ్లీలో జాబ్ క్యాలెండర్ ప్రకటించి మోసం చేశారు.

**హైదరాబాద్, ఆగస్టు 3 :** అసెంబ్లీలో జాబ్ క్యాలెండర్ ప్రకటించి కాంగ్రెస్ నేతలు మోసం చేశారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు (ఖు=) తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణ భవన్‌లో (సోమవారం) మీడియాతో కేటీఆర్ మాట్లాడారు. డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క నియోజకవర్గం మధిరలో గడ్డం వేణు అనే యువకుడు ఆత్మహత్యాయత్నం చేసుకున్నారని ప్రస్తావించారు. రెండు పేజీల సూసైడ్ నోట్‌లో సీఎం, డిప్యూటీ సీఎం, రాహుల్‌గాంధీకి రాశారని.. ఈ లేఖను వారికి షేర్ చేయాలని ఆయన తన సూసైడ్ నోట్‌లో తెలిపారని అన్నారు. గడ్డం వేణు రాసింది సూసైడ్ నోట్ కాదని కాంగ్రెస్ పాలనపై ఛార్జ్‌షీట్ అని చెప్పుకొచ్చారు.యువత నిరాశ, నిస్పృహల్లో ఉన్నారు..వేణు రాసిన సూసైడ్



నోట్ సీఎం రేవంత్‌రెడ్డికి అందిందా...? రాష్ట్రంలో, దేశంలో యువత నిరాశ, నిస్పృహల్లో ఉన్నారని మాజీ మంత్రి కేటీఆర్ తెలిపారు. యూత్ డిక్లరేషన్ పేరుతో ఢిల్లీ నుంచి పెద్ద వాళ్లను తీసుకువచ్చి బిల్డప్పులు కొట్టారని ఎద్దేవా చేశారు. కేసీఆర్, కేటీఆర్ ఉద్యోగాలు ఊడగొడితే రెండు లక్షల ఉద్యోగాలు ఇస్తామని కాంగ్రెస్ నేతలు అనలేదా అని ప్రశ్నించారు. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఎందుకు ఈ విషయంపై స్పందించడం లేదని నిలదీశారు. కాంగ్రెస్ అధికారంలో ఉన్న రాష్ట్రాల్లో రాహుల్ గాంధీ కనపడరని చెప్పుకొచ్చారు. సొంత నియోజకవర్గంలో యువకుడు సూసైడ్ నోట్ రాసి ఆత్మహత్యాయత్నం చేసుకుంటే భట్టి ఎందుకు స్పందించరని ప్రశ్నల వర్షం కురిపించారు. 16,979 ఉద్యోగాలు ఇచ్చామని రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో చెప్పిందన్నారు. తమ హయాంలో 2లక్షల 32వేల ఉద్యోగాలకు నోటిఫికేషన్లు ఇచ్చామని ప్రస్తావించారు.రేవంత్ రెడ్డికి సప్లిమెంటరీలో పాస్ కావడం అలవాటు.. ఇంజినీరింగ్ గ్రాడ్యుయేట్లను పట్టుకుని సీఎం రేవంత్‌రెడ్డి క్రిమినల్ వేస్ట్ అంటే రాహుల్ గాంధీలో ఎందుకు ఎలాంటి చలనం లేదని మాజీ మంత్రి కేటీఆర్ ధ్వజమెత్తారు. ఐటీ రంగంలో ఇంజినీరింగ్ విద్యార్థులు ప్రపంచంలో రాణిస్తున్నారని వ్యాఖ్యానించారు. 83 క్రిమినల్ కేసులు ఉన్న రేవంత్‌రెడ్డిని సీఎం చేయడం క్రిమినల్ వేస్ట్ కాదా అని ఎద్దేవా చేశారు. రాహుల్ గాంధీ.. రేవంత్‌రెడ్డిని నమ్మడం క్రిమినల్ వేస్ట్ అని వ్యంగ్యంగా అన్నారు. రేవంత్‌రెడ్డికి సప్లిమెంటరీలో పాస్ కావడం అలవాటని విమర్శించారు. ఎమ్మెల్యేగా ఓడిపోతే సప్లిమెంటరీలో రేవంత్‌రెడ్డి ఎంపీ అయ్యారని చెప్పుకొచ్చారు. ఆయన ఎన్నడైనా పోటీ పరీక్షలు, ఎంట్రన్స్ పరీక్షలు రాశారా...? అని ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీకి సమాధి కట్టడం ఇంజినీరింగ్ విద్యార్థులకు తెలుసు అని హెచ్చరించారు. రాష్ట్రంలో ఉన్న ప్రతి బీఆర్ఎస్ కాంగ్రెస్ సర్కార్ వేధిస్తోందని ధ్వజమెత్తారు.

# ప్రజాప్రతినిధులారా.. పారిగాం 8వ వార్డు ప్రజల గోడు వినిపించడంలేదా?



**ప్రజావాణి ప్రతినిధి, నక్క సునీల్ కుమార్, ఆగష్టు 03,సిర్పూర్(టీ):** గ్రామాభివృద్ధి, మౌలిక సదుపాయాల కల్పన గురించి ఎన్నికల సమయంలో ఎన్నో హామీలు ఇచ్చే ప్రజాప్రతినిధులు, పారిగాం గ్రామంలోని 8వ వార్డు ప్రజల కష్టాలు ఎందుకు కనిపించడం లేదనే ప్రశ్న ఇప్పుడు స్థానికుల్లో వ్యక్తమవుతోంది. డ్రైనేజీ వ్యవస్థ లేక ఇళ్ల నుంచి వచ్చే మురుగు నీరు వీధుల్లోనే నిల్వ ఉండటంతో ప్రజలు నిత్యం దుర్భర పరిస్థితులను ఎదుర్కొంటున్నారు. నిల్వ నీటి కారణంగా దుర్వాసన వెదజల్లడంతో పాటు దోమలు అధికంగా పెరిగి డెంగ్యూ, మలేరియా వంటి అంటువ్యాధులు వ్యాపించే ప్రమాదం నెలకొంది. చిన్నారులు, వృద్ధులు మురుగు నీటి మధ్యే రాకపోకలు సాగించాల్సిన పరిస్థితి ఉంది. అయినప్పటికీ సమస్య పరిష్కారానికి ఇప్పటివరకు స్పష్టమైన చర్యలు కనిపించడం లేదని గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పలుమార్లు సంబంధిత అధికారులకు వినతులు అందజేసినా, ప్రస్తుత స్థానిక అధికారులు కూడా ఈ సమస్యను పట్టించుకోవడం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. ప్రజల ఆరోగ్యం, పారిశుద్ధ్యం కంటే అధికార యంత్రాంగానికి మరేదైనా ముఖ్యమా అనే ప్రశ్న తలెత్తుతోంది. ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను ప్రత్యక్షంగా పరిశీలించి వెంటనే చర్యలు తీసుకోవాల్సిన బాధ్యత ప్రజాప్రతినిధులపై లేదా, అభివృద్ధి అంటే కేవలం ప్రకటనలు, శంకుస్థాపనలు మాత్రమే కాదు. ప్రజలు గౌరవంగా జీవించేలా కనీస మౌలిక వసతులు కల్పించడం కూడా అంతే ముఖ్యమైన బాధ్యత. పారిగాం 8వ వార్డు సమస్యను ఇకనైనా ప్రజాప్రతినిధులు, అధికారులు సీరియస్‌గా తీసుకుని శాశ్వత డ్రైనేజీ నిర్మాణ పనులు చేపట్టి ప్రజలకు ఉపశమనం కల్పించాలని స్థానికులు కోరుతున్నారు. లేకపోతే ప్రజల ఆగ్రహం మరింత పెరిగే అవకాశం ఉందని వారు హెచ్చరిస్తున్నారు.

# గాగిల్లాపూర్‌లో ఘనంగా బాల సభ నిర్వహణ

- చిన్నారుల అభిప్రాయాలకు పెద్దపీట వేసిన గ్రామపంచాయతీ



**బెజ్జంకి,ఆగస్టు 3 (ప్రజావాణి)** సిద్ధిపేట జిల్లా బెజ్జంకి మండలంలోని గాగిల్లాపూర్ గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో సోమవారం బాల సభను ఘనంగా నిర్వహించారు.గ్రామ సర్పంచ్ శ్రీమతి ఎర్రల జానకి రాజు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో చిన్నారులు తమ పాఠశాల, తాగునీటి సౌకర్యం, ఆట స్థలాలు, పరిశుభ్రత తదితర అంశాలపై ధైర్యంగా తమ అభిప్రాయాలను వెల్లడించారు.ఈ సందర్భంగా అధికారులు కింద కూర్చుని, పిల్లలు వేదికపై కూర్చొని తమ అభిప్రాయాలు తెలియజేయడం సభకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. గ్రామాభివృద్ధిలో చిన్నారుల సూచనలకు ప్రాధాన్యత ఇవ్వాలనే సందేశాన్ని ఈ కార్యక్రమం ద్వారా అందించారు.సర్పంచ్ ఎర్రల జానకి రాజు మాట్లాడుతూ"ఈ రోజు మనం వింటున్న ప్రతి చిన్నారి మాటే రేపటి గాగిల్లాపూర్ అభివృద్ధికి మార్గదర్శకం అవుతుంది. పిల్లలకు నాణ్యమైన విద్య, మెరుగైన ఆరోగ్యం, ఆట స్థలాల కల్పనకు గ్రామపంచాయతీ కట్టుబడి ఉంటుంది" అని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ చింతలపల్లి పద్మ, వార్డు సభ్యులు బండిపెల్లి రమేష్, తడకపల్లి పవన్, చింతలపల్లి లత కొండల్ రెడ్డి, కొమిరె రమ శ్రీనివాస్, చాతవేణి మహేష్, సొల్లు బాలయ్య, న్యాలం శారద శ్రీనివాస్, గ్రామ కార్యదర్శి పాము రాజేంద్రప్రసాద్, పాఠశాల ఉపాధ్యాయులు, మహిళా సంఘం అధ్యక్షురాలు ముత్యం శోభ, సీఏలు తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి ముగ్గు పోసిన బెజ్జంకి సర్పంచ్ బొల్లం శ్రీధర్ (పెద్దన్న)



**బెజ్జంకి, ఆగస్టు 3 (ప్రజావాణి):**సిద్ధిపేట జిల్లా బెజ్జంకి మండల కేంద్రానికి చెందిన తాడిచెట్టు సుజాత--బాలయ్య దంపతులకు ఇటీవల ఇందిరమ్మ ఇల్లు మంజూరైంది.ఈ సందర్భంగా ఇంటి నిర్మాణానికి శుభారంభంగా స్థానిక సర్పంచ్ బొల్లం శ్రీధర్ (పెద్దన్న) ముగ్గు పోసి పనులను ప్రారంభించారు.ఈ సందర్భంగా లబ్ధిదారులకు శుభాకాంక్షలు తెలియజేసిన సర్పంచ్ మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకుని నాణ్యమైన ఇంటిని నిర్మించుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ దుమాల మహేష్, వార్డు సభ్యులు లింగాల వెంకటేష్,పోట్లపెల్లి శివకృష్ణ,నాయకులు వంగల నరేష్,అయిలేని నరసింహారెడ్డి,దొంతరవేని శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# హన్మకొండ అంబేడ్కర్ వద్ద ఉద్రిక్తత



**ప్రజావాణి 3ఆగష్టు 2026** హనుమకొండ లోని అంబేద్కర్ జంక్షన్ లో ఉద్రిక్తత చోటుచేసుకుంది విద్యారంగ సమస్యలు వెంటనే పరిష్కరించాలని ABVP ఆధ్వర్యంలో విద్యార్థులు పెద్ద ఎత్తున నిరసన తెలుపుతుండగా పోలీసులు అడ్డుకున్నారు దీంతో విద్యార్థి విద్యార్థులు నాయకులు పోలీసులకు మధ్య తోపులాట జరిగింది శాంతియుతంగా హన్మకొండ కలెక్టరేట్ వరకు నిరసన తెలుపుతుంటే పోలీసులు అడ్డుకోవడం సరి అయినది కాదని విద్యార్థి సంఘాలు మరియు ఏబీవీపీ నాయకులు మండిపడుతున్నారు

# ఆర్మూర్ చేనేత కార్మికుల సంక్షేమానికి అండగా ఉంటా: దాసరి నరసింహులు

- దాసరి నరసింహులను మర్యాదపూర్వకంగా కలిసిన చెన్న రవికుమార్



**ఆర్మూర్ టౌన్, ఆగస్టు 03(మన సమగ్ర ప్రజావాణి ):**అఖిల భారత పద్మశాలి సంఘం సెంట్రల్ బోర్డ్ కమిటీ సభ్యుడు, మాజీ ఉమ్మడి నిజామాబాద్ జిల్లా పద్మశాలి సంఘం అధ్యక్షుడు, మాజీ ఉమ్మడి నిజామాబాద్ జిల్లా పీసీసీ అధ్యక్షుడు దాసరి నరసింహులను ఆర్మూర్ చేనేత సహకార సంఘం చైర్మన్ చెన్న రవికుమార్ మర్యాదపూర్వకంగా కలిశారు. లిలిఈ సందర్భంగా దాసరి నరసింహులు చెన్న రవికుమార్‌కు ఆశీస్సులు అందజేశారు. ఆర్మూర్ చేనేత సహకార సంఘం పరిధిలోని చేనేత కార్మికుల జీవన పరిస్థితులు, వారి సమస్యల గురించి తెలుసుకుని, ఆర్థికంగా వెనుకబడిన చేనేత కుటుంబాలకు తన వంతు ఆర్థిక సహాయం అందిస్తానని హామీ ఇచ్చారు. అదేవిధంగా, ఉమ్మడి నిజామాబాద్ జిల్లా పరిధిలో టెస్కో డైరెక్టర్ పదవికి సంబంధించిన అంశంలో చెన్న రవికుమార్‌కు తన పూర్తి మద్దతు ఉంటుందని దాసరి నరసింహులు తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా పద్మశాలి సంఘం సహాయ కార్యదర్శి పద్మ సుభాష్‌తో పాటు పలువురు పద్మశాలి సంఘ నాయకులు, సభ్యులు పాల్గొన్నారు.

# ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు వెంటనే విడుదల చేయాలి

- ఏబీవీపీ ఆధ్వర్యంలో పెద్దపల్లిలో రాస్తారోకో





**ప్రజావాణి జిల్లా ప్రతినిధి పెద్దపల్లి, ఆగస్టు 3:** రాష్ట్ర ప్రభుత్వం ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకాన్ని నిర్వీర్యం చేస్తోందని ఆరోపిస్తూ అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ (ఏబీవీపీ) పెద్దపల్లి శాఖ ఆధ్వర్యంలో సోమవారం స్థానిక అంబేద్కర్ చౌరస్తా వద్ద రాస్తారోకో నిర్వహించారు.ఈ సందర్భంగా ఏబీవీపీ రాష్ట్ర వర్కింగ్ కమిటీ సభ్యుడు మారం సందీప్, జిల్లా కన్వీనర్ బండి రాజశేఖర్ మాట్లాడుతూ రాష్ట్రంలో సుమారు 20 లక్షల మంది విద్యార్థులు ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌లపై ఆధారపడి ఉన్నత విద్యను అభ్యసిస్తున్నారని తెలిపారు. ప్రభుత్వం సకాలంలో నిధులు విడుదల చేయకపోవడంతో సుమారు రూ.12 వేల కోట్ల బకాయిలు పేరుకుపోయాయని ఆరోపించారు.ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల ప్రతి ఏడాది లక్షలాది మంది విద్యార్థులు చదువును మధ్యలోనే మానేయాల్సిన పరిస్థితి ఏర్పడుతోందని, వేలాది మంది విద్యార్థులు సర్టిఫికెట్లు పొందడంలో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. దీంతో విద్యార్థులు ఇతర రాష్ట్రాలకు వలస వెళ్లాల్సిన పరిస్థితి నెలకొందని ఆందోళన వ్యక్తం చేశారు.ప్రస్తుత ప్రభుత్వం అధికారంలోకి రాకముందు ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను చెల్లించి, గ్రీన్ ఛానెల్ ద్వారా ప్రతి నెలా ఫీజులు విడుదల చేస్తామని హామీ ఇచ్చిందని, అయితే ఇప్పటి వరకు ఆ హామీ అమలు కాలేదని విమర్శించారు. ఈ అంశం కోర్టు వరకు వెళ్లడం ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనమని అన్నారు.ప్రైవేట్ కళాశాలలు, ప్రభుత్వం కలిసి విద్యార్థులను ఇబ్బందులకు గురిచేస్తున్నాయని, బడ్జెట్ కాలేజీలు మూతపడే పరిస్థితి ఏర్పడిందని, ఉపాధి కోసం లెక్చరర్లుగా పనిచేస్తున్న నిరుద్యోగులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు.ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌లు విద్యార్థుల హక్కులేనని, వాటిని ప్రభుత్వం దయాదాక్షిణ్యంగా చూడకూడదన్నారు. తమ హక్కుల కోసం ఉద్యమిస్తున్న విద్యార్థులపై కేసులు నమోదు చేయడం, లాఠీచార్జీలు చేయడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమని విమర్శించారు.ఇప్పటికైనా ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేసి పెండింగ్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని, లేకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. అలాగే పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని బాలికల జూనియర్ కళాశాల భవన నిర్మాణాన్ని వెంటనే పూర్తి చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఎస్ రాష్ట్ర కన్వీనర్ ఓమేష్, నగర కార్యదర్శి అరవింద్, నగర ఉపాధ్యక్షుడు విఘ్నేష్, నాయకులు సిద్ధార్థ్, శివ, దినేష్, కార్తీక్, శైలజ, మౌనికతో పాటు పలువురు విద్యార్థులు పాల్గొన్నారు.ఈ వార్తను పత్రికా శైలిలో, ఆరోపణలను ఆరోపణలుగానే చూపిస్తూ సమతుల్యంగా సవరించాను. అవసరమైతే మరింత సంక్షిప్తంగా లేదా బ్యానర్ స్టోరీ రూపంలో కూడా సిద్ధం చేస్తాను.

# ఎన్.ఐ.టి. పట్టా పొందిన బోడ జంపయ్య కు ఘన సన్మానం

- బోడ జంపయ్యను ఘనంగా సన్మానించిన గిరిజన యువత





**గూడూరు మండల ప్రతినిధి:- ఆగస్టు 03. (మన సమగ్ర ప్రజావాణి:–** మహబూబాబాద్ జిల్లా. గూడూరు మండల కేంద్రం పరిధిలోని, తేజావత్ రాంసింగ్ తండ గ్రామ పంచాయతీ పరిధిలోని చెర్ల తండాకు చెందిన బోడ జంపయ్య (తండ్రి: సూర్య నాయక్) తమిళనాడులోని ప్రతిష్టాత్మక నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (ఎన్ఐటి), తిరుచిరాపల్లిలో ఇంజినీరింగ్ విభాగంలో మాస్టర్ ఆఫ్ టెక్నాలజీ (ఎం .టెక్ ) పట్టా సాధించడం పట్ల గ్రామస్థులు, ప్రజా ప్రతినిధులు హర్షం వ్యక్తం చేశారు. గ్రామీణ ప్రాంతానికి చెందిన నిరుపేద గిరిజన లంబాడి కుటుంబంలో జన్మించిన బోడ జంపయ్య, ఎన్నో ఆర్థిక ఇబ్బందులు, ప్రతికూల పరిస్థితులను అధిగమిస్తూ కష్టపడి చదివి ఈ ఉన్నత విజయాన్ని సాధించడం అభినందనీయమని తేజావత్ రాంసింగ్ తండ బీజేపీ జిల్లా సీనియర్ నాయకులు బానోతు భాస్కర్ నాయక్ కొనియాడారు. పట్టుదల, కృషి, లక్ష్యసాధన ఉంటే ఎలాంటి పరిస్థితుల్లోనైనా ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చని పేర్కొంటూ.. జంపయ్య సాధించిన విజయం గిరిజన యువతకు ఆదర్శంగా నిలుస్తుందని వ్యాఖ్యానించారు. విద్య ద్వారానే సమాజంలో మార్పు సాధ్యం అవుతుందని, గ్రామీణ ప్రాంత యువత ఉన్నత విద్యపై దృష్టి సారించాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా బోడ జంపయ్య కు శాలువా కప్పి, పుష్పగుచ్ఛం అందించి ఘనంగా సన్మానించి అభినందనలు తెలిపారు. భవిష్యత్తులో మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించి సమాజానికి, ముఖ్యంగా గిరిజన యువతకు స్ఫూర్తిగా నిలవాలని ఆకాంక్షించారు.

జంపయ్య సాధించిన ఈ విజయం చెర్ల తండకే కాకుండా మొత్తం గూడూరు మండలానికి గర్వకారణమని పలువురు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో బీజేపీ బూత్ అధ్యక్షులు బోడ కళ్యాణ్, శ్రీను, సుధాకర్, ప్రశాంత్, శ్రీకాంత్, బాలు తదితరులు పాల్గొని బోడ జంపయ్యకు శుభాకాంక్షలు తెలిపారు.

# సాయిబాబా నగర్‌లో విద్యుత్ సబ్‌స్టేషన్ ఏర్పాటు విరమించుకోవాలి

- ఉప్పల్ ఎమ్ ఎల్ ఏ బండారి లక్ష్మా రెడ్డి





**మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా ఆగస్టు 3 గాడిపల్లి పరమేశ్వర్ జిల్లా ప్రతినిధి ( ప్రజావాణి )** విద్యుత్ అధికారులతో మాట్లాడిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి కాప్రా డివిజన్ పరిధిలోని సాయిబాబా నగర్‌లో నివాసాల మధ్య విద్యుత్ సబ్‌స్టేషన్ ఏర్పాటు చేయాలనే ప్రతిపాదనపై స్థానిక ప్రజలు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తున్న నేపథ్యంలో ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి స్పందించారు. ఈ అంశంపై విద్యుత్ శాఖ ఉన్నతాధికారులతో ఎమ్మెల్యే నేరుగా మాట్లాడి, ప్రజల ఆందోళనను వారి దృష్టికి తీసుకెళ్లారు. జనావాసాల మధ్య విద్యుత్ సబ్‌స్టేషన్ ఏర్పాటు చేయడం వల్ల వైబ్రేషన్, శబ్దం వంటి సమస్యలు తలెత్తి స్థానిక ప్రజలకు ఇబ్బందులు ఎదురయ్యే అవకాశం ఉందని తెలిపారు.ప్రజల ఆరోగ్యం, భద్రత, ప్రశాంత జీవనానికి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడటం ప్రభుత్వ యంత్రాంగం బాధ్యత అని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ప్రజల అభిప్రాయాలను గౌరవించి, సాయిబాబా నగర్‌లో ప్రతిపాదించిన విద్యుత్ సబ్‌స్టేషన్ ఏర్పాటును వెంటనే విరమించుకుని, అవసరమైతే జనావాసాలకు దూరంగా ప్రత్యామ్నాయ స్థలాన్ని పరిశీలించాలని విద్యుత్ శాఖ అధికారులను కోరారు.స్థానిక ప్రజల ఆందోళనకు తాను పూర్తి మద్దతుగా ఉంటానని, ప్రజల సంక్షేమానికి విరుద్ధంగా ఉండే ఏ నిర్ణయాన్నీ అంగీకరించబోమని ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి స్పష్టం చేశారు. ప్రజల ప్రయోజనాల పరిరక్షణ కోసం అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటామని ఆయన హామీ ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు బైరీ నవీన్ గౌడ్ కాలనీ వాసులు పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పలు సమస్యల పరిష్కారానికి ప్రజావాణిలో ఎమ్ ఎల్ ఏ వినతి

- ఎం ఎం సీ కమిషనర్‌ను కలిసిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



**మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా ఆగస్టు 3 గాడిపల్లి పరమేశ్వర్ జిల్లా ప్రతినిధి ( ప్రజావాణి )** ఉప్పల్ నియోజకవర్గ ప్రజలు ఎదుర్కొంటున్న పలు ప్రజా సమస్యల పరిష్కారానికి ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి సోమవారం ప్రజావాణి కార్యక్రమంలో ఎంఎంసీ కమిషనర్ వినయ్ కృష్ణారెడ్డి, ని కలిసి వినతిపత్రం సమర్పించారు.ఈ సందర్భంగా నియోజకవర్గంలోని వివిధ డివిజన్లలో నెలకొన్న రోడ్లు, డ్రైనేజీ, తాగునీటి సరఫరా, పారిశుద్ధ్యం, వీధి దీపాలు, కాలనీల అభివృద్ధి, ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనతో పాటు ప్రజల నుంచి వచ్చిన పలు సమస్యలను కమిషనర్ దృష్టికి తీసుకెళ్లారు.సమస్యలను సవివరంగా విన్న కమిషనర్ వినయ్ కృష్ణారెడ్డి సంబంధిత అధికారులతో సమన్వయం చేసుకుని అర్హమైన సమస్యలను ప్రాధాన్యత ఆధారంగా పరిష్కరిస్తామని ఎమ్మెల్యేకు హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ, ప్రజలకు ఇబ్బందులు కలిగించే ప్రతి సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి త్వరితగతిన పరిష్కారం అయ్యేలా నిరంతరం కృషి చేస్తున్నామని తెలిపారు. ఉప్పల్ నియోజకవర్గ అభివృద్ధి, ప్రజా సంక్షేమమే తమ లక్ష్యమని, ప్రతి సమస్యకు పరిష్కారం చూపే వరకు అధికారులతో సమన్వయం చేస్తూ ముందుకు సాగుతామని అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కుషాయిగూడ బస్ స్టాప్ పరిరక్షణ కోసం అసోసియేషన్ మహా ధర్నా

● అధికారుల హామీతో తాత్కాలికంగా విరమణ

**మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా ఆగస్టు 3 గాడిపల్లి పరమేశ్వర్ జిల్లా ప్రతినిధి ( ప్రజావాణి )** ఉప్పల్ నియోజకవర్గం ఈ సి ఐ ఎల్ కుషాయిగూడ ప్రధాన రహదారిపై ట్రాఫిక్ పోలీసుల ఏర్పాటు చేసిన బారికేడ్ల వల్ల ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులు, కుషాయిగూడ బస్ స్టాప్ భవిష్యత్తుపై ఏర్పడిన అనిశ్చితి, అలాగే అక్రమ చలాన్ల పేరుతో ప్రజలు, వర్తకులు, వ్యాపారులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను నిరసిస్తూ కుషాయిగూడ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సోమవారం నాడు కుషాయిగూడ బస్ స్టాప్ వద్ద మహా ధర్నా నిర్వహించబడింది. ఈ సందర్భంగా అసోసియేషన్ సభ్యులు, గ్రామ పెద్దలు, వర్తకులు, వ్యాపారులు, యువత స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని ట్రాఫిక్ పోలీసుల చర్యలకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ధర్నాలో పాల్గొన్న ప్రజలు కుషాయిగూడ బస్ స్టాప్ వద్ద ఏర్పాటు చేసిన బారికేడ్లను వెంటనే తొలగించాలని, అక్రమ చలాన్ల విధానాన్ని నిలిపివేయాలని, అలాగే గతంలో నిలిపివేయబడిన 3K, 17 బస్సు సర్వీసులను



తక్షణమే పునరుద్ధరించి, కుషాయిగూడ ప్రజలకు పూర్తి స్థాయిలో రవాణా సౌకర్యాలు కల్పించాలని సంబంధిత అధికారులను డిమాండ్ చేశారు. ధర్నా జరుగుతున్న సమయంలో లా అండ్ ఆర్డర్ సీఐ భాస్కర్ రెడ్డి ట్రాఫిక్ సీఐ మల్లేష్ సంఘటన స్థలానికి చేరుకుని అసోసియేషన్ ప్రతినిధులతో చర్చించారు. ప్రజలు లేవనెత్తిన సమస్యలను పూర్తిగా పరిశీలించి, సంబంధిత ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి, సాధ్యమైనంత త్వరగా పరిష్కారం కోసం చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.



అధికారులు ఇచ్చిన హామీని గౌరవిస్తూ, ప్రజల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని కుషాయిగూడ వెల్ఫేర్ అసోసియేషన్ తాత్కాలికంగా ధర్నాను ఉపసంహరించుకుంటున్నట్లు ప్రకటించింది. అయితే, హామీ మేరకు సమస్యలు పరిష్కారం కాకపోతే భవిష్యత్తులో మరింత విస్తృత స్థాయిలో ప్రజా ఉద్యమాలు చేపట్టేందుకు వెనుకాడబోమని అసోసియేషన్ స్పష్టం చేసింది. కుషాయిగూడ ప్రజల హక్కులు, బస్ స్టాప్ పరిరక్షణ మరియు మెరుగైన రవాణా సౌకర్యాల కోసం కుషాయిగూడ వెల్ఫేర్ అసోసియేషన్ తన పోరాటాన్ని నిరంతరం కొనసాగిస్తుందని ఈ సందర్భంగా తెలియజేశారు

# గురుకులాల్లో ఫుడ్ పాయిజన్ ఘటనలపై చర్యలు తీసుకోవాలి

● డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్‌కు వినతి.. ● బీఆర్ఎస్వీ నేత కంచర్ల రవి గౌడ్





**సిరిసిల్ల, ప్రజావాణి** :రాష్ట్రంలోని గురుకుల పాఠశాలల్లో పదేపదే చోటుచేసుకుంటున్న ఫుడ్ పాయిజన్ ఘటనలపై ప్రభుత్వం తక్షణమే స్పందించి విద్యార్థుల ప్రాణాలను రక్షించేలా చర్యలు చేపట్టాలని బీఆర్ఎస్వీ రాష్ట్ర నాయకులు కంచర్ల రవి గౌడ్ కోరారు. సిరిసిల్ల పట్టణం లోని భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్‌కు వినతిపత్రాన్ని సమర్పించారు.. ఈ సందర్భంగా రవి మాట్లాడుతూ....గురుకుల పాఠశాల ల్లో నాసిరకం ఆహారం, పరిశుభ్రత లోపం, పర్యవేక్షణలో నిర్లక్ష్యం కారణంగా విద్యార్థులు అస్వస్థతకు గురవుతున్నారని పేర్కొన్నారు. ఇటువంటి ఘటనలు తరుచు పునరావృతం కావడం ఆందోళన కరమని తెలిపారు. విద్యార్థుల ప్రాణాలను కాపాడేలా రాష్ట్ర ప్రభుత్వం సమర్థవంతమైన చర్యలు చేపట్టాలని, గురుకులాల్లో ఫుడ్ పాయిజన్ ఘటనలు పునరావృతం కాకుండా కఠిన చర్యలు అమలు చేయాలని కోరారు. ఘటనలపై సమగ్ర విచారణ జరిపించి బాధ్యులపై చర్యలు తీసుకోవడంతో పాటు రాష్ట్రంలోని అన్ని గురుకుల పాఠశాలల్లో నాణ్యమైన ఆహారం, పరిశుభ్రమైన వసతులు కల్పించి, క్రమం తప్పకుండా తనిఖీలు నిర్వహించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. విద్యార్థుల భద్రత, ఆరోగ్య పరిరక్షణ విషయంలో ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని కంచర్ల రవి గౌడ్ విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు మట్టే శ్రీనివాస్. మల్యాల ప్రవీణ్. శశి. విష్ణు. వరుణ్. ఆదిత్య. ఋషి కుమార్. వివేక్. సిద్ధార్థ. రాకేష్. మహేష్. అనీష్. అబి తదితరులు పాల్గొన్నారు.

# ‘గౌడ’భవనం ఏర్పాటుకు’స్థలం’కేటాయించాలి..

● ఎమ్మెల్సీ రవీందర్రావుకు ఐక్య గౌడ సంఘాల వినతి.
● సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్సీ.

**ప్రజావాణి,నెల్లికుదురు:**జిల్లా కేంద్రం మహబూబాబాద్ లో గౌడ భవనం ఏర్పాటు కోసం రెండు ఎకరాల స్థలం కేటాయించాలని కోరుతూ ఐక్య గౌడ సంఘాల ఆధ్వర్యంలో సోమవారం ఎమ్మెల్సీ తక్కెళ్ళపల్లి రవీందర్రావుకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా పలువురు గౌడ సంఘ నాయకులు మాట్లాడుతూ జిల్లాలో గౌడ సామాజిక వర్గానికి గౌడ భవనం లేకపోవడం పట్ల సభలో సమావేశాలను నిర్వహించుకోవడానికి ఇబ్బందులు తలెత్తుతున్నాయన్నారు. వెంటనే స్థలం కేటాయించేలా చర్యలు తీసుకోవాలని కోరారు.

స్థలం ఏర్పాట్లు కృషి చేస్తా: ఎమ్మెల్సీ రవీందర్రావు

వినతికి స్పందించిన ఎమ్మెల్సీ రవీందర్రావు గౌడ భవనం



నిర్మాణానికి కావలసిన స్థలం ఏర్పాటు సమస్య ప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ గౌడ సంఘం జిల్లా అధ్యక్షులు జెర్రిపోతుల వెంకన్నగౌడ్, టియుడబ్ల్యూజే (ఐజేయు) మహబూబాబాద్ జిల్లాఅధ్యక్షులు చిత్తనూరి శ్రీనివాస్ గౌడ్,మున్సిపల్ కౌన్సిలర్ లు ముత్యం వెంకన్నగౌడ్, గాడిపెల్లి చరణ్ గౌడ్, గోపా రాష్ట్రనాయకులు బిక్కి వెంకటేశ్వర్లుగౌడ్, మోకుదెబ్బ జిల్లాఅధ్యక్షులు ముంజాల రాజేందర్ గౌడ్, గౌడసంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు గండి వీరేందర్ గౌడ్, గౌడసంఘం జిల్లాబాధ్యులు పెద్ది వెంకన్న గౌడ్, గోపా జిల్లా ప్రధానకార్యదర్శి బెల్లంకొండ శ్రీనివాస్ గౌడ్, జై గౌడ్ జిల్లా అధ్యక్షుడు గుదె వీరన్నగౌడ్, జర్నలిస్ట్ సంఘాల బాధ్యులు ఉమ్మగాని మధుగౌడ్, బాలగాని నవీన్ గౌడ్, చిర్రగోని ఉదయ్ ధీరజ్ గౌడ్, గౌడ యువజనసంఘం జిల్లా గౌరవఅధ్యక్షులు నలమాస సాయిగౌడ్, ఉపాధ్యక్షులు గుదే యుగంధర్ గౌడ్, జై గౌడ్ జిల్లా యూత్ అధ్యక్షులు కాంచాని శంకర్ గౌడ్. నెల్లికుదరు మండల అధ్యక్షులు తండ నర్సయ్య గౌడ్, జై గౌడ్ జిల్లా నాయకులు మూల సురేష్ గౌడ్, గాడిపల్లి అనిల్ గౌడ్, గండి రాజేష్ గౌడ్, గౌడ సంఘాల ముఖ్యనాయకులు పాల్గొన్నారు.

# పరిసరాల పరిశుభ్రత అందరి బాధ్యత.

● జడ్పీ డిప్యూటీ సీఈఓ ఆకుల సంజీవరావు.



**కమాన్ పూర్, మన సమగ్ర ప్రజావాణి ఆగస్టు 3.** పరిసరాల పరిశుభ్రత పచ్చదనం,ప్రతి ఒక్కరి బాధ్యత అని జడ్పీ డిప్యూటీ సీఈఓ ఆకుల సంజీవరావు పేర్కొన్నారు. కమాన్ పూర్ మండలం పెంచికల్ పేట గ్రామంలో వన మహోత్సవంలో భాగంగా ఇంటింటికి మొక్కల పంపిణీ కార్యక్రమాన్ని సోమవారం ఎంపీడీఓ ప్రియాంక,గ్రామ సర్పంచ్ పల్లె మాధవి నారాయణతో కలిసి ప్రారంభించి,గ్రామంలో మొక్కలను నాటారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరు మొక్కలను తమ పిల్లల వలే నాటి, సంరక్షించుకోవాలని కోరారు. పచ్చదనంతో పాటు వ్యక్తిగత పరిశుభ్రత, పరిసరాల పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని తెలిపారు. వారితో గ్రామ ఉప సర్పంచ్,చొప్పరి శేఖర్ వార్డు సభ్యులు, పంచాయతీ కార్యదర్శి సూది రెడ్డి ప్రవళిక తదితరులు పాల్గొన్నారు.

# భూగర్భ డ్రైనేజీ నిర్మాణానికి భూమి పూజ చేసిన ఉప్పల్ ఎమ్మెల్యే

● బండారి లక్ష్మారెడ్డి

**మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా ఆగస్టు 3 గాడిపల్లి పరమేశ్వర్ జిల్లా ప్రతినిధి ( ప్రజావాణి )** హెచ్ఎంటి నగర్ డివిజన్‌లో ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించేందుకు ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి మరో కీలక అభివృద్ధి కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. హెచ్ఎంటి నగర్ డివిజన్‌లోని జాన్సన్ గ్రామర్ స్కూల్ ముందు వీధితో పాటు ఇందిరానగర్ వీధి నెంబర్--3లో చేపట్టనున్న భూగర్భ డ్రైనేజీ నిర్మాణ పనులకు ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి భూమి పూజ నిర్వహించి పనులను అధికారికంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ప్రజలకు మెరుగైన పారిశుద్ధ్య వాతావరణం కల్పించడం, డ్రైనేజీ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపడమే తమ లక్ష్యమని



తెలిపారు. అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో



బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు సాయిజెన్ శేఖర్, డీజీఎం వేణుగోపాల్, మేనేజర్ రోహిత్తో పాటు స్థానిక ప్రజలు, బస్తీ వాసులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు.

# భక్తుల సౌకర్యం నల్లాలు ఏర్పాటు.



**కమాన్ పూర్, మన సమగ్ర ప్రజావాణి ఆగస్టు 3.** భక్తుల సౌకర్యార్థం నల్లాలు ఏర్పాటు చేయడం జరిగిందని శ్రీ ఆదివారహ స్వామి ఆలయ డైరెక్టర్ తీగల రాజయ్య గౌడ్ అన్నారు. నూతనంగా ఏర్పాటు చేసిన నల్లాలను ఆలయ డైరెక్టర్ తీగల రాజయ్య గౌడ్ ప్రారంభించారు. రాష్ట్ర ఐటీ పరిశ్రమల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఆదేశాల మేరకు శ్రీ ఆది వరహస్వామి ఆలయ ప్రాంగణంలో ఆలయ చైర్మన్ ముస్త్యాల దామోదర్ ఆధ్వర్యంలో నూతనంగా నల్లాలను ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా డైరెక్టర్ మాట్లాడుతూ.. భక్తుల పాదాలు కడిగేందుకుగాను నల్లాలు లేక ఇబ్బందులకు గురయ్యారని బోర్వెల్ వద్దనే కాళ్లు కడుక్కునే పరిస్థితి నెలకొందని దీని గుర్తించి డైరెక్టర్లు మరియు చైర్మన్ ఆధ్వర్యంలో నూతనంగా నల్లాలను ఏర్పాటు చేయడం జరిగిందని పేర్కొన్నారు. ఆలయంలో ప్రతి భక్తునికి సౌకర్యం కల్పించడమే మా అందరి ధ్యేయమని రాజయ్య అన్నారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది పాల్గొన్నారు.ద

# గుడుంబా కేంద్రాలపై ఎక్సైజ్ శాఖ దాడులు

**గూడూరు మండల ప్రతినిధి:- జూలై 03. (మన సమగ్ర ప్రజావాణి):-** మహబూబాబాద్ జిల్లా, సోమవారం రోజున వరంగల్ డిప్యూటీ కమిషనర్ హెచ్.దత్తురాజు గౌడ్,ఎన్ఫోర్స్మెంట్ అసిస్టెంట్ కమిషనర్ కె. నవీన్ కుమార్ ఆదేశాలు అలాగే మహబూబాబాద్ డి పి ఈ ఓ. పి. కరంచంద్ ల ఆదేశాల మేరకు, గూడూరు ఎక్సైజ్ స్టేషన్ పరిధిలోని కేసముద్రం మండలం లోని గిర్ని తండ, ఎన్టీఆర్ నగర్, కట్టుకాలువ తండ, బ్రహ్మం గారి గుడితండ, కొత్తూరు అలాగే ఇనుగుర్తి మండలాల తండాలలోని నాటు సారాయి కేంద్రాలపై దాడులు నిర్వహించారు. ఈ దాడులలో తొమ్మిది కేసు నమోదు చేసి, తొమ్మిది మందిని అదుపులోకి తీసుకున్నారు. వీరి వద్ద నుండి 30 లీటర్ల నాటు సారాను, 20 కిలోల బెల్లం, 5 కిలోల పటికను స్వాధీనం చేసుకున్నారు. అలాగే 1100 లీటర్ల బెల్లం పానకాన్ని ధ్వంసం చేశారు. కేసులు నమోదు చేయబడిన వారి వివరములు వరుసగా బానోత్ సరస్వతి, ఆంగోత్ విజయ భానోత్ బద్రి, భానోత్ బద్రి, నూనె ముత్తమ్మ, జాటోత్ బంగారి, బానోతుగాయి, వాంకుడోత్ సోనీ, మరియు భానోత్ సునీత. వీరిలో ఏడుగురిని కేసముద్రం తహసిల్దారు ఎదుట బైండోవర్



చేశారు. తదానంతరం గూడూరు ఎక్సైజ్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎన్. బిక్షపతి మాట్లాడుతూ.. నాటు సార కేంద్రాలపై నాటుసార, ముడి సరుకు రవాణా దారులపై నిఘా పెంచామని,నాటుసార తయారు చేసిన, అమ్మిన, కొనిన, రవాణా చేసిన, నాటుసార తయారీకి ఉపయోగించు ముడి పదార్థాలపైన, బెల్లం, పట్టిక, నాటుసార తయారీకి వాడే చక్కెర అలాగే ఈస్టులను కూడా అక్రమంగా రవాణా చేసిన,నిలువ చేసిన చట్టపరంగా చర్యలు తీసుకుంటామని తెలియజేశారు. ఇకపై విస్తృతంగా దాడులు నిర్వహిస్తామని, చట్ట పరంగా కఠిన చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా ఆయన



తెలిపారు. ఈ దాడులలో ఎన్ఫోర్స్మెంట్ ఇన్స్పెక్టర్లు నాగయ్య, చంద్రశేఖర్, డిస్ట్రిక్ట్ టాస్క్ ఫోర్స్ మహబూబాబాద్ ఇన్స్పెక్టర్ నీరజ, ఎస్సై కిరీటి, గూడూరు స్టేషన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎన్. బిక్షపతి, ఎస్సై ఎస్. రాజేశ్వరి, ట్రైని ఎస్సై ఎస్. సంతోష్ అలాగే కాజీపేట స్టేషన్ ఎస్ఐ తిరుపతి, వారి వారి సిబ్బంది పాల్గొన్నారు.

# శ్రీ పలుగు మీది నల్ల పోచమ్మ దేవస్థానము నందు బహిరంగ టెండర్ల వేలం నిర్వహణ




**హత్నూర.ఆగస్టు 3 ప్రజావాణి** హత్నూర మండలం, షేర్ ఖాన్ పల్లి గ్రామంలోని ప్రసిద్ధ శ్రీ పలుగు మీది నల్ల పోచమ్మ దేవస్థానము ఆధ్వర్యంలో ఆలయ ప్రాంగణంలోని వివిధ దుకాణాల నిర్వహణ కొరకు బహిరంగ టెండర్ల వేలం నిర్వహించనున్నట్లు ఆలయ నిర్వాహకులు తెలిపారు. ఈ వేలం ఆగస్టు నెల 14వ తేదీ మధ్యాహ్నం 12:00 గంటలకు ఆలయ ప్రాంగణంలో జరుగును. వేలంలో కొబ్బరికాయలు, పూజా సామగ్రి, ఓడి బియ్యం సేకరణ, లడ్డూ ప్రసాదం,ముక్కుబడులుమరియు ఇతర దుకాణాలను ఒక సంవత్సర కాలానికి కాంట్రాక్టు పద్ధతిలో ఇవ్వబడును. ఆసక్తి గల భక్తులు మరియు వ్యాపారులు వేలంలో పాల్గొనవచ్చు. వేలంలో పాల్గొనుటకు 250/- దరఖాస్తు ఫీజు చెల్లించి దరఖాస్తు సమర్పించవలెను. భక్తులకు మెరుగైన సేవలు అందించే ఉద్దేశంతో ఈ వేలం నిర్వహిస్తున్నామని ఆలయ కమిటీ సభ్యులు పేర్కొన్నారు. మరిన్ని వివరాలకు ఆలయ కార్యాలయాన్ని సంప్రదించగలరు. ఆలయ నిర్వాహక కమిటీ శ్రీ పలుగు మీది నల్ల పోచమ్మ దేవస్థానము షేర్ ఖాన్ పల్లి , హత్నూర మండలం

# పుట్టిన చిన్నారులకు తల్లిపాలే శ్రేష్టం.



**కమాన్ పూర్, మన సమగ్ర ప్రజావాణి ఆగస్టు 3.** పుట్టిన చిన్నారులకు తల్లిపాలే శ్రేష్టం అని పెంచికలపేట సర్పంచ్ పల్లె మాధవి నారాయణ అన్నాడు. సోమవారంపెంచికల్ పేట్ గ్రామంలోని అంగన్వాడీ కేంద్రంలో ప్రపంచ తల్లిపాల వారోత్సవాలను గ్రామ సర్పంచ్ పల్లె మాధవి నారాయణ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ..శిశువులకు పుట్టిన గంటలోపే తల్లిపాలు పట్టించడం, మొదటి ఆరు నెలల పాటు తల్లిపాలు మాత్రమే ఇవ్వడం వల్ల పిల్లలు ఆరోగ్యంగా ఎదుగుతారని తెలిపారు. తల్లిపాలు శిశువులకు సంపూర్ణ పోషకాహారాన్ని అందించడంతో పాటు వ్యాధి నిరోధక శక్తిని పెంపొందిస్తాయని పేర్కొన్నారు. అంగన్వాడీ సిబ్బంది గర్భిణీలు, బాలింతలకు తల్లిపాల ప్రాముఖ్యత, సరైన పోషకాహారం, తల్లి శిశు ఆరోగ్యంపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో పాల్గొన్న తల్లులు తల్లిపాల వల్ల కలిగే ప్రయోజనాల గురించి తెలుసుకుని,ప్రతి తల్లి శిశువుకు తల్లిపాలు అందించాలని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు కౌసల్య, ఈశ్వరి,ఎఎన్ఎం మేటిల్డ, ఆశా కార్యకర్తల కల్యాణి, సుమలత,గ్రామ మహిళలు,గర్భిణీలు, బాలింతలు మరియు స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# వినాక నగర్ కమిటీ ఆధ్వర్యంలో వైభవంగా దారి మైసమ్మకు ప్రత్యేక పూజలు

**జమ్మికుంట ఆగస్టు 03 (ప్రజావాణి)::**జమ్మికుంట పట్టణంలోని కొత్తపల్లి ఫ్లైఓవర్ బ్రిడ్జి దగ్గరదారిమైసమ్మ ఆలయం వద్ద ఆదివారం వినాయక నగర్ కుటుంబ సభ్యులు అందరూ కలిసి దారిమైసమ్మ అమ్మవారికి ఘనంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించి వాహనాలు సురక్షితంగా నడవాలని ప్రమాదాలు జరగకుండా అమ్మవారి ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని భక్తిశ్రద్ధలతో ప్రార్థనలు చేశారుఈ పూజా అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు అలాగే వినాయక నగర్ కుటుంబ సభ్యులు అతి పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు ఆలయ ప్రాంగణం భక్తులతో కిటకిటలాడగా భక్తిపూర్వక వాతావరణంలో దారిమైసమ్మ పూజలు వైభవంగా జరిగాయి ప్రతి సంవత్సరం నిర్వహించే ఈ సంప్రదాయ వేడుకను ఈ ఏడాది కూడా ఘనంగా నిర్వహించడం నిర్వహించారు ఈ కార్యక్రమాల్లో పాల్గొన్న డాక్టర్ రఘుపతి రెడ్డి గూడూరిమల్లారెడ్డి రంగు సత్యనారాయణ గుండ సదానందం బజ్జూరి శ్రీనివాస్ యాళ్ల శ్రీనివాస్ రెడ్డి నాంపల్లి ప్రకాష్ తనుగుల రామారావు బైరం భాస్కర్ అంబాల శ్రీరామ్ కందికట్ల శ్రీనివాస్ విజయ గిరి నాగార్జున రంగు ప్రవీణ్ క్యాతం ప్రకాష్ పెండెం అవినాష్ తడంరమేష్ బుర్ర మల్లికార్జున్ అంబాల రఘు బబ్బులు బన్నీ తదితరులు పాల్గొన్నారు





# రాజుపేట తీజ్ ఉత్సవాల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే కందాళ





**ఖమ్మం బ్యూరో ప్రతినిధి మన ప్రజావాణి** :ఖమ్మం జిల్లా కూసుమంచి మండలం రాజుపేట స్వగ్రామంలో నిర్వహించిన తీజ్ ఉత్సవాల్లో పాలేరు మాజీ ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి పాల్గొని పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గిరిజనుల సంస్కృతి, సంప్రదాయాలకు 'తీజ్' పండుగ ప్రతీక అని కొనియాడారు. లంబాడీల ఆచార వ్యవహారాలు ఎంతో విశిష్టమైనవని ,ప్రతి ఒక్కరూ గిరిజన సంస్కృతిని గౌరవించి కాపాడుకోవాలని పిలుపునిచ్చారు. అనంతరం భక్తిశ్రద్ధలతో నిర్వహించిన పూజల్లో పాల్గొని, అక్కడి యువతులు, మహిళలు పాడిన సాంప్రదాయ పాటలు, నృత్యాలను తిలకించి వారిని అభినందించారు.

# కోదాడలో సూర్యాపేట జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు వెంపటి వెంకటేశ్వరావుకు ఘన సన్మానం..



**కోదాడ టౌన్,ఆగస్టు 03/ ప్రజావాణి** :తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ యువజన విభాగంలో కీలక బాధ్యతలు స్వీకరించిన నూతన కార్యవర్గ సభ్యులు, సూర్యాపేట జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు నీ వెంపటి వెంకటేశ్వరావు ని ఘనంగా సన్మానించారు. కోదాడ పట్టణంలోని జి గేప్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఈ ప్రత్యేక కార్యక్రమంలో నూతన కార్యవర్గ సభ్యులు ఆయనకు శాలువా కప్పి, పుష్పగుచ్ఛం అందించి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా నూతన కార్యవర్గ సభ్యులు జగిని ప్రసాద్, వెంపటి ప్రసాద్, పుల్లంకండ సాంబశివరావు, వంగవీటి లోకేష్, పైడిమర్రి రామారావు సంయుక్తంగా మాట్లాడారు. తమపై నమ్మకంతో యువజన విభాగంలో కీలక బాధ్యతలు అప్పగించిన జిల్లా అధ్యక్షులు వెంపటి వెంకటేశ్వరావు కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. పెద్దల మార్గదర్శకత్వంలో, అందరినీ కలుపుకుంటూ ఆర్యవైశ్య సమాజ అభివృద్ధికి, అలాగే యువత సంక్షేమం కోసం చిత్తశుద్ధితో, అంకితభావంతో పనిచేస్తామని వారు ఈ సందర్భంగా స్పష్టం చేశారు. ఈ సన్మాన కార్యక్రమంలో రాష్ట్ర అసోసియేట్ కోశాధికారి గాదంశెట్టి శ్రీనివాసరావు, రాష్ట్ర మీడియా ఉపాధ్యక్షులు వంగవీటి శ్రీనివాస్, రాజకీయ విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షులు గరినే శ్రీధర్, వాసవి క్లబ్ పూర్వ అధ్యక్షులు యాద బ్రహ్మం, కోదాడ పట్టణ ఆర్యవైశ్య సంఘం కార్యదర్శి పందిరి సత్యనారాయణ తదితర ప్రముఖులు పాల్గొని నూతన కార్యవర్గానికి అభినందనలు తెలిపారు.

# ఈ నెల 23న ముత్యాలమ్మ తల్లి బోనాలు పండుగ..

- శ్రావణ మాసం రెండో ఆదివారం వేడుకల నిర్వహణకు నిర్ణయం..
- ముత్యాలమ్మ, రైతు కమిటీల సమక్షంలో సన్నాహక సమావేశం..





**కోదాడ టౌన్, ఆగస్టు 03/ ప్రజావాణి** కోదాడ పట్టణంలో ఈ నెల 23న శ్రావణ మాసం రెండో ఆదివారాన్ని పురస్కరించుకుని ముత్యాలమ్మ తల్లి బోనాల పండుగను అత్యంత వైభవంగా నిర్వహించాలని కమిటీ సభ్యులు నిర్ణయించారు. సోమవారం ముత్యాలమ్మ తల్లి ఆలయ ప్రాంగణంలో ఆలయ కమిటీ, రైతు కమిటీ మరియు పట్టణ పెద్దల సమక్షంలో సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిటీ ప్రతినిధులు మాట్లాడుతూ పట్టణ ప్రజలు, మహిళలు, భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి అమ్మవారికి బోనాలు, నైవేద్యాలు సమర్పించి, పట్టుచీరలు పెట్టి తమ మొక్కుబడులు చెల్లించుకోవాలని కోరారు. ఈ బోనాల ఉత్సవాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు..

# ఘనంగా ప్రపంచ తల్లి పాల వారోత్సవాలు

- గుల్లకోట రైతు వేదికలో ఆశా, అంగన్‌వాడీ కార్యకర్తలతో సమావేశం
- తల్లి పాల ప్రాముఖ్యతపై అవగాహన కల్పించిన సర్పంచ్ గొల్లపల్లి మల్లేష్ గౌడ్





**జగిత్యాల స్టాఫ్ రిపోర్టర్, ఎండపల్లి ఆగస్టు 03 (ప్రజావాణి)**:జగిత్యాల జిల్లా ఎండపల్లి మండలం గుల్లకోట గ్రామంలోని రైతు వేదిక లో సోమవారం రోజున ప్రపంచ తల్లి పాల వారోత్సవాలను స్థానిక సర్పంచ్ గొల్లపల్లి మల్లేష్ గౌడ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మల్లేష్ గౌడ్ మాట్లాడుతూ... బిడ్డ పుట్టిన ఒక గంట లోపే తప్పనిసరిగా ముర్రు పాలు పట్టాలని, తల్లి పాలలో బిడ్డ ఎదుగుదలకు కావలసిన అనేక పోషకాలు, విటమిన్లు పుష్కలంగా ఉంటాయని, ఆరు నెలల వరకు బిడ్డకు కేవలం తల్లి పాలు మాత్రమే అందించాలని సూచించారు. "సెరెలాక్ వద్దు -- బాలామృతం ముద్దు" అని పేర్కొంటూ, ప్యాకేజ్డ్ ఆహారాల కంటే ప్రభుత్వ అంగన్‌వాడీ కేంద్రాల్లో అందించే బాలామృతం ఎంతో శ్రేయస్కరమని తెలిపారు. మహిళలు ప్రతి ఒక్కరూ మాతా శిశు ప్రభుత్వ ఆసుపత్రుల్లోనే వైద్య సేవలు పొందాలని కోరారు. ప్రైవేట్ ఆసుపత్రుల్లో విపరీతంగా వాడే మెడిసిన్ వల్లే ప్రస్తుతం నార్మల్ డెలివరీలు తగ్గడమే కాకుండా రకరకాల సమస్యలు వస్తున్నాయని, మందుల కంటే ఇంట్లోనే లభించే పోషకాహారం తీసుకోవడం ఎంతో మంచిదని సూచించారు. అలాగే "బేటీ బచావో - బేటీ పడావో" స్ఫూర్తితో బాలికలను రక్షించుకోవాలని, వారికి ఉన్నత చదువులు చెప్పించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో భాగంగా చిన్నారులను ఆశీర్వదించి, వారికి అన్నప్రాసన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమం లో ఎంపీడీవో కృపాకర్, సిడిపిఓ వాణి శ్రీ, సూపర్వైజర్ ఆండాలు, ఉప సర్పంచ్ అరిగేల జయవ్వ రవి, గ్రామ కార్యదర్శి నవీన్, ఐసిడిసి మెంబెర్స్, డా రక్షిత, అంగన్ వాడి టీచర్లు, ఆయాలు, ఆశ వర్కర్లు, తల్లులు చిన్నారులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి లో వచ్చిన దరఖాస్తు లను వెంటనే పరిష్కరించాలి

- మేడ్చెల్ మల్కాజ్గిరి జిల్లా అదనపు కలెక్టర్ డి విజయేందర్ రెడ్డి





**మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఆగస్టు 3 గాడిపల్లి పరమేశ్వర్ జిల్లా ప్రతినిధి ( ప్రజావాణి )** ప్రజావాణిలో స్వీకరించిన దరఖాస్తులను సంబంధిత శాఖల అధికారులకు అందజేస్తూ జాప్యం లేకుండా సత్వరమే అర్జీలను పరిశీలించి పరిష్కరించాలని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి అధికారులను ఆదేశించారు. సోమవారం మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి 128 దరఖాస్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టరు మాట్లాడుతూ ఎంతో వ్యయ, ప్రయాసలకోర్చుకొని వారి సమస్యలను పరిష్కరిస్తామనే నమ్మకంతో ప్రజలు మన వద్దకు వస్తారని, వారి నమ్మకాన్ని నిలబెట్టాల్సిన బాధ్యత మనందరి పైన ఉన్నదని అదనపు కలెక్టర్ తెలిపారు. ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని దరఖాస్తుల పరిశీలనలో ఏలాంటి జాప్యం లేకుండా చూడాలని అదనపు కలెక్టరు అన్నారు. అదేవిధంగా తిరస్కరించే దరఖాస్తుల గురించి తిరస్కరణకు గల కారణాలను తప్పనిసరిగా వివరంగా అర్జీదారులకు తెలియజేయాలని అధికారులకు సూచించారు. స్వీకరించిన దరఖాస్తులపై తీసుకున్న చర్యల వివరాలను ఆన్ లైన్ లో వెంట వెంట నమోదు చేయాలని సంబంధిత అధికారులకు అదనపు కలెక్టరు సూచించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# డీఎస్సీ అక్రమాలపై అనంతపురంలో రౌండ్ టేబుల్ సమావేశం

- ఈనెల 6 నుంచి 9 వరకు రిలేదీక్షలు
- 10వ తేదీన నియోజకవర్గాల్లో ర్యాలీలు
- డీఎస్సీ అక్రమాలకు బాధ్యతవహిస్తూ లోకేష్ రాజీనామా చేయాలి
- టీచర్ పోస్టుల భర్తీపై తక్షణం సీబీఐ విచారణ చేయించాలి
- వైసీపీ జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి డిమాండ్






**అనంతపురం ఆగస్టు 3 ప్రజా వాణి** డీఎస్సీ--2025 నియామకాల్లో జరిగిన అక్రమాలకు బాధ్యతవహిస్తూ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ రాజీనామా చేయాలని వైఎస్ఆర్‌సీపీ అనంతపురం జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి డిమాండ్ చేశారు. సోమవారం వైసీపీ జిల్లా కార్యాలయంలో అనంత వెంకటరామిరెడ్డి ఆధ్వర్యంలో డీఎస్సీ నియామకాల్లో అక్రమాలపై అనంతపురం అర్బన్ నియోజకవర్గ స్థాయి రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. వైసీపీ నాయకులు, విశ్రాంత ఉపాధ్యాయులు, కుల సంఘాల నాయకులు హాజరయ్యారు. ఈ సందర్భంగా అనంత వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ చంద్రబాబు నాయకత్వంలో తెలుగుదేశం, జనసేన, బీజేపీ లు జతకట్టి ఎన్నికల సమయంలో సూపర్ సిక్స్ తో పాటు అనేక హామీలను గుప్పించారని గుర్తు చేశారు. యువతకు ఏటా జాబ్ క్యాలెండర్ ద్వారా ఉద్యోగాలు భర్తీ చేస్తూ ఐదేళ్లలో 20 లక్షల ఉద్యోగాలు కల్పిస్తామంటూ హామీ ఇచ్చారని తెలిపారు. లేనిపక్షంలో ప్రతి నెలా రూ.3 వేలు నిరుద్యోగ భృతి ఇస్తామన్నారని గుర్తు చేశారు. కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత మెగా డీఎస్సి పేరుతో పరీక్షలు నిర్వహించి, ఉద్యోగ నియామకాల్లో అవకతవకలకు పాల్పడి అనర్హులకు ఉద్యోగ అవకాశాలు కల్పించారని విమర్శించారు. తమకు కావాల్సి వారి కోసమే జీవోలను సృష్టించి ఉద్యోగ అవకాశాలు కల్పించారన్నారు. తక్షణం రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ వెంటనే రాజీనామా చేయాలని, ఆయన రాజీనామా చేయని పక్షంలో మంత్రివర్గం నుండి వెంటనే బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు. అంతేకాకుండా డీఎస్సి అవకతవకలపై సీబీఐ విచారణ చేపట్టాలన్నారు. ఎన్నికల సమయంలో యువతకు చెప్పిన హామీ మేరకు నిరుద్యోగులకు నెలకు రూ.3 వేలు నిరుద్యోగభృతి ఇవ్వాలన్నారు. విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు వెంటనే చెల్లించాలన్నారు. కూటమి ప్రభుత్వం విద్యార్థులు, యువతకు చేస్తున్న అన్యాయాలను ఖండిస్తూ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఈ నెల 6,7,8,9 వ తేదీల్లో ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో రిలే నిరాహారదీక్షలతో పాటు ఈ నెల 10వ తేదీన ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో నిరసన ర్యాలీ నిర్వహించనున్నట్లు తెలిపారు. విద్యార్థులకు, యువతకు, నిరుద్యోగులకు మద్దతుగా వైయస్సార్ సీపీ చేపట్టబోతున్న రిలే నిరాహారదీక్షలు, నిరసన ర్యాలీకి పార్టీ శ్రేణులతో పాటు మేధావులు, విద్యావంతులతో పాటు పెద్ద ఎత్తున యువతీయువకులు, విద్యార్థులు, రాజకీయాలకు అతీతంగా పాల్గొనాలని పిలుపునిచ్చారు.

# చించోడు పీహెచ్‌సీలో ప్రపంచ తల్లిపాల వారోత్సవాల సందర్భంగా అవగాహన కార్యక్రమం



**షాద్ నగర్ ప్రజావాణి , ఆగస్ట్ 03**: ప్రపంచ తల్లిపాల వారోత్సవాల సందర్భంగా చించోడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సోమవారం వైద్యాధికారి డాక్టర్ స్రవంతి ఆధ్వర్యంలో తల్లిపాల ప్రాముఖ్యతపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ స్రవంతి మాట్లాడుతూ, ప్రతి సంవత్సరం ఆగస్టు 1 నుంచి 7 వరకు ప్రపంచ తల్లిపాల వారోత్సవాలను నిర్వహించడం ద్వారా తల్లిపాల ప్రాధాన్యంపై ప్రజల్లో అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. తల్లిపాలు శిశువుకు తొలి టీకా, తొలి ఆహారం మాత్రమే కాకుండా జీవితాంతం ఆరోగ్యానికి బలమైన పునాదిగా నిలుస్తాయని పేర్కొన్నారు. పుట్టిన వెంటనే వచ్చే ముర్రుపాలు (కొలస్ట్రం) శిశువుకు తొలి రోగనిరోధక టీకా వంటివని, అవి శిశువులో వ్యాధి నిరోధక శక్తిని పెంచుతాయని వివరించారు. శిశువు పుట్టిన మొదటి గంటలోనే తల్లిపాలు ప్రారంభించి, మొదటి ఆరు నెలల పాటు తల్లిపాలు మాత్రమే ఇవ్వాలని, నీరు లేదా ఇతర ఆహారం అవసరం లేదని సూచించారు. తల్లిపాలు తాగే పిల్లల్లో విరేచనాలు, న్యుమోనియా వంటి ఇన్ఫెక్షన్లు వచ్చే అవకాశం తక్కువగా ఉంటుందని, మెదడు ఎదుగుదలతో పాటు శారీరక, మానసిక అభివృద్ధికి తల్లిపాలు ఎంతో అవసరమని చెప్పారు. అలాగే తల్లిపాలు ఇవ్వడం వల్ల ప్రసవానంతరం గర్భాశయం త్వరగా సాధారణ స్థితికి చేరుకోవడంతో పాటు రక్తస్రావం తగ్గుతుందని, రొమ్ము మరియు అండాశయ క్యాన్సర్ల ప్రమాదం కూడా తగ్గుతుందని తెలిపారు. ఐసీడీఎస్ సూపర్వైజర్ విజయలక్ష్మి మాట్లాడుతూ గర్భిణులు అంగన్‌వాడీ కేంద్రాల్లో అందించే బాలామృతం, గుడ్లు, ఇతర పోషకాహారాన్ని తప్పనిసరిగా తీసుకోవాలని సూచించారు. హెల్త్ సూపర్వైజర్ శ్రీ రామ మాట్లాడుతూ శిశువుకు ముర్రుపాలు తప్పకుండా పట్టించాలని, ప్రభుత్వ టీకాలను సకాలంలో వేయించాలని కోరారు. హెల్త్ ఎడ్యుకేటర్ జె. శ్రీనివాసులు మాట్లాడుతూ గర్భిణులు సాధారణం కంటే ఎక్కువ పోషకాహారం తీసుకోవాలని, ఆకుకూరలు, తాజా కూరగాయలు, పండ్లు, పాలు, గుడ్లు వంటి పోషకాహారాన్ని ఆహారంలో భాగం చేసుకోవాలని సూచించారు. సరైన పోషకాహారం తీసుకోవడం ద్వారా తల్లి, బిడ్డ ఇద్దరూ ఆరోగ్యంగా ఉంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ స్రవంతి, హెల్త్ ఎడ్యుకేటర్ జె. శ్రీనివాసులు, హెల్త్ సూపర్వైజర్ శ్రీ రామ, ఐసీడీఎస్ సూపర్వైజర్ విజయలక్ష్మి, అంగన్‌వాడీ టీచర్ పుష్ప, ఏఎన్ఎంలు మధువాణి, లలిత, ఆశా కార్యకర్తలు, గర్భిణులు, బాలింతలు పాల్గొన్నారు.

# దళిత సంక్షేమానికి ఎస్సీ సబ్‌ప్లాన్ నిధులనే వినియోగించాలి: డీహెచ్‌పీఎస్



**ప్రజావాణి జిల్లా ప్రతినిధి పెద్దపల్లి, ఆగస్టు 3:** ఎస్సీ సబ్‌ప్లాన్ నిధులను ఇతర అవసరాలకు మళ్లించకుండా దళితుల సమగ్ర అభివృద్ధికే వినియోగించాలని దళిత హక్కుల పోరాట సమితి (డీహెచ్‌పీఎస్) జిల్లా నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు సోమవారం పెద్దపల్లి జిల్లా కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో డీహెచ్‌పీఎస్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో దళితుల సమస్యల పరిష్కారానికి సంబంధించి వినతిపత్రాన్ని అధికారులకు అందజేశారు. ఈ సందర్భంగా డీహెచ్‌పీఎస్ జిల్లా అధ్యక్షుడు కందుకూరి రాజరత్నయ్య, జిల్లా కార్యదర్శి పెరుక లక్ష్మణ్ మాట్లాడుతూ రాజ్యాంగం కల్పించిన సమాన హక్కులు ప్రతి పౌరుడికి అందేలా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని కోరారు. దళితులకు సామాజిక, ఆర్థిక, రాజకీయ, విద్యా రంగాల్లో సమాన అవకాశాలు కల్పించడంతో పాటు వారి హక్కుల పరిరక్షణకు చిత్తశుద్ధితో పనిచేయాలని ప్రభుత్వాన్ని కోరారు. దళితులకు మూడు ఎకరాల భూమి పంపిణీ చేయాలని, ఉచితంగా ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేయాలని వారు డిమాండ్ చేశారు. ప్రభుత్వ ఉద్యోగాల సంఖ్య తగ్గుతున్న నేపథ్యంలో ప్రైవేట్ రంగంలోనూ దళితులకు రిజర్వేషన్లు అమలు చేసి ఉపాధి అవకాశాలు కల్పించాలని కోరారు. మతం పేరుతో ఎస్సీలపై వివక్ష చూపడం, ఎస్సీ హోదాపై బెదిరింపులకు పాల్పడడం రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధమని పేర్కొన్నారు. మత విశ్వాసం ప్రతి వ్యక్తి వ్యక్తిగత హక్కు అని, దానిని ఆధారంగా చేసుకుని ఎస్సీ హోదాపై అనుమానాలు వ్యక్తం చేయడం సరికాదని స్పష్టం చేశారు. ఎస్సీ సబ్‌ప్లాన్ నిధులు దళితుల సమగ్రాభివృద్ధి కోసం ప్రత్యేకంగా కేటాయించినవని, వాటిని ఇతర అవసరాలకు మళ్లించడం వల్ల దళితుల పురోగతికి తీవ్ర నష్టం కలుగుతోందన్నారు. ఆర్థిక స్వావలంబన ద్వారానే దళిత సమాజ అభివృద్ధి సాధ్యమవుతుందని పేర్కొన్నారు. దళితుల సమస్యల పరిష్కారం కోసం డీహెచ్‌పీఎస్ నిరంతరం ఉద్యమాలు, ఆందోళనలు నిర్వహిస్తూ ప్రభుత్వ దృష్టికి సమస్యలను తీసుకెళ్తోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో శనిగరపు తిరుమల, శనిగరపు చంద్రశేఖర్, ముత్యాల గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజావాణి తెలుగు డైలీ



# కే'సముద్రం'లో గీతన్నల జైత్రయాత్ర.. జనసంద్రంగా 'అమరుల యాదిలో గీతన్నల చైతన్య యాత్ర'!

- రాష్ట్ర బృందానికి ఘన స్వాగతం పలికిన గోపా డివిజన్ అధ్యక్షుడు చిలువేరు సమ్మయ్య గౌడ్.
- వెయ్యి బైక్‌లతో భారీ ర్యాలీ.. రెండువేల మందికిపైగా గీత కార్మికుల భాగస్వామ్యం.
- గీత కార్మికుల హా మీలను ప్రభుత్వం వెంటనే అమలు చేయాలి: రాష్ట్ర అధ్యక్షుడు ఎంవీ రమణ.
- డిమాండ్లను రాజ్య సభ సభ్యుడు వేం నరేందర్ రెడ్డి దృష్టికి తీసుకెళ్తా: గోపా డివిజన్ అధ్యక్షుడు చిలువేరు సమ్మయ్య గౌడ్.





**కేసముద్రం ఆగస్టు 03,ప్రజావాణి.** గీత కార్మికుల హక్కులు, సంక్షేమం, సమస్యల పరిష్కారమే లక్ష్యంగా కేజీకేఎస్ ఆధ్వర్యంలో చేపట్టిన అమరుల యాదిలో.. గీతన్నల చైతన్య యాత్ర సోమవారం కేసముద్రంలో అపూర్వ స్పందన మధ్య సాగింది.మండలంలోని దాదాపు అన్ని గ్రామాల నుంచి గౌడన్నలు, గీత కార్మికులు, యువత భారీగా తరలివచ్చి యాత్రను విజయవంతం చేశారు. కేజీకేఎస్ మండల అధ్యక్షుడు బబ్బూరి ఉప్పలయ్య, మండల కార్యదర్శి మేడం వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో, గోపా డివిజన్ అధ్యక్షుడు చిలువేరు సమ్మయ్య గౌడ్ అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమంలో సుమారు వెయ్యి ద్విచక్ర వాహనాలపై రెండువేల మందికిపైగా గీత కార్మికులు పాల్గొని భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు.పొట్టి శ్రీరాములు విగ్రహం వద్ద రాష్ట్ర బృందానికి చిలువేరు సమ్మయ్య గౌడ్ గజమాలతో ఘన స్వాగతం పలికారు. అనంతరం ఫ్లైఓవర్ మీదుగా అంబేద్కర్ సెంటర్‌కు చేరుకున్న ర్యాలీలో డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అక్కడి నుంచి జ్యోతిరావు పూలే సెంటర్‌కు చేరుకుని మహాత్మా జ్యోతిరావు పూలే విగ్రహానికి పూలమాలలు సమర్పించి యాత్రను కొనసాగించారు.ఈ సందర్భంగా కేజీకేఎస్ రాష్ట్ర అధ్యక్షుడు ఎంవీ రమణ, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బెల్లంకొండ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ గీత కార్మికులకు ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు.గ్రామస్థాయిలో గీత కార్మికుల సమస్యలను తెలుసుకుని ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లడానికే ఈ చైతన్య యాత్ర చేపట్టినట్లు తెలిపారు.ప్రభుత్వం ముందు ఉంచిన ప్రధాన డిమాండ్లలో గీత కార్మికుల ఎక్స్‌గ్రేషియాను రూ.5 లక్షల నుంచి రూ.10 లక్షలకు పెంచడం, పెండింగ్‌లో ఉన్న ఎక్స్‌గ్రేషియా బకాయిలను విడుదల చేయడం, తాటి--ఈత చెట్లు ఎక్కడానికి అవసరమైన భద్రతా పరికరాలను అందించడం, జనగామ జిల్లాకు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ పేరు పెట్టడం, హైదరాబాద్ ట్యాంక్‌బండ్‌పై సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహాన్ని ఏర్పాటు చేయడం వంటి అంశాలను ప్రస్తావించారు.





గీతన్నలకు అండగా ఉంటా: సమ్మయ్య గౌడ్.

గోపా డివిజన్ అధ్యక్షుడు చిలువేరు సమ్మయ్య గౌడ్.. మాట్లాడుతూ గీత కార్మికుల హక్కులు, సంక్షేమానికి సంబంధించిన న్యాయమైన డిమాండ్లకు తన పూర్తి మద్దతు ఉంటుందని స్పష్టం చేశారు. కేజీకేఎస్ రాష్ట్ర నాయకత్వం ప్రతిపాదించిన డిమాండ్లను స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ భూక్యా మురళీ నాయక్, ఎంపీ పోరిక బలరాం నాయక్, డీసీసీ అధ్యక్షురాలు ఉమా మురళీ నాయక్ సహకారంతో రాజ్యసభ సభ్యుడు వేం నరేందర్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి, రాష్ట్ర ప్రభుత్వ స్థాయిలో పరిష్కారం కోసం కృషి చేస్తానని హామీ ఇచ్చారు.గౌడ సమాజం విద్య, ఉపాధి, వ్యాపారం, రాజకీయాలు, ఆర్థిక రంగాల్లో మరింత బలోపేతం కావాల్సిన అవసరం ఉందన్నారు. రాబోయే తరాలకు మెరుగైన విద్య, యువతకు ఉపాధి అవకాశాలు కల్పించే దిశగా ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకోవాలని కోరారు. గీత కార్మికుల సమస్యలు పరిష్కారమయ్యే వరకు తాను అండగా ఉంటానని చెప్పారు. రాజకీయాలకు అతీతంగా గీత కార్మికులు, గౌడ సమాజం, యువత ఐక్యంగా ఉంటేనే హక్కుల సాధన సాధ్యమవుతుందని పేర్కొన్నారు.కార్యక్రమాన్ని విజయవంతం చేసిన మండలంలోని అన్ని గ్రామాల గౌడన్నలు, గీత కార్మికులు, యువత, గ్రామ కమిటీలు, సంఘాల నాయకులు, కార్యకర్తలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు గౌని



వెంకన్న, రాష్ట్ర ఉపాధ్యక్షులు, కార్యవర్గ సభ్యులు, బన్నీ వెంకట మల్లయ్య, వి. వెంకట నరసయ్య, గౌని సాంబయ్య, చౌగాని సీతారాములు, ఎస్. రమేష్ గౌడ్, ఎస్. వెంకట్ గౌడ్, యమగాని వెంకన్న, గోడం వెంకటేశ్వర్లు, పానుగంటి వీరస్వామి, బుర్ర సుధాకర్, తాళ్లపల్లి నర్సయ్య, బాలబోయిన రాంబాబు, రాష్ట్ర సోషల్ మీడియా కన్వీనర్ రాజేష్‌తో పాటు వివిధ గ్రామాల గౌడ సంఘాల నాయకులు, గీత కార్మికులు, యువజన ప్రతినిధులు, బహుజన సంఘాల నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొని యాత్రకు సంఘీభావం తెలిపారు.

# ముండ్లపాడు పెట్రోల్ బంక్ వద్ద ఎస్ఐ అర్జున్ ప్రత్యేక తనిఖీలు

- హెల్మెట్ తప్పనిసరి.. రోడ్డు భద్రతే లక్ష్యం ఎస్సై అర్జున్.

**పెనుగంచిప్రోలు , ఆగస్టు 3 మన ప్రజావాణి:** ప్రజల ప్రాణాల భద్రతే లక్ష్యంగా ఎస్సై అర్జున్ ఆధ్వర్యంలో ప్రత్యేక వాహన తనిఖీలు నిర్వహించారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని సూచిస్తూ ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పించారు.తనిఖీల సమయంలో హెల్మెట్ లేకుండా ప్రయాణిస్తున్న వాహనదారులను ఆపి, రోడ్డు ప్రమాదాల్లో హెల్మెట్ ప్రాణాలను కాపాడే కీలక రక్షణ సాధనమని వివరించారు. నిబంధనలు ఉల్లంఘించే వారిపై చట్టపరమైన చర్యలు తప్పవని



హెచ్చరించడంతో పాటు, ప్రజల్లో రోడ్డు భద్రతపై చైతన్యం పెంపొందించేందుకు సూచనలు చేశారు.ఈ సందర్భంగా ఎస్సై అర్జున్ మాట్లాడుతూ, "ట్రాఫిక్ నిబంధనలు పాటించడం ప్రతి పౌరుడి బాధ్యత. హెల్మెట్ ధరించడం వల్ల ప్రమాదాల సమయంలో ప్రాణనష్టం గణనీయంగా తగ్గుతుంది. ప్రతి వాహనదారుడు తన భద్రతతో పాటు కుటుంబ సభ్యుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలి" అని పేర్కొన్నారు.

రోడ్డు భద్రత పట్ల ఎస్సై అర్జున్ తీసుకుంటున్న చొరవను స్థానికులు అభినందించారు. ఇలాంటి అవగాహన కార్యక్రమాలు, క్రమం తప్పని తనిఖీలు కొనసాగితే ప్రమాదాలు తగ్గే అవకాశం ఉందని వారు అభిప్రాయపడ్డారు. దీంతో ముండ్లపాడు పరిసర ప్రాంతాల్లో ట్రాఫిక్ నిబంధనల అమలుపై ఎస్సై అర్జున్ చూపుతున్న కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు ఎస్సై అర్జున్ కి గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

# ఏటీఎం వద్ద అమాయకులే టార్గెట్..! అంతర్రాష్ట్ర మోసగాళ్ల ముఠా గుట్టురట్టు

- ఆరుగురు నిందితులు అరెస్ట్ -- 130 ఏటీఎం కార్డులు, స్వైప్ మిషన్లు, నగదు స్వాధీనం -- ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పోలీసుల హెచ్చరిక






**అమీన్‌పూర్, ఆగస్టు 3 (ప్రజావాణి):** ఏటీఎం కేంద్రాల్లో నగదు డ్రా చేసేందుకు వచ్చే అమాయకులు, ముఖ్యంగా వృద్ధులను లక్ష్యంగా చేసుకుని మోసాలకు పాల్పడుతున్న అంతర్రాష్ట్ర ముఠాను అమీన్‌పూర్ పోలీసులు అరెస్ట్ చేశారు. రాజస్థాన్, హర్యానా రాష్ట్రాలకు చెందిన ఆరుగురు నిందితులను అదుపులోకి తీసుకుని వారి వద్ద నుంచి భారీ మొత్తంలో ఏటీఎం కార్డులు, స్వైప్ మిషన్లు, నగదు స్వాధీనం చేసుకున్నారు.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, జూలై 27న కిష్టారెడ్డిపేటలోని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఏటీఎంలో నగదు డ్రా చేసేందుకు వెళ్లిన ఓ వ్యక్తిని ఇద్దరు నిందితులు సహాయం చేస్తామని నమ్మించి అతని ఏటీఎం కార్డును మార్చేశారు. అనంతరం బాధితుడి ఖాతా నుంచి రూ.65,400 నగదు అక్రమంగా డ్రా చేసినట్లు ఫిర్యాదు అందడంతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.దర్యాప్తులో నిందితులు ఏటీఎం కేంద్రాల వద్ద అమాయకులను మాటల్లో పెట్టి వారి పిన్ నంబర్లు తెలుసుకుని, అసలు కార్డుకు బదులుగా మరో కార్డు ఇచ్చి మోసాలకు పాల్పడుతున్నట్లు బయటపడింది. దొంగిలించిన కార్డులతో వివిధ ఏటీఎంల నుంచి నగదు డ్రా చేయడంతో పాటు స్వైప్ మిషన్ల ద్వారా కొనుగోళ్లు చేసినట్లు పోలీసులు వెల్లడించారు.నిందితుల వద్ద నుంచి 130 ఏటీఎం కార్డులు, రెండు భీమ్ యూపీఐ పీఓఎస్ (స్వైప్) మిషన్లు, మూడు ఆటోరిక్షాలు, ఐదు మొబైల్ ఫోన్లు, రూ.27,230 నగదు స్వాధీనం చేసుకున్నారు. మరో ఇద్దరు నిందితులు పరారీలో ఉన్నట్లు పోలీసులు తెలిపారు.ఈ కేసును ఛేదించిన అమీన్‌పూర్ పోలీసు అధికారులు, సిబ్బందిని సైబరాబాద్ పోలీసు కమిషనర్ అభినందించారు. ఏటీఎం కేంద్రాల్లో అపరిచితుల సహాయం తీసుకోవద్దని, పిన్ నంబర్‌ను ఎవరికీ చెప్పవద్దని, అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌కు లేదా డయల్--100కు సమాచారం ఇవ్వాలని ప్రజలకు సూచించారు.

# చంద్రంపేట పాఠశాలలో అత్యంత వైభవంగా బోనాల పండుగ



**ప్రజావాణి వేములవాడ టౌన్ 3 ఆగష్టు 2026:** సిరిసిల్ల అర్బన్ చంద్రంపేట ఉన్నత పాఠశాలలో ఆషాడ మాస బోనాల పండుగను అంగరంగ వైభవంగా సోమవారం రోజున జరుపుకున్నారు. అమ్మవారి వేషధారణలో విద్యార్థినిలు, పోతురాజు వేషధారణలో అబ్బాయిలు ఈ బోనాల పండుగలో పాల్గొన్నారు. ఉపాధ్యాయునిలు, విద్యార్థినిలు బోనం ఎత్తుకొని డప్పు చప్పుల మధ్య పోచమ్మ దేవాలయాన్ని సందర్శించి , సమృద్ధిగా వర్షాలు కురవాలని, చేతినిండా పంటలు పండి ప్రజలందరూ సుభిక్షంగా, ఆయురారోగ్యాలతో ఉండాలని ఘనంగా పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అమ్మవారు చంద్రంపేట పాఠశాల విద్యార్థిని విద్యార్థులు చక్కని విద్యాబుద్ధులు, సత్ప్రవర్తన నేర్చుకుంటారని ,మంచి ఫలితాలను సాధిస్తారని, ప్రజలందరూ సుఖ సంతోషాలతో జీవిస్తారని భవిష్యవాణి పలికారు. ఈ సందర్భంగా విద్యార్థులు అమ్మవారి పాటలకు చేసిన నృత్యాలు విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈ వేడుకలలో స్థానిక కౌన్సిలర్ మొగిలి నాగరాజు,పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కైరి పద్మ, ఏఏపీసీ చైర్ పర్సన్ కంది సుజాత, ఉపాధ్యాయ బృందం కొండికొప్పుల రవి, ముంజ రమ,ఓద్యారం మధుసూదని,అనిల్ కుమార్,మిరియం, త్రివేణి , లత విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# గ్రామాభివృద్ధి, మహిళా సాధికారతపై గుడిపల్లిలో సాధారణ మహిళా గ్రామసభ





**దేవరకొండ,ప్రజావాణి ఆగస్టు 3:** గుడిపల్లి గ్రామపంచాయతీలో సోమవారం సాధారణ మహిళా గ్రామసభను నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ కున్ రెడ్డి రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ, 2026--27 గ్రామపంచాయతీ అభివృద్ధి ప్రణాళిక (జీపీడీపీ) రూపకల్పనపై మహిళల అభిప్రాయాలను స్వీకరించినట్లు తెలిపారు.అదే విధంగా మహిళల హక్కులు, సాధికారత, గ్రామంలో మహిళలు ఎదుర్కొంటున్న సమస్యలు, వాటి పరిష్కార మార్గాలపై అవగాహన కల్పించి విస్తృతంగా చర్చించారు. జీవవైవిధ్య యాజమాన్య కమిటీ ఏర్పాటు అవసరం, పర్యావరణ పరిరక్షణలో గ్రామ ప్రజల భాగస్వామ్యంపై కూడా సమావేశంలో చర్చించారు.ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి విజయ్ రెడ్డి, ఉప సర్పంచ్ అరవపల్లి సీనయ్య, మహిళా సంఘాల సభ్యులు, అంగన్‌వాడీ టీచర్లు, ఫీల్డ్ అసిస్టెంట్లు, ఏఎన్ఎంలు, గ్రామపంచాయతీ పాలకవర్గ సభ్యులు, మహిళలు పాల్గొని గ్రామసభను విజయవంతం చేశారు.

# ఏపీ ఓపెన్ స్కూల్ పై ఉపాధ్యాయులకు అవగాహన



**పెనుమూరు ఆగస్టు 3 ప్రజావాణి :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్యాశాఖ ఆధ్వర్యంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పెనుమూరు నందు, ఏపీ ఓపన్ స్కూల్ 10వ తరగతి మరియు ఇంటర్మీడియట్ విద్యా కార్యక్రమాలపై ఉపాధ్యాయులకు అవగాహన, సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏపీ ఓపెన్ స్కూల్ జిల్లా సమన్వయకర్త అసిస్టెంట్ కమిషనర్ డాక్టర్ వి.జయ ప్రకాష్ నాయుడు పాల్గొని ఉపాధ్యాయులతో మాట్లాడారు. వివిధ కారణాలతో పాఠశాలకు దూరమైన వారు ఓపన్ స్కూల్ ద్వారా తిరిగి విద్యను కొనసాగించి 10వ తరగతి మరియు ఇంటర్మీడియట్ పరీక్షలు రాయ వచ్చని ఆయన తెలిపారు.గ్రామీణ ప్రాంతాల్లో విద్య అవకాశాలు పెంపొందించడం అక్షరాస్యతను అభివృద్ధి చేయడం ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యమని అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి 1 ప్రసాద్ రెడ్డి,2 భాస్కర్ నాయుడు మరియు పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# అమూల్య ల్యాబొరేటరీ సెకండ్ అన్నివర్సరీ ఆఫర్లు.

- ప్రత్యేక ఆరోగ్య ఆఫర్లు,ఇతర టెస్ట్ లపై 25 శాతం తగ్గింపు.
- అమూల్య ల్యాబరేటరీ నిర్వాహకుడు అంకని బాబు




**సిరిసిల్ల,ప్రజావాణి** సిరిసిల్ల పట్టణం లోని కృష్ణ న్యూరో ప్రక్క వీధిలో అమూల్య ల్యాబొరేటరీ రెండో వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని ప్రజలకు ప్రత్యేక ఆరోగ్య ఆఫర్లను ప్రకటించింది. ఈ సందర్భంగా నేటి నుంచి ఆగస్టు 15 వరకు ఉచితంగా షుగర్ పరీక్ష నిర్వహించడంతో పాటు, ఇతర అన్ని ల్యాబ్ పరీక్షలపై 25 శాతం డిస్కౌంట్ అందిస్తున్నట్లు ల్యాబ్ నిర్వాహకుడు అంకని బాబు (DMLT) తెలిపారు. అదేవిధంగా, రూ.5,000 విలువైన సమగ్ర హెల్త్ చెకప్ ప్యాకేజీని ప్రత్యేక ఆఫర్‌లో భాగంగా కేవలం రూ.2,500కే అందిస్తున్నట్లు వెల్లడించారు. ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని పలు హెల్త్ ప్యాకేజీలను కూడా అందుబాటులో ఉంచినట్లు తెలిపారు.ఈ ప్రత్యేక ఆఫర్లు నేటి నుంచి ఆగస్టు 15 వరకు మాత్రమే అందుబాటులో ఉంటాయని, ప్రజలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని అంకని బాబు కోరారు. సంప్రదించవలసిన నెంబర్ 9100258270

# కాంగ్రెస్ నాయకులు మద్దుల గోపాల్ రెడ్డి పరామర్శ



**జగిత్యాల స్టాఫ్ రిపోర్టర్, ఎండపల్లి ఆగస్టు 03 (ప్రజావాణి):** ఎండపల్లి మండలం రాజారాంపల్లి గ్రామానికి చెందిన పోడేటి సతీష్ గౌడ్ తండ్రి తిరుపతి గౌడ్ గత ఆదివారం రోజున పరమపదించడంతో, వారి కుటుంబాన్ని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు, మాజీ సింగిల్ విండో చైర్మన్ మద్దుల గోపాల్ రెడ్డి సోమవారం రోజున నేరుగా పరామర్శించారు. రాజారాంపల్లిలోని సతీష్ గౌడ్ నివాసానికి చేరుకున్న మద్దుల గోపాల్ రెడ్డి, తిరుపతి గౌడ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, తమ సానుభూతిని తెలిపారు. ఈ కష్ట సమయంలో రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ పార్టీ, నాయకులు ఆ కుటుంబానికి అండగా ఉంటారని ధైర్యాన్ని చెప్పారు.ఈ కార్యక్రమంలో ఎండపల్లి మండల సర్పంచుల ఫోరం అధ్యక్షులు, రాజారంపల్లి సర్పంచ్ సంఘ రమేష్ యాదవ్, వివిధ గ్రామాల సర్పంచులు, వార్డు సభ్యులు, స్థానిక ప్రజాప్రతినిధులు, పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీనివాస్ కాలనీ నూతన అధ్యక్షుడిగా తోటకూర చందర్ యాదవ్



**మేడిపల్లి ఆగస్టు 03 (మన ప్రజావాణి) :**బోడుప్పల్ సర్కిల్ పరిధిలోని శ్రీనివాస్ కాలనీ వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షునిగా తోటకూర చందర్ యాదవ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.శ్రీనివాస్ కాలనీ వెల్ఫేర్ సొసైటీ వార్షిక సర్వసభ్య సమావేశం కాలనీ కమ్యూనిటీ హాల్ ప్రాంగణంలో ఆదివారం జరిగింది.ఈ సందర్భంగా కాలనీ వార్షిక సర్వసభ్య సమావేశంలో నూతన కమిటీకి తీర్మానం చేసి ఎన్నికల నిర్వహణకు ముగ్గురితో కమిటీ వేయడం జరిగింది. ప్రొఫెసర్ ఆంజనేయులు, డాక్టర్ బి.రాంచంద్రం, గంగాధర్ ఎన్నికల రిటర్నింగ్ అధికారులు గా నియమించడమైనది.వారు కాలనీ వాసులు అందరి అభిప్రాయాలు తీసుకుని నూతన అధ్యక్షుడిగా తోటకూర చందర్ యాదవ్,ప్రధాన కార్యదర్శి వేమునూరి మురళీధర్ ను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాలనీ సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని చిత్తశుద్ధితో పనిచేస్తానని,రాగద్వేషాలకు అతీతంగా అందర్నీ కలుపుకొని పోయి సమస్యలను పరిష్క రించడంలో కృషి చేస్తానని హామీ ఇచ్చారు.ఈ సమావేశంలో శ్రీనివాస్ కాలనీ వెల్ఫేర్ అసోసి యేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# పెద్దపల్లి ఎలక్ట్రికల్ కాంట్రాక్టర్స్ అసోసియేషన్ నూతన అధ్యక్షుడిగా

- ఏ. కృష్ణారెడ్డి ఏకగ్రీవ ఎన్నిక



**ప్రజావాణి జిల్లా ప్రతినిధి పెద్దపల్లి, ఆగస్టు 3:** పెద్దపల్లి సర్కిల్ ఎలక్ట్రికల్ కాంట్రాక్టర్స్ అసోసియేషన్ నూతన అధ్యక్షుడిగా సీనియర్ ఎలక్ట్రికల్ కాంట్రాక్టర్ ఏ. కృష్ణారెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. సోమవారం జిల్లా కేంద్రంలో నిర్వహించిన ప్రత్యేక సమావేశంలో సంఘం నూతన కార్యవర్గాన్ని సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ ఎన్నికల్లో ఉపాధ్యక్షుడిగా చెప్పాల సమ్మయ్య, ప్రధాన కార్యదర్శిగా ఎం. సుధాకర్, కోశాధికారిగా ఎన్. రాజిరెడ్డి, జాయింట్ సెక్రటరీగా వి. శ్రీనివాస్ గౌడ్ ఎన్నికయ్యారు. కార్యవర్గ సభ్యులుగా రాధయ్య, పిల్లి రాజు, ఎస్. గురువయ్య, గుమ్మడి అంజయ్య, డి. స్రవంతి, ఎం. శంకర్ తదితరులు ఎంపికయ్యారు.ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు ఏ. కృష్ణారెడ్డి మాట్లాడుతూ, ఎలక్ట్రికల్ కాంట్రాక్టర్ల సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ సంఘం అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. తనపై విశ్వాసం ఉంచి బాధ్యతలు అప్పగించిన సభ్యులందరికీ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.అనంతరం నూతనంగా ఎన్నికైన కార్యవర్గ సభ్యులను సంఘం సభ్యులు పూలమాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు.

# రాష్ట్ర స్థాయి మాస్టర్ ట్రైనర్ గా డాక్టర్ షేక్ జాన్ పాషా






**చిలుకూరు ఆగస్టు03 (ప్రజావాణి):**తెలంగాణ ఇంటర్మీడియట్ విద్యాశాఖ నిర్వహిస్తున్న నూతన పాఠ్యపుస్తకాల ఫ్యాకల్టీ డెవలప్మెంట్ ప్రోగ్రామ్ (ఎఫ్‌ఎపీ)లో రాష్ట్ర స్థాయి మాస్టర్ ట్రైనర్ గా చిలుకూరు మండల వాసి డాక్టర్ షేక్ జాన్ పాషా ఎంపికయ్యారు.2026--27 విద్యా సంవత్సరానికి ప్రవేశపెట్టిన ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరం నూతన పాఠ్యపుస్తకాలపై రాష్ట్రవ్యాప్తంగా ఎంపికైన అధ్యాపకులకు హైదరాబాద్ లో మూడు దశల్లో శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో అర్థశాస్త్ర విభాగానికి డాక్టర్ జాన్ పాషాను రాష్ట్ర స్థాయి మాస్టర్ ట్రైనర్ గా ఇంటర్మీడియట్ విద్యా డైరెక్టర్ నియమించారు.రాష్ట్ర స్థాయి గుర్తింపు చిలుకూరు మండల వాసికి అరుదైన గౌరవం.ఈ నియామకం కళాశాలకు, మండలానికి గౌరవాన్ని తీసుకురావడంతో పాటు అధ్యాపక వర్గంలో ఆనందాన్ని నింపింది. గ్రామ ప్రజలు, మిత్రులు, బంధువులు ఆయనకు అభినందనలు తెలిపారు

# బిఆర్ఎస్ దుష్ప్రచారాన్ని నిరసిస్తూ సీఎం, మంత్రుల చిత్రపటాలకు పాలాభిషేకం





**జగిత్యాల స్టాఫ్ రిపోర్టర్, ధర్మారం ఆగస్టు 03(ప్రజావాణి):**కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సోమవారం రోజున ధర్మారం మండలం నందిమేడారం పంప్ హౌస్ వద్ద ఎల్లంపల్లి ప్రాజెక్టు, నియోజకవర్గ అభివృద్ధిపై ప్రతిపక్ష బిఆర్ఎస్ నాయకులు చేస్తున్న అసత్య ప్రచారాన్ని ఖండిస్తూ కాంగ్రెస్ నేతలు నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి ముఖ్యమంత్రి, రాష్ట్ర మంత్రుల చిత్రపటాలకు క్షీరాభిషేకం చేశారు.అనంతరం విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ నాయకులు మాట్లాడారు. నంది పంప్ హౌస్ ద్వారా నంది మేడారం చెరువును నింపుతున్న నీరు ఎల్లంపల్లి ప్రాజెక్టు నుంచే సరఫరా అవుతోందని, కానీ బిఆర్ఎస్ నేతలు ఈ వాస్తవాన్ని విస్మరించి, దాన్ని కాళేశ్వరం నీరుగా చూపిస్తూ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని విమర్శించారు. కాళేశ్వరం పేరుతో ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నం చేస్తున్న బిఆర్ఎస్ నాయకులు కొప్పుల ఈశ్వర్, జీవన్ రెడ్డిలు తమ వ్యాఖ్యలపై ఆత్మపరిశీలన చేసుకోవాలని, వారి విజ్ఞతకే ఈ విషయాన్ని వదిలేస్తున్నామని పేర్కొన్నారు. ఎల్లంపల్లి ప్రాజెక్టు విషయంలో రాష్ట్ర ప్రభుత్వం స్పష్టమైన కార్యాచరణతో ముందుకు సాగుతోందని, నియోజకవర్గ సమగ్ర అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు."రాజకీయ ప్రయోజనాల కోసం తప్పుడు ప్రచారాలు చేయడం మానుకొని, ప్రజా సమస్యలపై ప్రతిపక్షం నిర్మాణాత్మకంగా స్పందించాలని. ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలే కాంగ్రెస్ పనితీరుకు నిదర్శనమని కాంగ్రెస్ పార్టీ నాయకులు చెప్పుకొచ్చారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, వివిధ అనుబంధ సంఘాల ప్రతినిధులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఎన్ఎస్పి కాలువ కట్ట పిచ్చి మొక్కలు పండ్ల మొక్కలు తొలగింపు..?

- జెసిబి తో చేయించాల్సిన పనులు డోజర్ తో చేశారా..?
- కాలువ కట్టలపై ఆక్రమణల తొలగింపు పంచాయతీ వంతు అయిపోయిందా..?
- ఆక్రమణలపై చర్యలు తీసుకుంటున్నాం
- మొదట వివాదం లేని వాటిని తొలగిస్తున్నాం ఆ తర్వాత క్షేత్రస్థాయిలో వెళ్తాం
- ఎన్ ఎస్ పి ఏ ఈ మదీనా



**నేలకొండపల్లి ప్రతినిధి మన ప్రజావాణి ఆగస్టు 3 సోమవారం.**ఖమ్మం జిల్లా నేలకొండపల్లి మండల కేంద్రం లోని బీసీ కాలనీ 14వ వార్డు ఎన్ఎస్పి కాలువ ఆక్రమణల వ్యవహారంపై మన ప్రజావాణి సమగ్ర వార్తా కథనాలకు అధికారులు దిద్దుబాటు చర్యలకు దిగినట్లు సమాచారం. కాగా కాలువ కట్టపై ఉన్న ఆక్రమణలు తొలగింపులో కొంత హై డ్రామ నెలకొన్నట్లు తెలిసింది. ప్రధానంగా మన ప్రజావాణి తెలుగు దినపత్రిక అందించిన సమగ్ర వార్తా కథనాలకు స్పందించిన కాలనీవాసులు కొందరు ఇటీవల జిల్లా అదనపు కలెక్టర్ డాక్టర్ శ్రీజ కు ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు. ఈ మేరకు స్పందించిన పంచాయతీ అధికారులు జెసిబి తో తొలగించాల్సిన ఆక్రమణలు ఫిర్యాదులు చేసిన వ్యక్తుల ఇంట్లో నుండి మొదలుపెట్టినట్లు ఆరోపణలు విమర్శలు వినిపిస్తున్నాయి. జెసిబి తో చేపించాల్సిన పనులను పంచాయతీ అధికారులు డోజర్ తో మమా అనిపిచ్చారని స్థానిక కాలనీవాసులు ఆరోపిస్తున్నారు. ఈ విషయంపై నేలకొండపల్లి ఎన్ఎస్పి ఏఈ మదీన ప్రజావాణి ప్రతినిధితో వివరణ ఇస్తూ మొదట సామరస్యంగా సహకరించే వ్యక్తుల ఆక్రమణలు చెట్లు తొలగించినట్లు ఆ తర్వాత జటిలంగా ఉన్న ఆక్రమణలు క్షేత్రస్థాయిలో పరిశీలించి చర్యలు తీసుకునేందుకు సిబ్బందిని ఆదేశించినట్లు ఆ మేరకు ఆక్రమణల వివరాలు సేకరించినట్లు త్వరలో క్షేత్రస్థాయిలో పరిశీలించి ఆక్రమణలు పూర్తిగా తొలగిస్తామంటూ అన్నారు. కాగా అరటి మామిడి లాంటి చెట్లను కూడా తొలగించి మిగతా వాటిని తొలగించకపోవడం పట్ల పలు విమర్శలు ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇప్పటికైనా సంబంధిత అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి చెత్తాచెదారం పెంట దిబ్బలు ఇతర అసౌకర్యం లేకుండా తొలగించాలని భవిష్యత్తులో సీసీ రోడ్డు నిర్మాణం చేస్తే ఉపయోగంగా ఉంటుందని కాలనీవాసులు కోరుతున్నారు.


మన ప్రజావాణి వార్త కథనానికి స్పందన...!

- స్పందించిన నేలకొండపల్లి పంచాయతీ అధికారులు...
- డోజర్ తో దిబ్బలు పిచ్చి మొక్కలు తొలగింపు...?
- ఆక్రమణలకు గురైన కన్నెత్తి చూడని ఎన్ఎస్పి ఆర్డబ్ల్యూఎస్ అధికారులు...?
- ప్రజావాణి గ్రీవెన్స్ లో కలెక్టర్కు ఫిర్యాదు
- సమగ్ర చర్యలు తీసుకోవాలని కోరుతున్న బీసీ కాలనీ వాసులు

బీసీ కాలనీ సమస్యను జటిలం చేస్తున్నారా..?

పెంట కుప్పలు... మంచినీటి బోరు మధ్యలో ఇప్పుడు స్మశాన వాటిక

# విశ్వబ్రాహ్మణ ఎస్ ఎస్ సి ఇంటర్ విద్యార్థినీ విద్యార్థులకు ప్రతిభ పురస్కారాలు

- పాల్గొన్న మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ దిలీప్





**జమ్మికుంట ఆగస్టు 03 (ప్రజావాణి):**జమ్మికుంట పట్టణ పరిధిలోని స్థానిక వినాయక గార్డెన్స్ లో విశ్వబ్రాహ్మణ అఫీషియల్స్ అండ్ ప్రొఫెషనల్ అసోసియేషన్ వోపా హుజురాబాద్ నియోజకవర్గం సభ అధ్యక్షులు కట్ట నాగభూషణా చారి ఆధ్వర్యంలో విశ్వబ్రాహ్మణ ఎస్ ఎస్ సి ఇంటర్ ద్యార్థినీ విద్యార్థులకు ఇంటర్మీడియట్ ఏడుగురు పదోతరగతి 17 మంది ప్రతిభ పురస్కారాలు పొందారు కార్యక్రమంలో పాల్గొని పురస్కారాలు అందించిన అనంతరం రాష్ట్ర వోపాకన్వీనర్ వేములవాడ ద్రోణాచారి,కో కన్వీనర్ కట్ట విష్ణువర్ధన్ తెలంగాణ రాష్ట్ర విశ్వ బ్రాహ్మణ ప్రాథమిక సహకార సంఘాల అభివృద్ధి రాష్ట్ర కోశాధికారి కాసుల కిరణ్ కుమార్ జిల్లా అధ్యక్షులు గద్దె సత్యనారాయణ మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ దిలీప్ 28వ వార్డు కౌన్సిలర్ ఒగ్గు రమేష్ 8వ వార్డు కౌన్సిలర్ సురేష్ ఉపాధ్యక్షులు వాక్యాత మామిడోజు సదానంద చారి మాట్లాడుతూ వోపా విశ్వబ్రాహ్మణ విద్యార్థిని విద్యార్థులకు గుర్తించి పురస్కారాలు అందించడం మంచి శుభ సూచకం ఇలా చిన్న కుటుంబాల నుండి ఆణిముత్యాలను వెలికి తీసి ఉన్నత చదువులు చదివేలా ప్రోత్సహించి వారు వచ్చే తరానికి దిక్సూచిగా నిలిచేందుకు ప్రోత్సహించి ముందుకు సాగేలా చేయడం ఆనందించదగ్గ విషయం తల్లిదండ్రులు కూడా పిల్లల చదువులు గుర్తించి ఉన్నత చదువులు చదువుకునేలా ప్రోత్సహించగలరని తెలిపారు ఈ కార్యక్రమంలో అధ్యక్షులు డాక్టర్ విజయగిరి తులసి దాస్ ఉపాధ్యక్షులు తాటికొండ భద్రాచారికోశాధికారి రంగు ప్రశాంత్ జూపాక శ్రీనివాస్ ఉమ్మడి సురాచారి కటు కోజ్వల సదానందంశ్రీరామోజు మహేంద్ర చారితదితరులు పాల్గొన్నారు.

# బిజెపి పార్టీ ఆధ్వర్యంలో సిఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దగ్ధం

- విద్యార్థులకు స్కాలర్షిప్ ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ
- బిజెపి పట్టణ అధ్యక్షులు కొలకాని రాజు యువ మోర్చ అధ్యక్షులు తుర్పాటి శంకర్ ఆధ్వర్యంలో





**జమ్మికుంట ఆగస్టు 03 (ప్రజావాణి)**జమ్మికుంట బిజెపి పార్టీ యువ మోర్చ ఆధ్వర్యంలోఫీజుల బకాయి బిజెపి లడాయి కార్యక్రమాన్ని బిజెపి పట్టణ అధ్యక్షులు కొలకాని రాజు యువ మోర్చ అధ్యక్షులు తుర్పాటి శంకర్ ఆధ్వర్యంలో నిర్వహించగా యువ మోర్చ జిల్లా అధ్యక్షులు సంగ నరేష్ రాష్ట్ర ఉపాధ్యక్షులు నరెడ్ల ప్రవీణ్.రెడ్డిపాల్గొన్నారుఈసందర్భంగా వారు మాట్లాడుతూ జమ్మికుంట ప్రభుత్వ ప్రైవేటు కళాశాలల్లో విద్యార్థులతో స్కాలర్షిప్ ఫీజు రీయింబర్స్మెంట్ ప్రభుత్వం విడుదల చేయక చాలా మంది విద్యార్థులు విద్యకు దూరం అవుతున్నారని పెండింగ్ ఉన్న 15 వేల కోట్ల రూపాయల స్కాలర్షిప్ నిధులను విడుదల చేయాలని డిమాండ్ చేశారుఇంజనీరింగ్ విద్యార్థులను ఇడియట్ అంటూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అనడం సిగ్గు చేటు అని వెంటనే విద్యార్థులకు సిఎం క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేస్తూ జమ్మికుంట గాంధీ చౌరస్తాలో రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దగ్ధం చేశారుఈకార్యక్రమంలో ఆకుల రాజేందర్ శీలం శ్రీనివాస్ కైలాసకోటి గణేష్ రాచపల్లి ప్రశాంత్అడువాల శ్రీధర్ శ్రీవర్ధి ప్రవీణ్ గట్టు సాయిరాం ప్రణీత్ పసునూటి శివ పనికారి రమేష్ పొడేటి అనిల్ సిరియాల విజయ్ కొలకాని అరవింద్ చందా సంతోష్ తదితరులు పాల్గొన్నారు

# రోడ్డు భద్రతకు ప్రాధాన్యం.. ఎన్‌హెచ్-65పై జాయింట్ సీపీ ఆకస్మిక తనిఖీ

- నీటి నిల్వలు తొలగించి, ఫ్లైఓవర్ పనులు వేగవంతం చేయాలని అధికారులకు ఆదేశం






**పటాన్‌చెరు, ఆగస్టు 3 (ప్రజావాణి):** సైబరాబాద్ ట్రాఫిక్ జాయింట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ సున్‌ప్రీత్ సింగ్, ఐపీఎస్ సోమవారం పటాన్‌చెరు ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలోని జాతీయ రహదారి-65పై విస్తృతంగా తనిఖీలు నిర్వహించారు. ముఖ్య కూడళ్లు, ట్రాఫిక్ పాయింట్లు, ముత్తంగి పిస్తా హౌస్ సమీపంలోని నీటి నిల్వ ప్రాంతంతో పాటు ఇస్నాపూర్ నుంచి రుద్రారం వరకు కొనసాగుతున్న రోడ్డు విస్తరణ, ఫ్లైఓవర్ నిర్మాణ పనులను పరిశీలించారు.పరిశీలన సందర్భంగా ట్రాఫిక్ నిర్వహణ, రహదారి భద్రతా చర్యలపై అధికారులతో సమీక్ష నిర్వహించిన ఆయన, నీటి నిల్వలను వెంటనే తొలగించి వాహనాల రాకపోకలకు ఆటంకం కలగకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. అలాగే ఎన్‌హెచ్-65 రోడ్డు విస్తరణ, ఫ్లైఓవర్ నిర్మాణ పనులను వేగవంతం చేసి ప్రజలకు త్వరగా అందుబాటులోకి తీసుకురావాలని సంబంధిత అధికారులకు, నిర్మాణ సంస్థ ప్రతినిధులకు ఆదేశించారు.అనంతరం పటాన్‌చెరు ట్రాఫిక్ పోలీస్ స్టేషన్‌ను సందర్శించి సిబ్బంది పనితీరు, ట్రాఫిక్ అమలు చర్యలు, రోడ్డు ప్రమాదాల కేసులపై సమీక్షించారు. ట్రాఫిక్ నిబంధనల అమలును మరింత కట్టుదిట్టం చేయడంతో పాటు డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలను పెంచాలని, రికార్డులను సక్రమంగా నిర్వహిస్తూ ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని సూచించారు.ఈ పర్యటనలో సైబరాబాద్ ట్రాఫిక్-2 డీసీపీ శేషాద్రిని రెడ్డి, మియాపూర్ ట్రాఫిక్ ఏసీపీ ఆది మూర్తి, పటాన్‌చెరు ట్రాఫిక్ ఎస్‌హెచ్‌వో శ్యామ్‌సుందర్ రెడ్డి, రిజర్వ్ ఇన్‌స్పెక్టర్ నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఆల్ఫోర్స్ జీనియస్ పాఠశాలలో ఘనంగా బోనాల జాతర వేడుకలు

- పాల్గొన్న ఆల్ఫోర్స్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ వి. నరేందర్ రెడ్డి





**జమ్మికుంట ఆగస్టు 03 (ప్రజావాణి)** ఆల్ఫోర్స్ జీనియస్ పాఠశాలలో సోమవారం రోజున తెలంగాణ రాష్ట్ర ఆధ్యాత్మిక, సాంస్కృతిక వైభవానికి ప్రతీకగా నిలిచే బోనాల మహోత్సవాలు అత్యంత వైభవంగా జరుపుకున్నారని ఆల్ఫోర్స్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ వి నరేందర్ రెడ్డి తెలిపారుఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి బోనం సమర్పించారుఅమ్మవారి ఆశీస్సులతో రాష్ట్ర ప్రజలందరూ ఆయురారోగ్యాలు సుఖశాంతులు సిరిసంపదలు విద్యా ప్రగతివ్యవసాయాభివృద్ధి దేశాభివృద్ధితో ముందుకు సాగాలని ఆయన ఆకాంక్షించారు. తెలంగాణ ప్రజల ఆరాధ్య దైవమైన మహంకాళి అమ్మవారి బోనాల పండుగ మన సంస్కృతిసంప్రదాయాలకు ప్రతీకగా నిలుస్తుందని పేర్కొన్నారు బోనాల పండుగ కేవలం ఒక ఆధ్యాత్మిక ఉత్సవం మాత్రమే కాకుండా తెలంగాణ సంస్కృతి ఐక్యతభక్తి సామాజిక సమైక్యతను చాటిచెప్పే మహోత్సవమని అన్నారు ఇటువంటి సంప్రదాయ పండుగలను భావితరాలకు పరిచయం చేయడం ప్రతి ఒక్కరి బాధ్యత అని యువత తమ సంస్కృతిని గౌరవించి పరిరక్షించాలని పిలుపునిచ్చారుఅమ్మవారి అనుగ్రహంతో విద్యార్థులు విద్యలో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ప్రతి కుటుంబంలో ఆనందం ఐశ్వర్యం వెల్లి విరియాలని ప్రార్థించారు. తదనంతరం గత నెలలో నిర్వహించినటువంటి హౌస్ ఎలక్షన్స్ లో గెలుపొంది నటువంటి కెప్టెన్ వైస్ కెప్టెన్ లను సన్మానించారు అలాగే ఎఫ్ ఏ-1 పరీక్షలో అత్యధిక మార్కులు సాధించిన వారినీఘనంగా సత్కరించారుతదనంతరం జరిగినటువంటి సాంస్కృతి కార్యక్రమాలలో విద్యార్థులు పోతరాజులు వేషా ధారణలో అందరిని అలరించారుఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ వైస్ ప్రిన్సిపల్ ఉపాధ్యాయులు విద్యార్థులుతల్లిదండ్రులు పాల్గొన్నారు

# తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య యువజన సంఘం రాష్ట్ర కార్యదర్శిగా ఎన్నికైన నీల రవీందర్‌కు ఘన సన్మానం



**షాద్‌నగర్ ప్రజావాణి ఆగస్ట్ 03:** తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య యువజన సంఘం రాష్ట్ర కార్యదర్శిగా ఎన్నికైన నీల రవీందర్‌కు రంగారెడ్డి జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షుడు గందె సురేష్ ఆధ్వర్యంలో ఘన సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నీల రవీందర్‌ను శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్ర స్థాయిలో కీలక బాధ్యతలు చేపట్టిన ఆయన ఆర్యవైశ్య యువతను సంఘటితం చేస్తూ, వారి సంక్షేమం, సామాజిక అభివృద్ధికి మరింత కృషి చేయాలని ఆకాంక్షించారు. రాష్ట్ర కార్యదర్శిగా తనపై ఉంచిన నమ్మకానికి కృతజ్ఞతలు తెలిపిన నీల రవీందర్, ఆర్యవైశ్య యువజన సంఘాన్ని మరింత బలోపేతం చేయడంతో పాటు యువత అభ్యున్నతి కోసం నిరంతరం పనిచేస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఫరూఖ్‌నగర్ మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు ఎల్కుర్తి నారాయణ, మాజీ అధ్యక్షుడు అనుమారి మురళీధర్, అవోపా రాష్ట్ర నాయకుడు పెండ్యాల జగదీశ్వర్, గుడిపాటి విజయ్ కుమార్, జవాడ యశ్వంత్ రాజ్, గడ్డ ఆంజనేయులు, వేముల ఆనంద్ బాబు, పెనుగొండ అశోక్ తదితరులు పాల్గొని నీల రవీందర్‌కు అభినందనలు తెలియజేశారు.

# తల్లిపాలు.. పసిపాపకు శ్రీరామరక్ష!



**చెన్నారావుపేట జూలై 03 ప్రజావాణి** మండల పరిధిలోని కోనాపురం అంగన్వాడీ కేంద్రంలో సోమవారం 'ప్రపంచ తల్లిపాల వారోత్సవాలు' ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఐసీడీఎస్ సూపర్‌వైజర్ రాధ మాట్లాడుతూ.. పుట్టిన గంటలోనే ఇచ్చే ముర్రుపాలు బిడ్డకు మొదటి టీకాగా పనిచేసి అపారమైన వ్యాధి నిరోధక శక్తిని అందిస్తాయని తెలిపారు. మొదటి ఆరు నెలలు కేవలం తల్లిపాలు మాత్రమే పట్టాలని, దీనివల్ల బిడ్డకు ఇన్ఫెక్షన్లు దూరమవ్వడమే కాకుండా తల్లులకు రొమ్ము, గర్భాశయ క్యాన్సర్లు వచ్చే ప్రమాదం తగ్గుతుందని వివరించారు. అనంతరం పోషకాహారంపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎం శ్రీనివాస్, అంగన్వాడీ టీచర్లు శిరీష, రమాదేవి, పూర్ణ, కుంద, వైద్యసిబ్బంది దయాకుమారి, శ్వేత, ఆశా కార్యకర్తలు, గర్భిణులు, బాలింతలు తదితరులు పాల్గొన్నారు.

# పెద్ది సుదర్శన్ రెడ్డి నివాసంలో మాజీ ఎంపీ గరికపాటి పరామర్శ

- మాజీ ఎమ్మెల్యే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు



**నల్లబెల్లి, ఆగస్టు 3 ప్రజావాణి :** ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన నర్సంపేట మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి కుటుంబ సభ్యులను మాజీ రాజ్యసభ సభ్యులు, బీజేపీ జాతీయ కౌన్సిల్ సభ్యులు గరికపాటి మోహన్ రావు సోమవారం నల్లబెల్లిలోని వారి నివాసంలో కలిసారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, తీవ్ర సానుభూతి తెలిపారు. ఈ సందర్భంగా పెద్ది సుదర్శన్ రెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళు లర్పించిన గరికపాటి మోహన్ రావు మాట్లాడారు. పెద్ది సుదర్శన్ రెడ్డి మరణం నర్సంపేట నియోజకవర్గానికే కాకుండా, ఉమ్మడి వరంగల్ జిల్లా రాజకీయాలకు తీరని లోటని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజలతో నిరంతరం మమేకమై, ప్రజా సమస్యల పరిష్కారానికి అంకితభావంతో పనిచేసిన నాయకుడిగా ఆయన ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోతారని పేర్కొన్నారు. రాజకీయాలు వేర్వేరు అయినప్పటికీ, ప్రజాసేవే ప్రతి నాయకుడి ప్రధాన ధ్యేయం. పెద్ది సుదర్శన్ రెడ్డి ప్రజల విశ్వాసాన్ని సంపాదించిన ప్రజా నాయకుడిగా ప్రత్యేక గుర్తింపు పొందారు. ఆయన అందించిన సేవలు భావితరాలకు స్ఫూర్తిదాయకం .అనంతరం కుటుంబ సభ్యులను ఓదార్చిన గరికపాటి, ఈ భరించలేని విషాదాన్ని తట్టుకునే మనోధైర్యాన్ని ఆ భగవంతుడు వారికి ప్రసాదించాలని, సుదర్శన్ రెడ్డి గారి ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర నాయకులు ఎర్రబెల్లి ప్రదీప్ రావు, జిల్లా ప్రధాన కార్యదర్శి గోగుల రాణా ప్రతాపరెడ్డి, ఎన్ఎస్ఆర్ అధినేత సంపత్ రావు, నియోజకవర్గ నాయకులు పుల్లారావు, మండల పార్టీ అధ్యక్షుడు తడుక వినయ్ గౌడ్ తో పాటు పలువురు మండల పార్టీ నాయకులు పాల్గొని పెద్ది సుదర్శన్ రెడ్డి చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి నివాళులర్పించారు.

# మీ నాయకత్వాన్ని వీడలేం..పెద్దికి డప్పు కళాకారుల కన్నీటి నివాళి



**చెన్నారావుపేట జూలై 03 ప్రజావాణి** :తెలంగాణ ఉద్యమకారుడు పెద్ది సుదర్శన్ రెడ్డి మరణ వార్త చెన్నారావుపేట మండలంలో తీవ్ర విషాదాన్ని నింపింది. నియోజకవర్గానికి ఆయన అందించిన సేవలను స్మరిస్తూ పాపయ్యపేట డప్పు కళాబృందం సోమవారం నర్సంపేట అమరవీరుల స్తూపం వద్ద ఆయన చిత్రపటానికి పాలాభిషేకం చేసి అశ్రునయనాలతో నివాళులర్పించింది.'మీ నాయకత్వాన్ని మేము వీడలేము' అంటూ డప్పు కళాకారులు కన్నీటి పర్యంతమయ్యారు. ఈ కార్యక్రమంలో కళాకారులు పెరుక బాబు, అశోక్, వంశీ, అనిల్, కన్నం సత్య, అక్కేల్లి చోటు, దామెర ప్రభు, గణేష్, శ్రీను, సదయ్య, ప్రకాష్, జన్ను రమేష్, తదితరులు పాల్గొన్నారు.ం

# విద్యుత్ మరమ్మతుల సమయంలో ఘోర ప్రమాదం.. బాధితుడికి చేయి, కాలు తొలగింపు

- పొనుగోడులో ఆందోళన.. బాధిత కుటుంబానికి రూ.10.50 లక్షల పరిహారం ఇవ్వాలని పెద్దల సమక్షంలో నిర్ణయం






**ప్రజావాణి గరిడేపల్లి మండల రిపోర్టర్ 3 ఆగస్టు 2026** సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండల పరిధిలోని పొనుగోడు గ్రామంలో విద్యుత్ మరమ్మతుల సమయంలో జరిగిన ప్రమాదం ఓ ప్రైవేటు వ్యక్తి జీవితాన్ని తీవ్రంగా ప్రభావితం చేసింది. బాధిత కుటుంబ సభ్యుల ఆరోపణల ప్రకారం, విద్యుత్ లైన్‌కు సంబంధించిన పనుల్లో ఎల్‌సీ (లైన్ క్లియర్) తీసుకోకుండానే పనులు చేపట్టారని తెలిపారు. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం, లైన్‌మెన్ కారింగుల అంజయ్యతో కలిసి నేరేడుచర్ల మండలంలోని దర్శించర్ల గ్రామానికి చెందిన కాంట్రాక్టర్ నాగిరెడ్డి వద్ద పనులు నిర్వహిస్తున్న సమయంలో, పని పూర్తయిన అనంతరం ఒక విద్యుత్ స్తంభం ఎక్కాలని పంగా సురేష్ ను ప్రైవేటు వ్యక్తిని పంపించారని ఆరోపించారు. ఆ సమయంలో లైన్‌కు విద్యుత్ సరఫరా కొనసాగుతుండటంతో అతడు తీవ్ర విద్యుత్ షాక్‌కు గురయ్యాడని పేర్కొన్నారు. తీవ్ర గాయాలపాలైన బాధితుడిని చికిత్స నిమిత్తం హైదరాబాద్‌లోని గాంధీ ఆసుపత్రికి తరలించగా, ప్రాణాలను కాపాడేందుకు వైద్యులు ఒక చేయి, ఒక కాలును తొలగించాల్సి వచ్చిందని కుటుంబ సభ్యులు ఆవేదన వ్యక్తం చేశారు. లైన్‌మెన్ నిర్లక్ష్యం కారణంగానే ఈ ప్రమాదం జరిగిందని ఆరోపిస్తూ బాధిత కుటుంబ సభ్యులు గరిడేపల్లి విద్యుత్ సబ్‌స్టేషన్ ఎదుట ఆందోళన నిర్వహించారు. ఘటనపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని, బాధిత కుటుంబానికి తగిన న్యాయం చేయాలని వారు డిమాండ్ చేశారు. ఆందోళన అనంతరం విద్యుత్ శాఖ డీఈల ఆధ్వర్యంలో, స్థానిక పెద్దల సమక్షంలో చర్చలు జరిగాయి. ఈ సందర్భంగా విద్యుత్ శాఖ తరఫున రూ.8 లక్షలు, కాంట్రాక్టర్ నాగిరెడ్డి తరఫున రూ.2.50 లక్షలు కలిపి మొత్తం రూ.10.50 లక్షలు బాధితుడికి అందజేయాలని పెద్దల సమక్షంలో అంగీకారం కుదిరినట్లు సమాచారం. అయితే, ప్రమాదానికి సంబంధించిన నిర్లక్ష్యంపై అధికారిక విచారణ చేపట్టి బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని బాధిత కుటుంబ సభ్యులు మరోసారి కోరారు.

# పుట్టిన బిడ్డకు తల్లిపాలే శ్రేయస్కరం





**రాయికల్; ఆగస్టు03( ప్రజావాణి)** :పుట్టిన బిడ్డకు ఆరు నెలల వరకు తల్లిపాలే శ్రేయస్కరమని అంగన్వాడీ సూపర్వైజర్ అనూహ్య అన్నారు. సోమవారం రాయికల్ మండలం జగన్నాథ్‌పూర్, మూటపల్లి గ్రామాల్లో తల్లిపాల వారోత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఆగస్టు 1 నుండి 7 వరకు ఈ వారోత్సవాలు జరుగుతాయని ఆమె తెలిపారు. ఈ సందర్భంగా ముర్రుపాల ప్రాముఖ్యత, గర్భిణీలు,బాలింతలు పాటించాల్సిన శుభ్రత, తీసుకోవాల్సిన ఆహారం, చేయాల్సిన వ్యాయామాలపై అవగాహన కల్పించారు. అంగన్వాడీ కేంద్రాల్లో అందించే భోజనంలోని పోషక విలువల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో జగన్నాథ్‌పూర్,మూటపెల్లి సర్పంచులు పరాచ శంకర్,సంగెం కీర్తన రమేష్,పంచాయతీ కార్యదర్శులు,మౌనిక, దివ్య జ్యోతి,అంగన్వాడీ టీచర్లు,గర్భిణీలు,బాలింతలు,చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాల్లో విస్తృతంగా వాహనాల తనిఖీలు 20 ద్విచక్ర వాహనాలకు చలాన్లు

- అక్రమ ఇసుక నిల్వలపై చట్టపరమైన చర్యలు
- కమ్యూనిటీ కాంటాక్ట్ కార్యక్రమంలో విస్తృత తనిఖీలు
- ఏసీపీ హుజురాబాద్ మాధవి ఆధ్వర్యంలో పట్టణ ఇన్‌స్పెక్టర్ రామకృష్ణ హుజురాబాద్ సబ్‌డివిజన్ పోలీసు సిబ్బంది







**జమ్మికుంట ఆగస్టు03( ప్రజావాణి)** జమ్మికుంట మండలంలోని గ్రామాల్లోఏసీపీ హుజురాబాద్ మాధవి ఆధ్వర్యంలో పట్టణ ఇన్‌స్పెక్టర్ రామకృష్ణ హుజురాబాద్ సబ్‌డివిజన్ పోలీసు సిబ్బందితో కలిసి సోమవారం విలాసాగర్ వావిలాల గంగ్రపల్లి గ్రామాల్లో కమ్యూనిటీ కాంటాక్ట్ కార్యక్రమం నిర్వహించారుఈ కార్యక్రమంలో భాగంగా గ్రామాల్లో విస్తృతంగా వాహనాల తనిఖీలు చేపట్టగా సరైన పత్రాలు లేని 20 ద్విచక్ర వాహనాలను గుర్తించి వాటి యజమానులపై మోటారు వాహనాల చట్టం ప్రకారం చలాన్లు విధించారుఅదేవిధంగా విలాసాగర్ వావిలాల గ్రామాల్లో అక్రమంగా నిల్వ చేసిన ఇసుకను పోలీసులుగుర్తించారు సంబంధిత వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకునే ప్రక్రియ కొనసాగుతోందని అధికారులు తెలిపారుప్రజలు వాహనాలను నడిపేటప్పుడు తప్పనిసరిగా అన్ని చెల్లుబాటు అయ్యే పత్రాలను వెంట ఉంచుకోవాలని అలాగే అక్రమ ఇసుక తవ్వకం రవాణానిల్వ వంటి చట్టవిరుద్ధ కార్యకలాపాలకు దూరంగా ఉండాలని పోలీసులు సూచించారు. ప్రజల సహకారంతో శాంతిభద్రతల పరిరక్షణతో పాటు అక్రమ కార్యకలాపాల నియంత్రణకు కట్టుబడి ఉన్నట్లు అధికారులు తెలిపారు

# జిల్లా పోలీసు కార్యాలయంలో ప్రజావాణి నిర్వహణ-ప్రజల నుంచి ఫిర్యాదులు స్వీకరించిన

- జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా, ఐపీఎస్



**ప్రజా వాణి,వికారాబాద్ జిల్లా,ఆగస్టు 03:** వికారాబాద్ జిల్లా పోలీసు కార్యాలయంలో ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా,ఐ పి ఎస్ ప్రజల నుంచి ఫిర్యాదులు స్వీకరించారు. ఈ సందర్భంగా వివిధ సమస్యలతో వచ్చిన బాధితులను ఎస్పీ స్వయంగా కలిసి వారి సమస్యలను శ్రద్ధగా ఆలకించారు. అందిన ప్రతి ఫిర్యాదును క్షుణ్ణంగా పరిశీలించి,సంబంధిత పోలీసు అధికారులతో వివరాలు తెలుసుకుని,చట్టపరమైన నిబంధనల మేరకు నిష్పక్షపాతంగా విచారణ చేపట్టి,బాధితులకు సత్వర న్యాయం జరిగేలా అవసరమైన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా,ఐ పి ఎస్ మాట్లాడుతూ,ప్రజల సమస్యల పరిష్కారానికి పోలీసు శాఖ ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందని, ప్రతి ఫిర్యాదును అత్యంత ప్రాధాన్యతతో పరిశీలించి చట్టబద్ధమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం నిర్భయంగా పోలీసు శాఖను ఆశ్రయించాలని,జిల్లా పోలీసు అధికారులు.ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవలందిస్తారని పేర్కొన్నారు. ప్రజావాణి కార్యక్రమం ద్వారా ప్రజలకు త్వరితగతిన న్యాయం అందించడమే పోలీసు శాఖ ప్రధాన లక్ష్యమని ఎస్పీ తెలిపారు.

Printed, Published and Owned by RAYINIPATLA KUMARASWAMY, Printed at RAMANI WEB OFFSET PRINTERS, Auto Nagar, Bommakal, Karimnagar, Editor : RAYINIPATLA KUMARASWAMY, MANAPRAJAVAANI BROAD CASTING AND PUBLICATIONS, Ankireddypally, Thanggellapally, Rajanna Sircilla, TELANGANA-505405. RNI NO:TGTEL/25/A5443 Contact No : 9440032006. MAIL ID : Kumaraswamyrayinipatla@gmail.com

# దొడ్డా దశరథ కు ఘన నివాళి



చిలుకూరు ఆగస్టు03 (ప్రజావాణి) చిలుకూరు మండల కేంద్రానికి చెందిన రైతు నాయకుడు దొడ్డ దశరథకు తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం సూర్యాపేట జిల్లా ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయ నాయుడు ఘన నివాళు లర్పించారు.సోమవారం నాడు దశరథ సంతాప సమావేశంలో పాల్గొని ఆయన చిత్రపటానికి పూలమాల వేసిన అనంతరం మాట్లాడుతూ..... చిలుకూరు మండలంలో జరిగిన అన్ని రైతు ఉద్యమాల్లో దశరథ పాల్గొనడంతో పాటు తన సతీమణి ని మహిళా సమాఖ్య ఉద్యమాల్లో భాగస్వామురాలును చేయడం అభినందించాల్సిన విషయమని, నమ్మిన సిద్ధాంతం కోసం చివరి శ్వాస వరకు ఎర్రజెండ భుజాన వేసుకొని రైతులు వ్యవసాయ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలపై రాజీలేని పోరాటం కొనసాగించాడని ముఖ్యంగా రైతు పండించిన పంటకు గిట్టుబాటు ధర కావాలని, ఇటీవల కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చేందుకు ప్రయత్నించిన నల్ల చట్టాలు ఉపసంహరించుకునేంతవరకు విశ్రమించలేదని అలాగే గ్రామీణ ఉపాధి కూలీలకు రెండు వందల రోజులు పని కావాలని రోజుకు కనీసం 700 రూపాయల వేతనం కావాలని వారి పక్షాన నిలిచి ఉద్యమించాడని ఆయన గుర్తు చేశారు.ప్రజల పక్షాన నిలబడి వారు ఎదుర్కొంటున్న సమస్యల పట్ల చిత్తశుద్ధితో నిలబడితే వారు శాశ్వతంగా ప్రజల హృదయాల్లో నిలిచి ఉంటారని దశరథ ఆశయ సాధన కోసం ప్రతి ఒక్క సిపిఐ పార్టీ సభ్యుడు ప్రజాసంఘాల బాధ్యులు కృషి చేయాలని అదే ఆయనకిచ్చే ఘన నివాళి అని అన్నారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం సూర్యాపేట జిల్లా అధ్యక్షుడు దొడ్డ వెంకటయ్య, సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యుడు అమరారపు పున్నయ్య, నన్నే సాహెబ్,బెజవాడ శ్రీనివాస్ ఏఐవైఎఫ్ జిల్లా కమిటీ సభ్యుడు పరికె భరత్ ఉన్నారు

# నేత్రదాత కిరణ్ కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత



రామగిరి, మన సమగ్ర ప్రజావాణి ఆగస్టు 03:నేత్రదాతగా సమాజానికి స్ఫూర్తిగా నిలిచిన దివంగత మైలగాని కిరణ్ కుటుంబానికి రూ.60,000 ఆర్థిక సహాయాన్ని ఈసంపెల్లి కుమార్ మరియు వారి మిత్ర బృందం అందజేశారు. మిత్రుల సహకారంతో సేకరించిన ఈ మొత్తాన్ని బాధిత కుటుంబం పేరుపై పోస్ట్ ఆఫీస్ ఖాతాలో జమ చేసి,పాస్‌బుక్‌ను కిరణ్ భార్య అనూష,అన్న కిషోర్‌తో పాటు కుటుంబ సభ్యులకు అందజేశారు.ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ చైర్పర్సన్,మాజీ జడ్పీటీసీ గంట వెంకటరమణ రెడ్డి మాట్లాడుతూ...మైలగాని కిరణ్ చేసిన నేత్రదానం సమాజానికి ఆదర్శ ప్రాయమని అన్నారు.వారి కుటుంబానికి అండగా నిలిచిన ఈసంపెల్లి కుమార్ మరియు వారి మిత్ర బృందం చేసిన ఈ సహాయం మానవత్వానికి నిదర్శనమని కొనియాడారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి సేవా కార్యక్రమాల్లో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ చైర్పర్సన్,మాజీ జడ్పీటీసీ గంట వెంకటరమణ రెడ్డి, జిల్లా చైర్పర్సన్ మేకల మారుతి యాదవ్,కొట్టే స్వామి,కనిగంటి నాగరాజు, కొప్పుల రాము,మెట్టు అనిల్,మైలగాని కిష్టయ్య తదితరులు పాల్గొన్నారు.ం

## గట్లకనిపర్తి రైస్ మిల్లులలో సిఎంఆర్ ధాన్యం అవకతవకలుఇద్దరు రైస్ మిల్లు యజమానులు అరెస్ట్.. కోర్టుకు రిమాండ్

ప్రజావాణి శాయంపేట :మండలం గట్లకనిపర్తి గ్రామంలోని రెండు రైస్ మిల్లుల్లో ప్రభుత్వానికి చెందిన కస్టమ్ మిల్లింగ్ రైస్ సిఎంఆర్ ధాన్యం అక్రమంగా దారి మళ్లించిన కేసులో ఇద్దరు రైస్ మిల్లు యజమానులను పోలీసులు అరెస్ట్ చేసి కోర్టులో హాజరుపరచగా రిమాండ్ విధించింది. శాయంపేట పోలీస్ స్టేషన్‌లో నమోదైన సి ఆర్ నెంబర్.136/2026 కేసులో లక్ష్మీ నరసింహ రైస్ మిల్లు యజమాని చౌళ్ళ లక్ష్మణ్‌రావు గ్రామం నర్సింహులపల్లి శాయంపేట మండలం , మరియు సి ఆర్ నెంబర్.137/2026 కేసులో శ్రీ వినాయక ఆగ్రో ఇండస్ట్రీస్ యజమాని పెంచాల కిరణ్ కరీమాబాదు వీరిని పరకాల ఏసీపీ సి. సతీష్ బాబు నేతృత్వంలో అరెస్ట్ చేశారు. అనంతరం వారిని పరకాల న్యాయస్థానంలో హాజరుపరచగా కోర్టు రిమాండ్ విధించింది. పోలీసుల వివరాల ప్రకారం, ప్రభుత్వం ఐకేపీ కేంద్రాల ద్వారా సేకరించిన వరి ధాన్యాన్ని కస్టమ్ మిల్లింగ్ కోసం రైస్ మిల్లులకు అప్పగిస్తుంది. మిల్లింగ్ అనంతరం ఉత్పత్తి చేసిన బియ్యాన్ని ప్రభుత్వానికి తిరిగి అందజేయాల్సి ఉండగా, సంబంధిత మిల్లు యాజమానులునిబంధనలకు విరుద్ధంగా ప్రభుత్వ ధాన్యాన్ని అక్రమంగా దారి మళ్లించి భారీ ఆర్థిక నష్టం కలిగించినట్లు దర్యాప్తులో వెల్లడైంది.లక్ష్మీ నరసింహ రైస్ మిల్లులో 15,318.41 టన్నుల ధాన్యం కొరత ఉండగా, దీని విలువ సుమారు రూ.4.42 కోట్లకు పైగాగా గుర్తించారు. అలాగే శ్రీ వినాయక ఆగ్రో ఇండస్ట్రీస్‌లో 15,969.87 టన్నుల ధాన్యం కొరత ఉండగా, దీని విలువ రూ.4.61 కోట్లకు పైగాగా అంచనా వేశారు.ప్రభుత్వానికి చెందిన సిఎంఆర్ ధాన్యాన్ని అక్రమంగా దారి మళ్లించిన వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు కొనసాగుతాయని శాయంపేట పోలీసులు తెలిపారు.

# ఎమ్మార్పీఎస్ ఎం ఎస్ పి అనుబంధ సంఘాల అత్యవసర సమావేశం

- కరీంనగర్ జిల్లాఇన్చార్జి మంద రాజు మాదిగ
- జమ్మికుంట మండలఇన్చార్జి తునికి వసంత్ మాదిగ ఆధ్వర్యంలో



జమ్మికుంట ఆగస్టు 03 (ప్రజావాణి) ఎమ్మార్పీఎస్. వ్యవస్థాపక అధ్యక్షులు పద్మశ్రీమందకృష్ణ మాదిగఆదేశాల మేరకుజమ్మికుంట మండలఇన్చార్జి తునికివసంత్. మాదిగఆధ్వర్యంలో ప్రెస్.మీట్ఏర్పాటు చేయడం జరిగిందిఈసమావేశానికి కరీంనగర్ జిల్లా ఇన్చార్జి మంద రాజు మాదిగ హాజరై మాట్లాడుతూ జమ్మికుంట మండలంలోని అన్ని గ్రామాలలో నూతన గ్రామ కమిటీలు మండల కమిటీ జెండా గద్దెల నిర్మాణం సెప్టెంబర్ 9న వరంగల్ లో జరిగే జాతీయ కార్యవర్గ సమావేశం విజయవంతం చేయాలని పిలుపునివ్వడం జరిగిందిఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకులు రుద్రారపు రాంచెంద్రం మాదిగరాష్ట్ర నాయకులు మారపెల్లి శ్రీనివాస్ మాదిగ కేశవపట్నం మండల ఇంచార్జి దేవునూరి రవీందర్ మాదిగహుజురాబాద్ మండల ఇంచార్జి ఎర్ర ఆదిత్య మాదిగ సైదాపూర్ మండల ఇంచార్జి మిట్టపల్లి రాజేష్ మాదిగ మోలుగూరి అశోక్ మాదిగ మోతే మహేందర్ మాదిగ మోతే స్వామి మాదిగదొడ్డే అనిల్ మాదిగతదితరులు పాల్గొన్నారు

## తల్లి దివ్యాంగుల సేవా సమితి కమిటీకి రెండు గుంటల భూమిని మంజూరు చేయగలరని వినతిపత్రం అందజేసిన రఘుపతి రెడ్డి



ప్రజావాణి శాయంపేట :మండలంలోని పెద్దకోడపాక గ్రామానికి చెందిన తల్లి దివ్యాంగుల సేవాసమితి అధ్యక్షులు అబ్బు రఘుపతి రెడ్డి మాట్లాడుతూ మా గ్రామంలోని సర్వే నెంబర్ గల 1212/ 1213 లో ప్రభుత్వ భూమి కలదు అందులో నుండి రెండు గుంటల భూమిని పెద్ద కోడపాక తల్లి దివ్యాంగుల సేవాసమితి కమిటీకి మంజూరి చేయగలరని మా యొక్క గ్రామ వికలాంగులైన మేము తమరితో విన్నవించుకుంటున్నాము దయతో మా వికలాంగుపైన కరుణ దయతో మాకు కమిటీ హాలుకు రెండు గుంటల భూమిని మంజూరు చేయగలరని తెలుపుతూ కలెక్టర్ కార్యక్రమంలో వినతి పత్రం అందజేశామని తల్లి దివ్యాంగుల సేవాసమితి అధ్యక్షులు అబ్బు రఘుపతి తెలిపారు

# పలాస జంట పట్టణాల్లో అక్రమ వడ్డీ బిజినెస్ సాగుతుంది..

- దైలీ అక్రమ వారి వద్ద అప్పులు చేసి ఊబిలోకి కూరుకు పోయాము..
- ఐదువేలు అప్పించి ఆరువేలు అక్రం వసూళ్లు చేస్తున్నారు.
- నల్ల నోట్లను తెల్ల నోట్లగా చాలామణి జరుగుతుంది
- రోజు చెల్లించిన వాయిదాలకు లెక్క లేదట.
- డైలీలో అప్పులు తీ సుకొంటే తిరిగి చెల్లించ లేని మాయలోకి వెళ్ళి నట్లే?










పలాస ప్రజావాణి ప్రతినిధి ఉద్దానములోని వెనుక. బాటును ఆసరాగా చేసుకొని డైలీ వసూళ్ల వ్యాపారం అక్రమంగా సాగుతుంది. ఇక్కడ ప్రజలు అవసరాలు కోసము ఇక్కడ అప్పు దొరక్కడ లేనందున గత్యంతరం లేకపోవడం వలన డైలీ బిజినెస్ లో అప్పులు తీసుకొంటే అన్ని అన్ని ఇబ్బందులు పడుతున్నామని బాదితులు అవేదన వ్యక్తము చేస్తున్నారు.అనుమతులు లేకుండా ఇక్కడ మనీ బిజినెస్ సాగుతుంది. అన్ని అనుమతులు తీసుకొని డైలీ వసూళ్ల వ్యాపారం చేయాల్సి ఉండగా అందుకు విరుద్ధంగా ఇక్కడ డీసీ వ్యాపారము చేయడాన్ని ఇక్కడ పలువురు అభ్యంతరము. వ్యక్తము చేస్తున్నారు. ఐదు వేలు రూపాయలు అప్పు ఇచ్చి ఏడు వేల రూపాయలు అక్రమంగా వసూళ్లు చేస్తున్నారని వినియోగదారులు వాపోతున్నారు. కొన్ని ఫైనాన్స్ సంస్థలు నిబంధనలు అమలు చేయడం లేదు. పోలీసు శాఖ అనుమతులు తీసుకోకుండా ఇక్కడ అక్రమ మనీ బిజినెస్ సాగుతుందనీ ఆరోపణలు ఉన్నాయి. నిబంధనలకు సంబంధము లేకుండ చిన్న పుస్తకాలు ఇచ్చి నకిలీ మనీ బిజినెస్ సాగుతుంది. ఇప్పటికైనా ఉన్నత అధికారులు జోక్యం చేసుకొని డైలీ మనీ బిజినెస్ పై చర్యలు తీసుకోవాలని ఇక్కడ ప్రజలు కోరుతున్నారు..

# బీరప్ప స్వామి దేవాలయం కూల్చివేతపై మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ ఆగ్రహం

- బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోకపోతే ప్రజా ఉద్యమం తప్పదని హెచ్చరిక





షాద్‌నగర్, ప్రజావాణిఆగస్టు 03:పట్టణంలోని సీఏస్కే విల్లాస్ వెంచర్‌లో బీరప్ప స్వామి దేవాలయం నిర్మాణాలను కూల్చివేసిన ఘటనపై షాద్‌నగర్ మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు వై. అంజయ్య యాదవ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. సోమవారం సాయంత్రం సంఘటన స్థలాన్ని సందర్శించిన ఆయన, కూల్చివేసిన దేవాలయ నిర్మాణాలను పరిశీలించి స్థానికులతో మాట్లాడారు.అనంతరం మీడియాతో మాట్లాడుతూ, వందల ఏళ్ల చరిత్ర కలిగిన బీరప్ప గడ్డలోని బీరప్ప స్వామి దేవాలయాన్ని కూల్చివేయడం అత్యంత బాధాకరమని అన్నారు. దేవాలయానికి సంబంధించిన పిల్లర్లు, స్టీల్ సామగ్రిని తొలగించడం భక్తుల మనోభావాలను తీవ్రంగా దెబ్బతీసే చర్య అని పేర్కొన్నారు.సీఏస్కే విల్లాస్ వెంచర్‌లో పలువురు రైతుల భూములు అక్రమంగా స్వాధీనం చేసుకున్నారనే ఆరోపణలు కూడా వినిపిస్తున్నాయని, భూమి అమ్మకపోయినా రిజిస్ట్రేషన్ ఎలా జరిగిందో అధికారులు సమగ్రంగా విచారించాలని డిమాండ్ చేశారు.లేఅవుట్లకు అనుమతులు ఇచ్చే ముందు అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలన చేయకపోవడమే ఇలాంటి ఘటనలకు కారణమని విమర్శించారు. ధనవంతుల మాటలు మాత్రమే నమ్మి ప్రజలకు అన్యాయం చేయవద్దని అధికారులకు సూచించారు. బీరప్ప దేవాలయం కూల్చివేత ఘటనపై పోలీసులు వెంటనే కేసు నమోదు చేసి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని అంజయ్య యాదవ్ డిమాండ్ చేశారు. చర్యలు తీసుకోకపోతే ప్రజల్లో అసహనం పెరిగి ఆందోళనలు తప్పవని హెచ్చరించారు. దేవాలయాలపై దాడులను ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోమని స్పష్టం చేశారు.ఈ వ్యవహారంలో న్యాయపరంగా పోరాటం చేయడంతో పాటు అవసరమైతే ప్రజా ఉద్యమాన్ని కూడా చేపడతామని ఆయన తెలిపారు. ప్రభుత్వం, పోలీసులు, మున్సిపల్ అధికారులు సమగ్ర విచారణ జరిపి వాస్తవాలను వెలుగులోకి తీసుకురావాలని కోరారు.ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు అందే బాబాయ్య, కౌన్సిలర్లు పిల్లి శారద శేఖర్, జయలక్ష్మి కిషోర్, ఎస్పీ శివ, మండల అధ్యక్షుడు లక్ష్మణ్ నాయక్, మాజీ పీఏసీఎస్ చైర్మన్ విఠల్, మాజీ కౌన్సిలర్ జూపల్లి శంకర్, చిన్న యాదగిరి, నక్కల వెంకటేష్ గౌడ్, రవి యాదవ్, నందిగామ శ్రీనివాస్, బిక్షపతి, చెర్క శివ, పాండు, సాయి తదితర నాయకులు, కురుమ సంఘం ప్రతినిధులు పాల్గొన్నారు.

# మల్కాపూర్ అభివృద్ధికి మరో మైలురాయి

- రూ.10 లక్షల ఎంపీ నిధులతో 4, 5వ వార్డుల్లో సీసీ రోడ్డు పనులకు శ్రీకారం
- ఎంపీ రఘునందన్ రావుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపిన బీజేపీ నాయకులు.





కొండాపూర్, ఆగస్టు 3 (ప్రజావాణి):కొండాపూర్ మండలంలోని మల్కాపూర్ గ్రామంలో రూ.10 లక్షల ఎంపీ స్థానిక ప్రాంత అభివృద్ధి ఎన్ ఆర్ జి ఎస్ నిధులతో 4, 5వ వార్డుల్లో చేపట్టనున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులను గ్రామ సర్పంచ్ అనిల్ కుమార్, వార్డు సభ్యుల సహకారంతో ఘనంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా బీజేపీ రాష్ట్ర నాయకులు గొల్ల మల్లేశం, బిజెపి మండల మాజీ అధ్యక్షుడు సాయికుమార్ బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి సందీప్ గౌడ్ మాట్లాడుతూ, గ్రామ అభివృద్ధికి అత్యంత ప్రాధాన్యతనిస్తూ రూ.10 లక్షల నిధులను మంజూరు చేసిన ఎంపీ రఘునందన్ రావుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. గ్రామ ప్రజల అవసరాలను గుర్తించి సీసీ రోడ్ల నిర్మాణానికి సహకరించడం అభినందనీయమని పేర్కొన్నారు.గ్రామంలో నాణ్యమైన రహదారుల నిర్మాణంతో ప్రజలకు రాకపోకలు సులభతరం అవుతాయని, వర్షాకాలంలో బురద, నీటి నిల్వ వంటి సమస్యలకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని తెలిపారు. గ్రామాభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం, ఎంపీ, గ్రామ పంచాయతీ సమన్వయంతో మరిన్ని అభివృద్ధి పనులు చేపట్టేందుకు కృషి చేస్తామని చెప్పారు.ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర నాయకులు గొల్ల మల్లేశం, బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి సందీప్ గౌడ్, బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి వడ్ల శ్రీనివాస్, చారి శివ యాదవ్, గ్రామ సర్పంచ్ అనిల్ కుమార్, వార్డు సభ్యులు రాజుగారు, లక్ష్మణ్, అనంతయ్య , శ్రీశైలం, నారాయణ చారి, దశరథ్, వెంకట్, రత్నం, అనిల్, ప్రవీణ్ బీజేపీ కార్యకర్తలు, గ్రామ పెద్దలు, స్థానికులు పాల్గొన్నారు.కార్యక్రమం ముగింపులో గ్రామ అభివృద్ధికి నిరంతరం సహకరిస్తున్న ఎంపీ రఘునందన్ రావుకు బీజేపీ నాయకులు మరియు గ్రామ ప్రజలు మరోసారి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

# కరోనా కాలం అద్దె మినహాయించాలి -- రద్దు చేసిన షాపులను తిరిగి కేటాయించాలి:

- కలెక్టర్‌కు బీఎస్పీ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు దొడ్డి శ్రీనివాస్ వినతి





షాద్ నగర్ ప్రజావాణిఆగస్టు 3: కరోనా మహమ్మారి సమయంలో ఎస్సీ కార్పొరేషన్ ఆధ్వర్యంలో కేటాయించిన దుకాణాలకు సంబంధించిన రెండు సంవత్సరాల అద్దె బకాయిలను మినహాయించి, రద్దు చేసిన షాపులను తిరిగి అదే లబ్ధిదారులకు కేటాయించాలని బహుజన్ సమాజ్ పార్టీ (బీఎస్పీ) రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు దొడ్డి శ్రీనివాస్ జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డికి విజ్ఞప్తి చేశారు.సోమవారం కొంగరకలాన్‌లోని జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్‌ను కలిసి వినతిపత్రం సమర్పించిన అనంతరం ఆయన మాట్లాడుతూ, ఎస్సీ కార్పొరేషన్ ద్వారా నిరుద్యోగ ఎస్సీ యువతకు ఉపాధి కల్పించేందుకు జిల్లాలోని షాపింగ్ కాంప్లెక్స్‌లలో దుకాణాలను కేటాయించినట్లు తెలిపారు. అయితే 2020 మార్చి 22 నుంచి కరోనా లాక్‌డౌన్, ఆర్థిక మాంద్యం కారణంగా వ్యాపారాలు పూర్తిగా దెబ్బతినడంతో దుకాణదారులు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొన్నారని పేర్కొన్నారు.ఈ నేపథ్యంలో 2020 మార్చి 22 నుంచి 2022 మార్చి 22 వరకు ఉన్న రెండు సంవత్సరాల అద్దె బకాయిలను పూర్తిగా మాఫీ చేయడంతో పాటు, కరోనా ప్రభావాన్ని దృష్టిలో ఉంచుకుని అదనంగా మరో రెండు సంవత్సరాల లీజు కాలాన్ని పొడిగించాలని ప్రభుత్వాన్ని కోరారు.అద్దె బకాయిల పేరుతో ఎస్సీ కార్పొరేషన్ అధికారులు, ముఖ్యంగా ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కొందరు లబ్ధిదారులపై పోలీస్ స్టేషన్లలో ఫిర్యాదులు చేసి వేధింపులకు గురిచేస్తున్నారని ఆరోపించారు. బకాయిల కారణంగా రద్దు చేసిన దుకాణాలను తిరిగి అదే లబ్ధిదారులకు కేటాయించాలని కలెక్టర్‌ను కోరారు.భారత రాజ్యాంగం కల్పించిన సామాజిక న్యాయం, ఆర్థిక సమానత్వం, జీవనోపాధి హక్కులను పరిరక్షించే దిశగా ప్రభుత్వం ప్రత్యేక చొరవ తీసుకుని నిరుద్యోగ ఎస్సీ యువతను ఆదుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో బీఎస్పీ శేర్లింగంపల్లి అసెంబ్లీ ఇన్‌చార్జ్ పి. చిన్న, గద్ద రాజేశ్వర్, డి. దుర్గయ్య తదితరులు పాల్గొన్నారు.

# సారూ....! కొంచెం సర్వేనెంబర్లు భూమి వివరాలు తెలపండి...?

- హక్కుదారులు మరణించారు వారసులకు తప్పని ఇబ్బందులు...?
- ఎన్ని దరఖాస్తులు ఇచ్చిన జాడ లేని సర్వే నెంబర్లు..?
- తండ్రి మరణం 45 ఏ ళ్ల క్రితం వృద్ధాప్యంలో తల్లి...?
- సర్వే నెంబర్లు భూమి వివరాల కోసం ఓ కుటుంబం వెతుకులాట...?
- ఫీల్డ్ లో ఉన్నారు... భూమి రికార్డులు కనిపించకపాయే...?
- ఏ హక్కులు లేకపోతే గతంలో క్వారీకి రిలీజ్ కి ఎలా ఇచ్చారో...?
- నేలకొండపల్లి లో సర్వే నెంబర్ల వ్యవహారం చిత్రం... భలే విచిత్రం...?





**ఖమ్మం బ్యూరో ప్రతినిధి మన ప్రజావాణి** అదో నిరుపేద కుటుంబం ఏళ్లుగా హక్కులు ఉండి అనుభవించలేని దుస్థితి. కుటుంబ పెద్ద 45 సంవత్సరాలు క్రితం మరణించడం ఆ తర్వాత వారసులుగా ఉన్న కుమారులకు హక్కులు లేకపోవడం ఆ కుటుంబ పరిస్థితికి నిలువెత్తు సాక్ష్యంగా మారింది. పలు దశల్లో రెవెన్యూ సభల్లోను దరఖాస్తులు అందించినప్పటికీ కనీసం సర్వే నెంబర్లు కూడా అధికారులు గుర్తించలేకపోవడం విశేషం. వృద్ధాప్యంలో ఉన్న తల్లి హక్కులు ఉండి అనుభవించలేని దుస్థితిలో ఆ కుటుంబం కొట్టుమిట్టాడుతోందని సమాచారం. మన ప్రజావాణి ఖమ్మం బ్యూరో ప్రతినిధి సేకరించిన సమాచారం మేరకు ఖమ్మం జిల్లా నేలకొండపల్లి మండల కేంద్రానికి చెందిన ఓ కుటుంబం పూర్వం నుండి నేలకొండపల్లి నివసిస్తున్నారని తెలిసింది. ఈ కుటుంబాలకు ఎర్ర బండ చేను ప్రాంతంలో రెండు క్వారీల మధ్యలో నేలకొండపల్లి రెవెన్యూలో ఒకవైపులా 699 702/ఇ 700/అ 1039 సర్వే నెంబర్లు ఉన్నట్లు బాధితులు కొందరు స్థానికులు అంటున్నారు. అయినప్పటికీ తల్లి వద్ద సరైన ధ్రువీకరణ పత్రాలు లేకపోవడంతో కుటుంబం తీవ్ర ఇబ్బందులు ఇక్కట్లు పడుతున్నట్లు తెలిసింది. ఈ మేరకు పలు దశల్లో దరఖాస్తులు అందించినప్పటికీ నేటికీ సర్వే నెంబర్ల జాడ భూమి రికార్డులు వ్యవహారం తెలవకపోవడంతో బాధితులు తీవ్ర ఒత్తిడికి గురౌవుతున్నట్లు సమాచారం. కానీ సదరు బాధితులు నేటికీ ఆ భూమిపై ఉన్న సాగు చేసుకుంటున్నా ఎటువంటి రికార్డులు హక్కులు అధికారికంగా లేకపోవడంతో ఇబ్బందులు గురవుతున్నట్లు బాధితులు వాపోతున్నారు. కుటుంబ సభ్యుల తెలిపిన సమాచారం మేరకు గతంలో ఓ యజమానికి క్వారీని లీజుకు ఇచ్చినట్లు సమాచారం. సర్వే నెంబర్లు విస్తీర్ణం లాంటివి సమాచారం ధ్రువీకరణలు లేకపోతే లీజు అసాధ్యమని కొందరు గ్రానైట్ వ్యాపారులు సైతం అంగీకరిస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం పైలట్ ప్రాజెక్టుగా ప్రస్తుతం భూభారతి భూ సర్వే ను ప్రారంభించి వేగవంతంగా చేస్తున్న నేపథ్యంలో బాధిత కుటుంబాలకు సర్వే నెంబర్లు భూమి వివరాలు రెవెన్యూ ఎన్ఎస్పి అధికారులు అందించాలని పలువురు మండల ప్రజలు స్థానికులు కోరుతున్నారు. కాగా ఆ ప్రాంతంలో ఎన్ఎస్పి చెరువు మాదారం 4 ఎడమ కాలువ ఉన్నట్లు ప్రభుత్వ రికార్డులు స్పష్టం చేస్తూ ఉండటంతో పాటు ఆ ప్రదేశాలలో ఒక వైపున అధికారికంగా ఉన్నట్లు పరిశీలనలో తెలిసింది.

# మానవ అక్రమ రవాణా నివారణపై విద్యార్థినిలకు అవగాహన.





**ముదిగొండ ఆగస్ట్ 3 ప్రజావాణి ప్రతినిధి:** అంతర్జాతీయ మానవ అక్రమ రవాణాపై భరోసా, సిడబ్ల్యూసి,పోలీస్ శాఖ ఆధ్వర్యంలో సోమవారం ముదిగొండ మండలంలోని న్యూ లక్ష్మీపురం కేజీబీవీ పాఠశాలలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా 8,9,10 తరగతి,జూనియర్ కళాశాల విద్యార్థినుల కు మానవ అక్రమ రవాణా ప్రమాదాలు,వాటి నివారణ చర్యలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. అపరిచిత వ్యక్తుల మాటలను నమ్మవద్దని, ఎవరైనా మోసపూరితంగా లేదా బలవంతంగా తమను తీసుకెళ్లే ప్రయత్నం చేస్తే వెంటనే గట్టిగా అరుస్తూ చుట్టుపక్కల వారి సహాయం కోరాలని సూచించారు. అదేవిధంగా అత్యవసర పరిస్థితుల్లో మహిళల హెల్ప్‌లైన్ 181, అత్యవసర సేవల నంబర్ 112, చిన్నారుల సహాయ హెల్ప్‌లైన్ 1098, పోలీసు అత్యవసర నంబర్ 100, సైబర్ నేరాల హెల్ప్‌లైన్ 1930 కు వెంటనే సమాచారం అందించాలని వివరించారు. ఈ హెల్ప్‌లైన్ సేవలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్ బి.ఇందిర, ఎస్ఐ అశోక్,సిడబ్ల్యూసి కమిటీ మెంబెర్ లక్ష్మన్, భరోసా కొ ఆర్డినేటర్ రాజ కుమారి, సంధ్య,అన్న ఫౌండేషన్ స్థాపకులు అన్న శ్రీనివాస్ రావు,పాఠశాల, కళాశాల ఉపాధ్యాయ బృందం,తదితరులు పాల్గొన్నారు.

# రుద్రారం పెద్ద చెరువులో చేపల మృతిపై విచారణ జరిపి పరిశ్రమలపై చర్యలు తీసుకోవాలి: సిపిఎం

- జిల్లా కలెక్టర్‌కు సీపీఎం పటాన్‌చెరు డివిజన్ కమిటీ మెమోరాండం



**పటాన్‌చెరు, ఆగస్టు 3 (ప్రజావాణి):** పటాన్‌చెరు మండలంలోని రుద్రారం పెద్ద చెరువులో భారీగా చేపలు మృతి చెందడానికి కారణమైన పరిశ్రమల యాజమాన్యాలపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతూ సీపీఎం పటాన్‌చెరు డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో సోమవారం జిల్లా కలెక్టర్‌కు మెమోరాండం అందజేశారు. ఈ సందర్భంగా సీపీఎం డివిజన్ కార్యదర్శి బి. నాగేశ్వరరావు మాట్లాడుతూ, ఒకప్పుడు సుమారు 250 ఎకరాల ఆయకట్టుకు సాగునీరు అందించిన రుద్రారం పెద్ద చెరువు ప్రస్తుతం పరిశ్రమల నుంచి విడుదలవుతున్న కలుషిత జలాలతో తీవ్రంగా కలుషితమైందని ఆరోపించారు. గత మూడు, నాలుగు రోజులుగా కురుస్తున్న వర్షాల కారణంగా పాశం, మైలారం, రుద్రారం ప్రాంతాల్లోని ఎంఎస్ఎన్, హైదరాబాద్ కెమికల్స్, సిరిలియో, అరబిందో ఫార్మా పరిశ్రమల నుంచి వచ్చిన కాలుష్య జలాలు చెరువులో చేరాయని తెలిపారు. దీంతో గత రెండు రోజులుగా దాదాపు 2,000 చేపలు మృతి చెందాయని, నాలుగు నుంచి ఐదు కిలోల బరువున్న చేపలను ఇస్నాపూర్ ఆదివారం మార్కెట్‌లో విక్రయించారని పేర్కొన్నారు. ఈ చేపలను కొనుగోలు చేసిన ప్రజలు ఆరోగ్య సమస్యలకు గురయ్యే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. చేపలు మృతి చెందడంతో గ్రామంలోని మత్స్యకార కుటుంబాలు తీవ్ర నష్టాన్ని చవిచూస్తున్నాయని తెలిపారు. గతంలో కూడా ఇదే చెరువులో బర్రెలు, మేకలు మృతి చెందిన ఘటనలు చోటుచేసుకున్నప్పటికీ కాలుష్య నియంత్రణ మండలి అధికారులు తగిన చర్యలు తీసుకోలేదని విమర్శించారు. రుద్రారం పెద్ద చెరువులో చేపల మృతిపై సమగ్ర విచారణ జరిపించి, కలుషిత జలాలను విడుదల చేస్తున్న పరిశ్రమల యాజమాన్యాలపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో సీపీఎం ఆధ్వర్యంలో ఆందోళనలను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్, వెంకటేష్, దత్తు తదితరులు పాల్గొన్నారు.

# పిజిఆర్ఎస్ అర్జీలను అధికారులు వ్యక్తిగతంగా పరిశీలించాలి...

- అర్జీదారులకు భరోసా కల్పించాలి...
- ఇ -- ఆఫీస్ విధానాన్ని పటిష్ట పరచాలి..."
- జిల్లా కలెక్టర్ ఓ .ఆనంద్..





**అనంతపురం బ్యూరో ఆగస్టు 3 ప్రజా వాణి** ప్రతి సోమవారం ప్రతిష్టాత్మకంగాజరిగేప్రజాసమస్యల పరిష్కారవేదికపిజిఆర్‌లి ఎస్ ద్వారా బాధి తులకు భరోసా కల్పించే విధంగా ఆయా శాఖలజిల్లా" అధికారు లు వ్యక్తిగతంగా అర్జీలను పరిశీలించి వాటి పరిష్కారానికి కృషి చేయాలని జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ ఆదేశించారు సోమవారం జిల్లా కలెక్టరేట్ లోని రెవెన్యూ భవన్ సమావేశ మందిరంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పిజిఆర్ఎస్) రెవెన్యూ క్లినిక్ కార్యక్ర మాలకుసంబంధించిన అర్జీలను ప్రజల నుండి జిల్లా కలెక్టర్ స్వీకరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ సి. విష్ణు చరణ్, అసిస్టెంట్ కలెక్టర్ సుయాష్ కుమార్, డిఆర్ఓ మా లోలా,ఎస్ డి సి లు రామ్మోహన్, కిరణ్మయి, మల్లికార్జున్ రెడ్డి, వివిధ శాఖలకు చెందిన జిల్లా అధికారులు, అర్జీదారులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎంతోనిర్మాత్మక చర్యలు తీసుకొని ఈ కార్యక్రమాన్ని అమలు చేస్తున్న నేపథ్యంలో పిజిఆర్ఎస్ అర్జీలకు సంబంధించిన సమస్యలను పరిశీలించి శాఖ పరమైన చర్యలు తీసుకొని వాటిని ఎప్పటికప్పుడు పరి ష్కరించాలనిఆదేశించారు. ముఖ్యంగా అధికారులు చిత్తశుద్ధితో పనిచేయాలని ప్రతి దరఖాస్తును నిర్ణీత వ్యవధిలోగా పరిష్కరిం చాలన్నారు. అలాగే అర్జీల కు ఎండాస్మెంట్ చేసి సంబంధిత శాఖల వివరాలు స్పష్టంగా ఇవ్వాలన్నారు. పిజిఆర్ఎస్పై క్యూ ఆర్ కోడ్ ద్వారా ప్రజలు తమ స్పందన తెలియజేయాలని జిల్లా కలెక్టర్ పిలుపునిచ్చారు. జిల్లా, మండల స్థాయి పిజిఆర్ఎస్ కేంద్రాల ప్రవేశ నిష్క్రమణ ప్రాంతాలలో క్యూఆర్ కోడ్ ప్రముఖంగా ప్రదర్శించాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ప్రజా సేవను మరింతగా సంతృప్తికరంగా ప్రజా సమస్యలను వేగంగా పారదర్శకంగా నిబంధనల మేరకు పరిష్కరించడమే లక్ష్యంగా అధికారులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ సూచించారు. పిజిఆర్ఎస్ ద్వారా స్వీకరించే అర్జీలనుఎట్టి పరిస్థితుల్లో నిర్లక్ష్యం చేయవద్దని ,అర్జీల పరిష్కారంలో నిర్లక్ష్యం చేస్తున్నట్లు ఎవరైనా ఫిర్యాదు చేస్తే సంబంధిత అధికారిపై విచారణ చేసి తక్షణ చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ హెచ్చరించారు. పి జి ఆర్ ఎస్ దరఖాస్తులను సకాలంలో పరిష్కరించాలని ఈ అంశంలో ఆయా డివిజన్ స్థాయి అధికారులు కూడా ప్రత్యేక దృష్టిని సారించాలని సూచించారు. ప్రభుత్వ ఉత్తర ప్రత్యుత్తర ములను తప్పనిసరిగా ఈ- ఆఫీస్ విధానంలో కొనసాగించాలని తెలిపారు. జిల్లావ్యాప్తంగా వివిధ సమస్యలతో మొత్తం 699 అర్జీలు రాగా ఇందులో రెవెన్యూ సమస్యలకు సంబంధించినవి286 వరకు అర్జీలు వచ్చాయి.

## మానవ హక్కులు, ప్రభుత్వ భూముల పరిరక్షణ, మహిళా భద్రత,విద్యపై దృష్టి సారించాలి



**రాయికల్; ఆగస్టు03 (ప్రజావాణి)ద:** మానవ హక్కులు ప్రభుత్వ భూముల పరిరక్షణ మహిళల భద్రత విద్యపై దృష్టి సారించాలని ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కౌన్సిల్ నేషనల్ చైర్ పర్సన్ షిరిన్ అన్నారు. సోమవారం ఆర్మూర్ ప్రధాన కార్యాలయంలో జగిత్యాల జిల్లా అధ్యక్షులు అడేపు రాజమౌళి అధ్యక్షతన ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి మానవ హక్కుల పరిరక్షణ, మహిళల భద్రత, చిన్నారుల సంక్షేమం, జంతు సంరక్షణ, విద్యాభివృద్ధి, ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు, ప్రభుత్వ భూముల పరిరక్షణపై చర్చించారు. ఈ సందర్భంగా నేషనల్ చైర్‌పర్సన్ షిరీన్ మాట్లాడుతూ ప్రతి పౌరుడు ప్రభుత్వ ఆస్తులను కాపాడాలని సమస్యలను ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కౌన్సిల్ దృష్టికి తెస్తే రాష్ట్ర, జాతీయ స్థాయిలో పరిష్కరిస్తామని అన్నారు. తెలంగాణలో ఖాళీగా ఉన్న జిల్లాల్లో త్వరలో నూతన అధ్యక్షులను నియమిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జాతీయ అధ్యక్షులు ఎస్.కె. మజీద్,జాతీయ ప్రధాన కార్యదర్శి అడ్వకేట్ ఫహాద్ అబ్దుల్లా,లీగల్ అడ్వైజర్ సయ్యద్ అవైస్, నిజామాబాద్ మైనారిటీ వైస్ ప్రెసిడెంట్ షేక్ అన్వర్ పాల్గొన్నారు.

## సమస్యలు ప్రభుత్వం పరిష్కరించాలి




**రాయికల్;ఆగస్టు03 (ప్రజావాణి):** రాయికల్ పట్టణంలో సోమవారం నిర్వహించిన మండల సర్వసభ్య సమావేశంలో ప్రభుత్వ ఉద్యోగులు, ఉపాధ్యాయులకు వెంటనే పీఆర్సీ మరియు డీఏలు ఇచ్చి...హెల్త్ కార్డుల సమస్యలు పరిష్కరించాలని పీఆర్ టీయూ రాయికల్ మండల శాఖ అధ్యక్షులు అంతడుపుల గంగారాజం, ప్రధాన కార్యదర్శి రాపర్తి నర్సయ్యలు ప్రభుత్వాన్ని కోరారు. ఈ సమస్యలపై రాష్ట్ర, జిల్లా శాఖలు ప్రభుత్వానికి ప్రాతినిధ్యం చేయాలని మండల కార్యవర్గం కోరింది . ఈ కార్యక్రమంలో పీఆర్ టీయూ రాష్ట్ర కార్యదర్శులు గాజెంగి రాజేశం,లక్కడి రాజిరెడ్డి, జిల్లా కార్యదర్శి దొంతి సతీష్,మండల అసోసియేట్ అధ్యక్షులు అభయ్ రాజ్, కార్యదర్శులు సిలివేరి రమేష్, ఉషకోల రాము పాల్గొన్నారు.

## విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా పూరిల్లు దగ్ధం



**మూకమామిడి, ప్రజావాణి న్యూస్ , ఆగష్టు 03:** అశ్వారావుపేట నియోజకవర్గం ములకలపల్లి మండలం మూకమామిడి గ్రామంలో విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా ఊకె రాజులు ఇల్లు పూర్తిగా దగ్ధమై ఆస్తి నష్టం వాటిల్లింది. షార్ట్ సర్క్యూట్ వల్ల ఒక్కసారిగా మంటలు వ్యాపించి ఇల్లు మొత్తం చుట్టుముట్టాయి. క్షణాల వ్యవధిలో ఇల్లు మొత్తం దగ్ధమైంది. ఊకే రాజులు కుటుంబ సభ్యులు నిరాశ్రయులయ్యారు. ఈ విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే జారె ఆదినారాయణ బాధిత కుటుంబాన్ని పరామర్శించి అగ్ని ప్రమాదంలో సర్వం కోల్పోయిన ఊకే రాజులు కుటుంబాన్ని ప్రభుత్వపరంగా ఆదుకుంటామని భరోసా కల్పించారు. ఎమ్మెల్యే వెంట కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు, ప్రజాప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## గరిడేపల్లి మండల కేంద్రం లో సి పి ఎం జనరల్ బాడీ సమావేశం



**ప్రజావాణి గరిడేపల్లి మండల రిపోర్టర్ 3 ఆగస్టు 2026:** ఈనెల 5వ తారీఖు నాడు ఎ ఎంఎస్ భవన్ గరిడేపల్లి లో ఉదయం 10 గంటలకి నియోజకవర్గస్థాయి జనరల్ బాడీ సమావేశం జరుగుతుందని సిపిఎం మండల కార్యదర్శి ఎస్కే యాకూబ్ తెలిపారు ఈ సమావేశానికి నియోజకవర్గంలో ఉన్న ముఖ్య నాయకత్వం కార్మికులు రైతులు వ్యవసాయ కూలీలు హాజరుకావాలని కోరారు కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న వ్యవసాయ కార్మిక కూలి లు రైతులు కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలపై పోరాడాలని అందరూ సహకారంలో హాజరై ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఈ కార్యక్రమానికి జిల్లా నాయకులు హాజరవుతున్నట్లు యాకూబ్ తెలిపారు ఇట్లు ఎస్ కే యాకూబ్ సిపిఎం మండల కార్యదర్శి గరిడేపల్లి ఈనెల 5వ తారీఖు నాడు ఎంఎస్ భవన్ గరిడేపల్లి లో ఉదయం 10 గంటలకి నియోజకవర్గస్థాయి జనరల్ బాడీ సమావేశం జరుగుతుందని సిపిఎం మండల కార్యదర్శి ఎస్కే యాకూబ్ తెలిపారు ఈ సమావేశానికి నియోజకవర్గంలో ఉన్న ముఖ్య నాయకత్వంయూ 7కార్మికులు రైతులు వ్యవసాయ కూలీలు హాజరుకావాలని కోరారు కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న వ్యవసాయ కార్మిక కూలి లు రైతులు కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలపై పోరాడాలని అందరూ సహకారంలో హాజరై ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఈ కార్యక్రమానికి జిల్లా నాయకులు హాజరవుతున్నట్లు యాకూబ్ తెలిపారు ఇట్లు ఎస్ కే యాకూబ్ సిపిఎం మండల కార్యదర్శి గరిడేపల్లి

## చిట్టీల పేరుతో రూ.2.5 కోట్ల మోసం..

- సాంబశివరావు--శిరీష కోసం పోలీసుల గాలింపు..

20 మందికిపైగా బాధితుల ఫిర్యాదులు





**అమీన్‌పూర్, ఆగస్టు 3 (ప్రజావాణి):** అమీన్‌పూర్ డివిజన్ పరిధిలోని బీఎస్ఆర్ కాలనీలో చిట్టీల పేరుతో భారీ మొత్తంలో నగదు సేకరించి మోసానికి పాల్పడిన ఘటన కలకలం రేపింది. బీఎస్ఆర్ కాలనీకి చెందిన సాంబశివరావు--శిరీష దంపతులు పలువురి నుంచి చిట్టీల రూపంలో సుమారు రూ.2.5 కోట్లకు పైగా నగదు సేకరించినట్లు బాధితులు ఆరోపిస్తున్నారు. బాధితుల కథనం ప్రకారం, చిట్టీల గడువు ముగిసినప్పటికీ డబ్బులు తిరిగి చెల్లించకుండా దంపతులు తప్పించుకునేందుకు ప్రయత్నించినట్లు తెలుస్తోంది. తమ సొంత ఇంటిని సుమారు రూ.1.60 కోట్లకు విక్రయించి, అనంతరం ఇల్లు ఖాళీ చేసి, మొబైల్ ఫోన్లను స్విచ్ ఆఫ్ చేసి పరారైనట్లు సమాచారం. ఈ ఘటనపై ఇప్పటివరకు 20 మందికిపైగా బాధితులు అమీన్‌పూర్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. బాధితుల ఫిర్యాదుల మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## ఆటోలో మరిచిపోయిన రూ.20 వేల విలువైన బ్యాగ్‌ను యజమానికి అప్పగించిన ఆటో డ్రైవర్




**ప్రజావాణి జిల్లా ప్రతినిధి పెద్దపల్లి, ఆగస్టు 3:** గోదావరిఖనికి చెందిన పద్మ అనే మహిళ ఈరోజు (03-08-2026) పెద్దపల్లిలోని కాంచి షాపింగ్ మాల్‌లో పెళ్లి సామాను కొనుగోలు చేసి సాయంత్రం సుమారు 4 గంటల సమయంలో రన్నింగ్ ఆటోలో బస్టాండ్‌కు చేరుకున్నారు. ఈ క్రమంలో కొనుగోలు చేసిన వస్తువులు ఉన్న బ్యాగ్‌ను ఆటోలోనే మరిచిపోయి వెళ్లిపోయారు.కొద్దిసేపటి తర్వాత ఆటో డ్రైవర్ తుర్కల మద్దికుంట గ్రామానికి చెందిన సత్యం ఆటోలో బ్యాగ్ ఉన్నట్లు గుర్తించి వెంటనే పెద్దపల్లి టౌన్ పోలీస్ స్టేషన్‌కు చేరుకుని సమాచారం అందించారు. పోలీసులు ప్రయాణికులను గుర్తించి, సుమారు రూ.20 వేల విలువైన పెళ్లి సామాను ఉన్న బ్యాగ్‌ను వారికి సురక్షితంగా అప్పగించారు. నిజాయితీగా వ్యవహరించి విలువైన వస్తువులు ఉన్న బ్యాగ్‌ను యజమానికి చేరేలా చేసిన ఆటో డ్రైవర్ సత్యంను పెద్దపల్లి టౌన్ ఎస్ఐ నరేష్ అభినందించి, ఆయన నిజాయితీని ప్రశంసించారు.

## ఆరోగ్యశాఖ మంత్రిని కలిసిన ప్రభుత్వ వ్యవసాయ సలహాదారు బాన్సువాడ నియోజకవర్గ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి.

హైదరాబాద్ లోని తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి వర్యులు శ్రీ దామోదర్ రాజనరసింహ గారి అధ్యక్షతన నిజామాబాద్ జిల్లా ప్రభుత్వ ఆసుపత్రులలో రోగులకు అందుతున్న వైద్య సేవల నాణ్యత, ముఖ్యంగా గర్భిణీ స్త్రీలు, శిశు ఆరోగ్యం, టీకా కార్యక్రమాలు, వ్యాధుల నివారణ చర్యలు, గ్రామీణ ప్రాంతాల్లో ఆరోగ్య సేవల విస్తరణ వంటి అంశాలపై నిర్వహించిన సమీక్ష సమావేశంలో పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయకి సలహాదారులు, బాన్సువాడ నియోజకవర్గ శాసన సభ్యులు శ్రీ పోచారం శ్రీనివాసరెడ్డి గారు పాల్గొన్న ప్రభుత్వ సలహాదారులు, నిజామాబాద్ జిల్లా శాసన సభ్యులు మరియు అధికారులు బాన్సువాడ నియోజకవర్గంలో నిర్మాణ దశలో ఉన్న, పూర్తి కావస్తున్న ఆసుపత్రులకు అవసరమగు మరికొంత నిధుల మంజూరు గురించి మరియు ప్రజలకు వైద్యం అందిస్తున్న ఆసుపత్రుల్లో ఔషధాల లభ్యత, మౌలిక సదుపాయాలు, వైద్య సిబ్బంది కొరత వంటి అంశాలపై మంత్రి గారితో చర్చించిన పోచారం గారు బాన్సువాడ నియోజకవర్గంలో ప్రజలకు మెరుగైన



వైద్య సేవలు అందించేందుకు ప్రతిపాదనలు చందూర్ మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం (PHC) నిర్మాణం నిధుల కొరత కారణంగా పూర్తి కానందున దీని పూర్తి కోసం అదనంగా రూ. 40 లక్షలు మంజూరు చేయాలి.వర్ని 30 పడకల ప్రభుత్వ ఆసుపత్రిలో డయాలిసిస్ సౌకర్యం లేదు, డయాలిసిస్ సెంటర్ ఏర్పాటు చేసి, కిడ్నీ రోగులకు వైద్య సేవలు అందించాలి.వర్ని ఆసుపత్రికి అవసరమైన వైద్య, పారామెడికల్ సిబ్బంది మరియు పరికరాలు మంజూరు చేయాలి.కోటగిరి 50 పడకల ఆసుపత్రి నిర్మాణం పూర్తి కావస్తుంది కావున సిబ్బంది, పరికరాలు, మౌలిక సదుపాయాలు మంజూరు చేయాలి.బాన్సువాడ (100 పడకలు) ఏరియా ఆసుపత్రి నిర్మాణం తుది దశలో ఉంది, ఈ ఆసుపత్రికి ఆధునిక పరికరాలు,ICU, ల్యాబ్ పరికరాలు, ఫర్నిచర్ మంజూరు చేయాలి.బాన్సువాడ పట్టణ కేంద్రంలోని మాత శిశు ఆసుపత్రి (MCH) , ఏరియా ఆసుపత్రి (AH) లో డాక్టర్లు, నర్సులు, పారామెడికల్ సిబ్బంది పూర్తి స్థాయిలో నియమించి రోగులకు మెరుగైన వైద్యం అందేలా చూడాలని కోరారు

## అభివృద్ధి పనులను ఆకస్మిక తనిఖీ చేసిన మంత్రి శ్రీధర్ బాబు

● గడువులోగా పనులు పూర్తి చేయాలని ఆదేశం




**మంథని నియోజక వర్గ ప్రతినిధి, ఆగస్టు 3, ప్రజావాణి:** పెద్దపల్లి జిల్లా మంథని నియోజకవర్గంలో రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు పర్యటించారు. మంథని పట్టణంలో నూతనంగా నిర్మిస్తున్న ఆర్డీవో, ఎమ్మార్వో, మున్సిపల్ భవనాలతో పాటు 50పడకల ప్రభుత్వ ఆసుపత్రి పనులను ఆకస్మికంగా పరిశీలించారు. పనుల నాణ్యత పై ఆరా తీసి వేగవంతం చెయ్యాలని అధికారులను, కాంట్రాక్టర్లను ఆదేశించారు.

## ఇతర పార్టీల పై వ్యతిరేకత.. బీఆర్ఎస్‌లోకి వలసలు

■ రోజురోజుకూ పుంజుకుంటున్న గులాబీ పార్టీ బలం
■ కేటీఆర్ సమక్షంలో బీఆ ర్ఎస్‌లో చేరిన మాదాపూర్ డివిజన్ బీజేపీ మాజీ అధ్యక్షుడు మదనాచారి
■ మాధవరం కృష్ణారావు ప్రోద్బలంతో బొబ్బ నవత రెడ్డి సహకారం తో,శ్రీనివాస్ గౌడ్,రాయల కార్తిక్ సమక్షంలో మాదాపూర్ డివిజన్ లో చేరికలు

**శేరిలింగంపల్లి,ఆగస్ట్ 03(మన సమగ్ర ప్రజావాణి):-** శేరిలింగంపల్లి నియోజకవర్గంలో ఇతర పార్టీలు పై వ్యతిరేకత వ్యక్తమవుతున్న నేపథ్యంలో.బీఆర్ఎస్ పార్టీకి అనూహ్యంగా బలం పెరుగుతోంది.క్షేత్రస్థాయిలో చోటుచేసుకుంటున్న పరిణామాలతో వివిధ పార్టీలకు చెందిన నాయకులు,కార్యకర్తలు ఒక్కొక్కరుగా గులాబీ గూటికి క్యూ కడుతున్నారు.ఈ క్రమంలో బీఆర్ఎస్ పార్టీలోకి వలసలు జోరందుకున్నాయి.తాజాగా మాదాపూర్ డివిజన్ బీజేపీ మాజీ అధ్యక్షుడు శ్రీ మదనాచారి సోమవారం



బీఆర్ఎస్ పార్టీలో చేరారు.కేటీఆర్ చేతుల మీదుగా కూకట్‌పల్లి శాసనసభ్యులు మాధవరం కృష్ణారావు అండదండలతో,బొబ్బ నవత రెడ్డి సహకారం తో,శ్రీనివాస్ గౌడ్ మరియు కార్తిక్ ఆధ్వర్యంలో మాదాపూర్ బీ.జే.పి మాజీ అధ్యక్షుడు మదనాచారి గులాబీ తీర్థం పుచ్చుకున్నారు.బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావు (కేటీఆర్) స్వయంగా ఆయనకు బీఆర్ఎస్ కండువా కప్పి సాదరంగా పార్టీలోకి



ఆహ్వానించారు.నియోజకవర్గంలో పార్టీని మరింత బలోపేతం చేసే దిశగా నాయకులంతా సమన్వయంతో ముందుకు సాగాలని ఈ సందర్భంగా కే. టీ. ఆర్ సూచించారు.ఈ చేరికల కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణ నాయకులు లక్ష్మణ్,నరేందర్ రెడ్డి,అభినంద్,తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థిక సాయం అందించి మానవత్వం చాటిన తోటి మిత్రులు

● మృతి చెందిన సహచరుడి కుటుంబానికి రూ.63 వేల ఆర్థిక సహాయం



**బీర్కూర్ :** బీర్కూర్ మండల కేంద్రానికి చెందిన ఖదీర్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన తమ సహచర మిత్రుడు అబ్దుల్ ఖదీర్ కుటుంబానికి 1989--90 పదో తరగతి బ్యాచ్‌కు చెందిన తోటి మిత్రులు అండగా నిలిచి మానవత్వాన్ని చాటుకున్నారు. మిత్రుని కుటుంబానికి చేయూతనివ్వాలనే ఉద్దేశంతో అందరూ కలిసి విరాళాలు సేకరించి రూ.63 వేల ఆర్థిక సహాయాన్ని సోమవారం ఆయన భార్య, కుమారులకు అందజేశారు.ఈ సందర్భంగా మిత్రులు మాట్లాడుతూ, కుటుంబానికి ఎలాంటి అవసరం వచ్చినా తమకు తెలియజేయాలని, భవిష్యత్తులో కూడా అండగా ఉంటామని భరోసా కల్పించారు.ఈ కార్యక్రమంలో కొట్టూరి సంతోష్, సత్యకిరణ్, ప్రభుదాస్, రమేష్ సింగ్, జానకిరామ్, శేషాద్రి యాదవ్, సంబు రాజు, రషీద్, పెండ్యాల కాశినాథ్, హన్మాండ్లు, వెంకటి, ముస్లిం పెద్దలు, వార్డు సభ్యుడు ఖాజా, సదర్ సాబ్ మొహమ్మద్ రియాజ్ తదితరులు పాల్గొన్నారు

## ప్రజల సమస్యలను సత్వరమే పరిష్కరించాలి.

● జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి

**ఓఇబ్రహీంపట్నం - ఆగస్టు 03 (మన సమగ్ర ప్రజా వాణి)** ప్రజావాణిలో సోమవారం మొత్తం 102 ఫిర్యాదుల వచ్చాయని జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి అన్నారు. రెవెన్యూ శాఖకు 33, ఇతర శాఖలకు 69 వినతులు అర్జీలను పెండింగ్‌లో ఉంచకుండా నిర్దేశిత గడువులోగా పరిష్కరించాలని అధికారులకు ఆదేశించారు. ప్రజా సమస్యల పరిష్కారానికి అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని సూచన సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం లోని సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజల నుంచి మొత్తం 102 ఫిర్యాదులు అందాయి. ఫిర్యాదుదారులు



తమ సమస్యలను జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి దృష్టికి తీసుకువచ్చి వినతిపత్రాలు సమర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజల నుంచి అందుతున్న ప్రతి వినతిని సంబంధిత శాఖల అధికారులు అత్యంత ప్రాధాన్యంతో పరిశీలించి,ఎలాంటి జాప్యం లేకుండా పరిష్కరించాలని ఆదేశించారు. అర్జీలను పెండింగ్‌లో ఉంచకుండా ఎప్పటికప్పుడు సమీక్ష నిర్వహిస్తూ, నిర్దేశిత గడువు లోగా పరిష్కారం చూపాలని సూచించారు.ప్రజా సమస్యల పరిష్కారంలో అధికారులు బాధ్యతా యుతంగా వ్యవహరించాలని తెలిపారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో రెవెన్యూ శాఖకు చెందిన 33, ఇతర శాఖలకు చెందిన 69,మొత్తం 102 దరఖాస్తులు అందాయి.ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్లు చంద్రారెడ్డి, కిరణ్మయి, జిల్లా రెవెన్యూ అధికారి శారద, వివిధ శాఖల జిల్లా అధికారులు, కలెక్టరేట్ సూపరింటెండెంట్లు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## కల్లేపల్లి జెడ్పీ ఉన్నత పాఠశాలకు లయన్స్ క్లబ్ మైక్ సెట్ విరాళం




**బెజ్జంకి,ఆగస్టు 3 (ప్రజావాణి):** సిద్దిపేట జిల్లా బెజ్జంకి మండలంలోని కల్లేపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు బెజ్జంకి లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో లయన్ కచ్చు రాజయ్య సౌజన్యంతో రూ.28 వేల విలువైన మైక్ సెట్‌ను సోమవారం అందజేశారు.ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బిగుల్ల మోహన్, ప్రధానోపాధ్యాయురాలు భారతి మాట్లాడుతూ సమాజ సేవలో లయన్స్ క్లబ్ ఎల్లప్పుడూ ముందుంటుందని కొనియాడారు.ఆరు నెలల క్రితం పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో మైక్ సెట్ లేకపోవడంతో క్లబ్ ప్రతినిధులను సహాయం కోరగా, వెంటనే స్పందించిన లయన్ కచ్చు రాజయ్య మైక్ సెట్‌ను అందజేయడం అభినందనీయమని పేర్కొన్నారు.ఈ సందర్భంగా లయన్ కచ్చు రాజయ్యకు గ్రామ సర్పంచ్, అధ్యాపక బృందం, విద్యార్థులు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షులు జానకి రాములు, కార్యదర్శి చెన్నాడి సుధాకర్ రెడ్డి, క్యాబినెట్ సభ్యులు పుల్లూరు ప్రభాకర్, నారెడ్డి సుదర్శన్ రెడ్డి, చీపురుశెట్టి మోహన్ రెడ్డి, ఎస్ఎంసీ చైర్మన్ మల్లేశ్వరి, పీఎస్ హెడ్‌మాస్టర్ నజీర్, విశ్రాంత ఉపాధ్యాయుడు రోల రాములు, అధ్యాపక బృందం, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## భూభారతి ఎఫ్‌టీఎస్ సిబ్బంది ఆవేదన 7 మంది తొలగింపు ప్రతిపాదనను ఉపసంహరించుకోవాలని విజ్ఞప్తి

● పెండింగ్‌లో ఉన్న 15 నెలల వేతనాలను తక్షణమే విడుదల

**జమ్మికుంటఆగస్టు 3 (ప్రజావాణి)** కరీంనగర్ జిల్లాలోని వివిధ తహసీల్దార్ కార్యాలయాల్లో 2018 సంవత్సరం నుంచి భూభారతి ఫీల్డ్ టెక్నికల్ స్టాఫ్ (ఎఫ్‌టీఎస్)గా విధులు నిర్వహిస్తున్న సిబ్బంది తమ ఉద్యోగ భద్రతపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారుజిల్లాలో ప్రస్తుతం పనిచేస్తున్న 18 మంది ఎఫ్‌టీఎస్ ఆపరేటర్లలో 7 మందిని విధుల నుంచి తొలగించేందుకు చర్యలు చేపడుతున్నారనే సమాచారం నేపథ్యంలో వారు ప్రభుత్వాన్ని వేడుకుంటూ తమ ఆవేదనను వెల్లడించారుఎనిమిదేళ్లుగా రెవెన్యూ శాఖలో భూ రికార్డుల నవీకరణ రిజిస్ట్రేషన్ల ప్రక్రియ సాంకేతిక సమస్యల పరిష్కారం తహసీల్దార్ కార్యాలయాల్లో డిజిటల్ సేవల నిర్వహణ వంటి కీలక బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తిస్తున్నామని సిబ్బంది తెలిపారు. ఈ కాలంలో శాఖకు అవసరమైన సాంకేతిక



సేవలను అందిస్తూ విశేష అనుభవాన్ని సంపాదించామని పేర్కొన్నారు అయితే ప్రస్తుతం తమను పక్కనబెట్టి జూనియర్ అసిస్టెంట్లకు శిక్షణ ఇచ్చి అదే బాధ్యతలు అప్పగించేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయనే వార్తలు తమను తీవ్ర మనోవేదనకుగురిచేస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు అనుభవజ్ఞులైన తమ సేవలను పరిగణనలోకి తీసుకోకుండా ఉద్యోగాల నుంచి తొలగించడం అన్యాయమని అన్నారుఉద్యోగం ఒక్కటే కుటుంబాలకు జీవనాధారంగా ఉన్నందున తొలగింపు నిర్ణయం అమలైతే తమ కుటుంబాలు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొనే పరిస్థితి ఏర్పడుతుందని సిబ్బంది పేర్కొన్నారు. ఇప్పటికే గత 15 నెలలుగా వేతనాలు అందక తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని, అప్పులు చేసి కుటుంబాలను పోషిస్తున్నామని వాపోయారుఈ సందర్భంగా తెలంగాణ ప్రభుత్వం ముఖ్యమంత్రి సంబంధిత ఉన్నతాధికారులు మరియు జిల్లా యంత్రాంగాన్ని ఉద్దేశించి ఎఫ్‌టీఎస్ సిబ్బంది విజ్ఞప్తి చేశారు. ఎనిమిదేళ్లుగా భూ రికార్డుల నిర్వహణలో కీలక పాత్ర పోషించిన తమ సేవలను గుర్తించి, 7 మంది ఉద్యోగులను తొలగించే ప్రతిపాదనను వెంటనే విరమించుకోవాలని కోరారు అలాగే జిల్లాలో పనిచేస్తున్న మొత్తం 18 మంది ఫీల్డ్ టెక్నికల్ సిబ్బందిని యథావిధిగా విధుల్లో కొనసాగించడంతో పాటు పెండింగ్‌లో ఉన్న 15 నెలల వేతనాలను తక్షణమే విడుదల చేసి తమ కుటుంబాలకు అండగా నిలవాలని ప్రభుత్వాన్ని వేడుకున్నారు.

## ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ గురుకులంలో తారాస్థాయికి చేరిన విద్యార్థుల మధ్య వివాదం




**కొత్తగూడ మండల ప్రతినిధి:- ఆగస్టు 03. (మన సమగ్ర ప్రజావాణి):-** మహబూబాబాద్ జిల్లా, కొత్తగూడ మండల కేంద్రం పరిధిలోని పొగుళ్లపల్లి ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూల్ (ఈఎంఆర్ఎస్) గురుకులం లో సీనియర్లు, జూనియర్ల మధ్య చిన్నగా మొదలైన కేబుల్ వివాదం. ఉపాధ్యాయులు, ప్రిన్సిపాల్ నచ్చజెప్పినా వినకుండా క్రమ శిక్షణారాహిత్యంగా ప్రవర్తించడంతో, గొడవకు బాధ్యులైన 11 మంది విద్యార్థులను 15 రోజుల పాటు సస్పెండ్ చేశారు. 15 రోజుల క్రితం నీటి కొరతపై ప్రశ్నించినందుకే కక్ష సాధింపు చర్యగా విద్యార్థుల పై ఈ సస్పెన్షన్ వేటు వేశారని విద్యార్థుల తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు. 15 రోజుల పాటు సస్పెండ్ చేయడం వల్ల విద్యార్థులు చదువు కోల్పోతున్నారని వారి తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. విద్యార్థుల మధ్యన చెలరేగిన చిన్న వివాదం చిలికి చిలికి గాలి వాన లాగా సారా సాయికి చేరిన వివాదం సద్దుమణి ఏది ఇప్పుడు వేచి చూడాల్సిందేనని? కొత్తగూడ మండలవిద్యావేత్తలు,మేధావులు,రాజకీయవిశ్లేషకులు,ప్రజలు నిషితముగా చర్చించుకుంటున్నారు.

## విద్యార్థులు క్రమశిక్షణతో చదువు కొని ఉన్నత లక్ష్యాలను సాధించాలి ఎమ్మెల్యే జీఎస్సార్......

**రేగొండ మండల రిపోర్టర్ ఆగస్టు 03 (మన ప్రజావాణి ):-** జయశంకర్.. భూపాలపల్లి నియోజకవర్గంలోని రేగొండ మండలంలోని లింగాల ఎంజేపీ...పాఠశాలను.. భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు సందర్శించారు.పాఠశాలకు చేరుకున్న ఎమ్మెల్యేకు విద్యార్థులు ఘన స్వాగతం పలికారు.అనంతరం ఎమ్మెల్యే.. పాఠశాలలో విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి, ఆహార నాణ్యత,పరిశుభ్రత తదితర అంశాలను తెలుసుకున్నారు. విద్యార్థులతో ఆత్మీయంగా మాట్లాడి భోజనం రుచిగా ఉందా, మెనూ ప్రకారం ఆహారం అందుతున్నదా అని అడిగి వివరాలు తెలుసుకున్నారు.తదుపరి విద్యార్థులతో కలిసి భోజనం చేసిన ఎమ్మెల్యే.., రోజువారీ మెనూ గురించి అడిగి తెలుసుకుంటూ పోషకాహారం తీసుకోవడం వల్ల కలిగే ప్రయోజనాలను వివరించారు. విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకొని ఉన్నత లక్ష్యాలను సాధించాలని సూచించారు.ఈ



సందర్భంగా పాఠశాలలో విద్యార్థులకు అందుతున్న సౌకర్యాలు, విద్యా ప్రమాణాలపై అధికారులను అడిగి తెలుసుకుని, విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు మెరుగైన వసతులు



కల్పించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని ఎమ్మెల్యేపేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేవెంట జిల్లా అడిషనల్ కలెక్టర్ శ్రీమతి విజయలక్ష్మి,ఎంపీడీవో వెంటేశ్వరరావ్,ఎమ్మార్వో శ్వేతారావు, పాఠశాల ఉపాధ్యాయులు, భూపాలపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్.. గుశీటోజు కిష్టయ్య.., పి.ఎ.సి.ఎస్ చైర్మన్ విజ్ఞన్ రావు.. తదితరులు పాల్గొన్నారు.

# రసాయన కల్లు వద్దు - సహజ కల్లు ముద్దు: ఎక్సైజ్ అధికారులు

**చిలిపిచెడ్.ఆగస్టు 3 ప్రజావాణి:** చిలిపిచెడ్ మండలం జగ్గంపేట గ్రామంలో సోమవారం ఎక్సైజ్ శాఖ అధికారుల ఆధ్వర్యంలో ఈత మొక్కల నాటు కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. గ్రామంలో పర్యావరణ పరిరక్షణతో పాటు సహజ కల్లు వినియోగంపై అవగాహన కల్పించే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. ఎక్సైజ్ అధికారులు రైతులు, గ్రామస్తులతో కలిసి గ్రామంలోని ఖాళీ ప్రదేశాల్లో పెద్ద ఎత్తున ఈత మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఎక్సైజ్ అధికారులు మాట్లాడుతూ ప్రస్తుతం కొంతమంది రసాయనాలు, కృత్రిమ పదార్థాలతో కల్లును తయారు చేస్తున్నారని, అలాంటి కల్లు తాగడం వల్ల ఆరోగ్యానికి తీవ్ర నష్టం కలుగుతుందని హెచ్చరించారు. ఈత చెట్టు నుండి



సహజంగా వచ్చే కల్లు మాత్రమే ఆరోగ్యకరమని, దానిని మాత్రమే సేవించాలని రైతులకు సూచించారు. "ప్రతి రైతు తన పొలంలో, ఇంటి చుట్టూ కనీసం 10 ఈత మొక్కలు నాటాలి. ఈత చెట్లు పెంచడం వల్ల ఒకవైపు పర్యావరణానికి మేలు జరుగుతుంది. మరోవైపు సహజ కల్లు ద్వారా గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు కూడా ఊతం లభిస్తుంది" అని అధికారులు తెలిపారు. గ్రామస్తులంతా ఈ కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొని మొక్కలు నాటారు. ఇకపై ప్రతి సంవత్సరం ఈత మొక్కల నాటు కార్యక్రమాన్ని కొనసాగిస్తామని గ్రామ సర్పంచ్ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ప్రవంతి రాందాస్ గౌడ్, గ్రామ పెద్దలు లింగమయ్య, రామా గౌడ్, గ్రామ కార్యదర్శి యాదగిరి, ఎక్సైజ్ సిబ్బంది మరియు పెద్ద సంఖ్యలో గ్రామస్తులు పాల్గొన్నారు.

# దేవిరెడ్డి లక్ష్మారెడ్డికి సూర్యాపేట జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి బాధ్యతలు

- ఎమ్మెల్యే పద్మావతి చేతుల మీదుగా నియామక పత్రం స్వీకరణ
- మంత్రి ఉత్తమ్ కుమా ర్ రెడ్డి, పార్టీ అధిష్ఠానానికి లక్ష్మారెడ్డి కృతజ్ఞతలు

**సూర్యాపేట, చింతలపాలెం ఆగస్టు 3 ( ప్రజావాణి):**సూర్యాపేట జిల్లా కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శిగా చింతలపాలెం మండలం గుడిమల్లాపురం గ్రామానికి చెందిన దేవిరెడ్డి లక్ష్మారెడ్డి నియమితులయ్యారు. తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (టీపీసీసీ) అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ ఆమోదంతో జిల్లా కాంగ్రెస్ కమిటీ ప్రతిపాదన మేరకు ఈ నియామకం జరిగింది. ఈ మేరకు జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు గుడిపాటి నర్సయ్య నియామక పత్రాన్ని విడుదల చేశారు. అనంతరం దేవిరెడ్డి లక్ష్మారెడ్డి కోదాడ ఎమ్మెల్యే పద్మావతి చేతుల మీదుగా తన నియామక పత్రాన్ని స్వీకరించారు. పార్టీని క్షేత్రస్థాయిలో మరింత



బలోపేతం చేయడంతో పాటు ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని ఈ సందర్భంగా పార్టీ నాయకత్వం ఆయనకు సూచించింది.

రెండోసారి బాధ్యతలు దక్కడంపై హర్షం:

ఈ సందర్భంగా దేవిరెడ్డి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ, తన రాజకీయ ప్రస్థానంలో 2009లో యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రటరీగా, 2014-2018 మధ్య ఉమ్మడి నల్లగొండ జిల్లా కాంగ్రెస్ కమిటీ జనరల్ సెక్రటరీగా సేవలు అందించానని గుర్తుచేశారు. 2019లో సూర్యాపేట జిల్లా కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శిగా పనిచేసిన తనకు, ఇప్పుడు వరుసగా రెండోసారి అదే బాధ్యతలు అప్పగించడం తనపై పార్టీ ఉంచిన నమ్మకానికి నిదర్శనమన్నారు. ఈ అవకాశాన్ని కల్పించిన టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, రాష్ట్ర నీటిపారుదల ఒ పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, జిల్లా అధ్యక్షుడు గుడిపాటి నర్సయ్య, కోదాడ ఎమ్మెల్యే పద్మావతికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ముఖ్యంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సహకారానికి ధన్యవాదాలు తెలుపుతూ... గ్రామస్థాయి నుంచి కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేసేందుకు నిరంతరం కృషి చేస్తానని లక్ష్మారెడ్డి పేర్కొన్నారు.

# గీతన్నల హామీలను ప్రభుత్వం వెంటనే అమలు చేయాలి

- కేజీకేఎస్ రాష్ట్ర అధ్యక్షులు ఎంవీ రమణ
- తేండగా ఉంటా :గోపా డివిజన్ అధ్యక్షులు సమ్మిగౌడ్

**ప్రజావాణి,ఇనుగుర్తి:**గీత కార్మికుల హక్కులు, సంక్షేమం, సమస్యల పరిష్కారం కోసం కల్లు గీత కార్మిక సంఘం (కేజీ కేఎస్) ఆధ్వర్యంలో చేపట్టిన "అమరుల యాదిలో.. గీతన్నల చైతన్య యాత్ర" సోమవారం ఇనుగుర్తి మండల కేంద్రానికి చేరుకుంది. ఈ సందర్భంగా ఇనుగుర్తి కల్లు గీత కార్మిక సొసైటీ అధ్యక్షులు ఉమ్మగాని మల్లయ్య ఆధ్వర్యంలో రాష్ట్ర అధ్యక్షులు ఎంవీ రమణ కల్లు గీత కార్మిక సంఘం జెండాను ఆవిష్కరించారు. స్థానిక డా. బి.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి, గౌడ సమాజ సేవకుడు స్వర్గీయ కీర్.శే.గండు ఐలయ్య విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం జరిగిన సభలో రాష్ట్ర అధ్యక్షులు ఎంవీ రమణ మాట్లాడుతూ, గీత కార్మికులు ఎదుర్కొంటున్న



సమస్యలను ప్రభుత్వం అత్యవసరంగా పరిష్కరించాలని డిమాండ్ చేశారు. గ్రామస్థాయిలో గీత కార్మికుల సమస్యలను తెలుసుకొని ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లడమే ఈ చైతన్య యాత్ర ప్రధాన ఉద్దేశమని తెలిపారు. గీత కార్మికుల ఎక్స్‌గ్రేషియాను రూ.5 లక్షల నుంచి రూ.10 లక్షలకు పెంచుతూ ఇచ్చిన హామీని వెంటనే అమలు చేయాలని, పెండింగ్‌లో ఉన్న ఎక్స్‌గ్రేషియా బకాయిలను విడుదల తదితర డిమాండ్లను వెంటనే పరిష్కరించాలన్నారు.

గీతన్నలకు అండగా ఉంటా: సమ్మమ్మిగౌడ్

కేజి కేఎస్ డిమాండ్లను స్థానిక ఎమ్మెల్యే డా. భూక్యా మురళి నాయక్, మహబూబాబాద్ ఎంపీ పోరిక బలరాం నాయక్, డీసీసీ అధ్యక్షురాలు ఉమా మురళి నాయక్ సహకారంతో రాజ్యసభ సభ్యులు వేం నరేందర్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి, ముఖ్యమంత్రి వద్ద పరిష్కారానికి కృషి చేస్తానని గోప డివిజన్ అధ్యక్షులు చిలువేరు సమ్మిగౌడ్ హామీ ఇచ్చారు. కార్యక్రమం లో మాజీ ఎమ్మెల్సీ గండు సావిత్రమ్మ,పిఎసిఎస్ చైర్మన్ దీకొండ వెంకన్న గౌడ్, కేజీ కేఎస్ జిల్లా అధ్యక్ష,కార్యదర్శులు గౌని వెంకన్న, యమగాని వెంకన్న, మండల అధ్యక్షులు, కార్యదర్శులు బబ్బురి ఉప్పలయ్య, మోడెం వెంకటేశ్వర్లు ,సొసైటీ అధ్యక్షులు ఉమ్మగాని మల్లయ్య,సీనియర్ గౌడ నాయకులు బైరు అశోక్ గౌడ్,గండు నాగన్న, కౌండిన్య గౌడ సంక్షేమ సంఘం అధ్యక్షులు కూటికంటి మధువేముల శ్రీనివాస్ ,కల్లు గీత కార్మిక సంఘం కార్మికులు,సభ్యులు పాల్గొన్నారు.

# కలెక్టర్‌కు కాంగ్రెస్ సర్పంచుల వినతి

**రాయపోల్ ఆగస్టు 03(ప్రజావాణి)** సిద్దిపేట జిల్లారాయపోల్ మండలంలో సర్పంచులను భయభ్రాంతులకు గురిచేస్తూ వేధిస్తున్న ఇన్‌చార్జి ఎంపీడీవో శ్రీనివాస్‌పై చర్యలు తీసుకోవాలని కోరుతూ కాంగ్రెస్ పార్టీ సర్పంచులు సిద్దిపేట జిల్లా కలెక్టర్ కె. హేమావతి కి సోమవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉద్యోగ బదిలీలో శ్రీనివాస్ ములుగు మండల ఎంపీవోగా వెళ్లినప్పటికీ, తిరిగి రాయపోల్ మండల ఇన్చార్జి ఎంపీడీవోగా విధులు నిర్వహిస్తున్నారు. గ్రామాలలో సర్పంచులను వివిధ అంశాలపై భయభ్రాంతులకు గురిచేస్తున్నారని ఆరోపించారు. ముఖ్యంగా ఎన్ఆర్ఈజీఎస్ పనులకు సంబంధించిన నిధుల విషయంలో రాంసాగర్, ముంగిస్ పల్లి, అంకిరెడ్డిపల్లి గ్రామ పంచాయతీల్లో నిధుల దుర్వినియోగం జరిగిందని వారు ఆరోపించారు. ఈ విషయంపై ఎంపీడీవోను ప్రశ్నించినప్పుడు తమను భయపెడుతూ, బెదిరింపులకు పాల్పడుతున్నారని సర్పంచులు కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. గ్రామ పంచాయతీల్లో అభివృద్ధి పనులు సక్రమంగా జరిగేలా చూడటంతోపాటు, నిధుల



వినియోగంపై సమగ్ర విచారణ చేపట్టి, ఆరోపణలు నిజమని తేలితే బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని వారు కలెక్టర్‌ను కోరారు. సర్పంచులు స్వేచ్ఛగా విధులు నిర్వహించేలా చర్యలు తీసుకుని తమకు విముక్తి కల్పించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో అంకిరెడ్డి పల్లి సర్పంచ్ సిద్ధం శశికాంత్, తిమ్మక్ పల్లి సర్పంచ్ అశోక్‌రెడ్డి, రామారం సర్పంచ్ ఉషిగారి స్వామి, టెంకంపేట్ సర్పంచ్ ఎడెల్లి వాసుదేవ్, లింగారెడ్డి పల్లి సర్పంచ్ కొత్తపల్లి స్వామి, మైనారిటీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మహమ్మద్ ఇక్బాల్, కాంగ్రెస్ నాయకులు తూర్పు రవి, అప్సర్ తదితరులు పాల్గొన్నారు. ఎంపీడీవో వివరణ ఈ ఆరోపణలపై ఎంపీడీవో శ్రీనివాస్‌ను వివరణ కోరగా.. తనపై చేసిన ఆరోపణలను ఆయన ఖండించారు. కొందరు మహిళా సర్పంచుల భర్తలను అధికారిక సమావేశాలకు అనుమతించకుండా, ఎన్నికైన ప్రజాప్రతినిధులైన సర్పంచులనే సమావేశాల్లో పాల్గొనాలని సూచించినందుకే తనపై తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని తెలిపారు. ప్రభుత్వ నిబంధనలు, ప్రోటోకాల్‌ను కచ్చితంగా అమలు చేస్తున్నందుకే కొందరు అసత్య ప్రచారం చేస్తున్నారని అన్నారు. మండలంలో పారదర్శకంగా, నిబద్ధతతో విధులు నిర్వహిస్తున్నానని, తనపై వచ్చిన ఆరోపణల్లో ఎలాంటి వాస్తవం లేదని స్పష్టం చేశారు.

# పలాస ప్రైవేట్ కాలేజీల్లో బడి విద్యార్థులకు భద్రత లేదా,?

- నిబంధనలు పాటించకుండా ఇక్కడ ప్రైవేటు జాలేజీల్లో నడుస్తున్నాయి.
- క్రీడా స్టలాలు.లేకుండా ఇక్కడ లేకుండా కాలేజీలు నడుస్తున్నాయి.
- తాగునీరూ, మరుగు దొడ్లు ఇక్కడ లేవని విద్యార్థులు అంటున్నారు..

**పలాస ప్రజావాణి ప్రతినిధి** శ్రీకాకుళం జిల్లాలోని పలాస జంట పట్టణాల్లో నీ ప్రైవేట్ కాలేజీల్లో సర్కారు అనుమతిను లేకుండా విద్య వ్యాపారం సాగుతుంది. విద్యాశాఖ అనుమతులు ప్రకారము ఫీజులు వసూలు చేయాల్సి ఉండగా అందుకు విరుదంగా ఇక్కడ ప్రవేట్ కాలేజీల్లో చదివే విద్యార్థులకు ఆయా కాలేజీలు యజమానులు ముప్పు తిప్పు పెడుతున్నారని ఇక్కడ చర్చ జరుగుతుంది. ఇటీవల ఓ ప్రైవేటు కాలేజీ లో పై తీవ్ర ఆరోపణలు వచ్చిన సంగతి అందరికీ తెలిసినది. విద్యార్థిని పై ఓ కంప్యూటర్ ఆపరేట్ లైంగిక వేధింపులకు పాల్పడిన పరిస్థితి ఉంది. ఇక్కడ.కాలేజీలకు అవసరమైన క్రీడా స్టలాలుట్లేవు కూడా ఇక్కడ లేవు.







అలాగే డ్రిల్ టీచర్లు కూడా ఇక్కడ లేరు అని ఇక్కడ చర్చ జరుగుతుంది అవసరమైన విద్యార్థులకు అవసరమైన మరుగు దొడ్లు ఇక్కడ లేవని విద్యార్థులు అంటున్నారు. నాణ్యత కలిగిన మంచినీటి సదుపాయము లేదని ఇక్కడ విద్యార్థులు అవేదన వ్యక్తము చేస్తున్నారు. అర్హులైన్ ఉపాధ్యాయులు తో విద్యార్థులకు చదువు చెప్పడం లేదని ఇక్కడ చర్చ జరుగుతుంది. 15 వేలు రూపాయలు వరకు ఇక్కడ ఉపాధ్యాయులు కు ఇస్తున్నారు.. ఇది చాలదని అక్కడ పని చేసే వారు ఆగ్రహము వ్యక్తము చేస్తున్నారు..జిల్లా అధికారులు జోక్యం చేసుకొని విద్యార్థులకు న్యాయము చేయాలని బాదితులు కోరుతున్నారు...

# మహిళలపై దుర్భాషలాడిన ఎస్సై రవికుమార్ ను సస్పెండ్ చేయాలి

- చరవాణి ద్వారా ఎస్పీకి ఫిర్యాదు, సర్కిల్ ఇన్స్పెక్టర్ కు రాతపూర్వక ఫిర్యాదు



**తొర్రూర్ ఆగస్టు 3(ప్రజావాణి)** దంతాలపల్లి మండలం దొనకొండ గ్రామంలో అంగన్వాడి ని టీచర్ ఆవుల మంజుల, హెల్పర్ వెంకటలక్ష్మి అంగన్వాడి సెంటర్ పనిచేస్తున్న సమయంలో మహిళలమైన మమ్ములను వేధింపులకు గురి చేస్తున్న వ్యక్తిపై దంతాలపల్లి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా దంతలపెల్లి ఎస్సై రవి కుమార్ మహిళలని కూడా చూడకుండా దుర్భాషలాడుతూ నిలబెట్టి అవమానపరుస్తూ పోలీస్ స్టేషన్ ఆయన చాంబర్ మమ్మల్ని మా భర్తలని నానా బూతులు తిడుతూ అవమానపరిచిన విషయంపై సంబంధిత జిల్లా ఎస్పీ కార్యాలయానికి చరవాణి ద్వారా ఫిర్యాదు చేయడం అనంతరంతొర్రూర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ గణేష్ కు పిటిషన్ ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా బాధిత మహిళలు మాట్లాడుతూ మమ్మల్ని వేధించిన వ్యక్తిపై కేసు పెట్టమని అడిగితే మీపై మీ భర్తలపై కేసు పెడతానని మీరేమన్నంత శుద్ధ పూసల అని అనుచిత వ్యాఖ్యలు చేసి అవమానపరిచి మహిళలమైన మమ్ములను , మా భర్తను తొక్కి చంపుతానంటూ బహిరంగ అందరి ముందు అవమానపరిచి మా మనోభావాలు దెబ్బతీసిన ఎస్సై సస్పెండ్ చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని లేకపోతే మాకు ఆత్మ అత్యల్లే శరణ్యమని వారు తెలియజేశారు.

# సకాలంలో పరిశ్రమలకు అనుమతులు ఇవ్వాలి...

- యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి.



**ఆగస్టు 03 యాదాద్రి భువనగిరి జిల్లా మన ప్రజావాణి జిల్లా ప్రతినిధి పెంట బాలరాజు:**జిల్లాలో పరిశ్రమల ఏర్పాటుకు సకాలంలో అనుమతులు ఇవ్వాలని కలెక్టర్ అనురాగ్ జయంతి అన్నారు. సోమవారం రోజు మినీ మీటింగ్ హాల్ లో టీజి ఐపాస్ కమిటీ సభ్యులతో ఏర్పాటు చేసిన సమీక్షా సమావేశం లో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ హెచ్ఎండిఏ , పీసీబీ అధికారులు పెండింగ్ లో ఉన్న వాటిని వెంటనే క్లియర్ చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. డిఐపిసిలో భాగంగా 7 మంది యస్. టి లబ్ధిదారులకు రాయితీ , నాలుగు పరి శ్రమలకు సంబంధించి రా మెటీరియల్ మంజూరీ కి ఆమోదించడం జరిగింది. 7 మంది ఎస్టీ లబ్ది దారులకు దాదాపు 17.5 లక్షల రాయితీ మంజూరీ కమిటీ సభ్యులతో చర్చించి అమోదించడం జరిగిందని తెలిపారు. ఈ సమావేశంలో పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ రవీందర్ , ట్రాన్స్పోర్ట్ అధికారి నరేష్ , సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# గోరుకొత్తపల్లి మండల అభివృద్ధి పనులను వేగవంతం చేయాలి: ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు....





**గోరుకొత్తపల్లి మండల రిపోర్టర్ ఆగస్టు03 (మన ప్రజావాణి):-**భూపాలపల్లి నియోజకవర్గంలోని గోరుకొత్తపల్లి మండల ఎంపీడీవో కార్యాలయంలో గోరి కొత్తపల్లి మండల సంక్షేమ పథకాల అమలు, గ్రామ పంచాయతీల అభివృద్ధి పనులపై నిర్వహించిన మండల స్థాయి సమీక్ష సమావేశానికి భూపాలపల్లి ఎమ్మెల్యే.... గండ్ర సత్యనారాయణ రావు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే...మండలంలోని ప్రతి శాఖ సంక్షేమ పథకాల అమలు తీరుపై అధికారులతో సమీక్ష నిర్వహించి, గ్రామ పంచాయతీల్లో పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. అలాగే ప్రతి గ్రామ అవసరాలను గుర్తించి, సర్పంచులతో సమన్వయం చేసుకుంటూ కార్యాచరణ రూపొందించి గ్రామాభివృద్ధికి ప్రాధాన్యత ఇవ్వాలని మండల స్థాయి అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ విజయలక్ష్మి (లోకల్ బాడీస్), మార్కెట్ కమిటీ చైర్మన్ గుశీటోజు కిష్టయ్య, పాక్స్ చైర్మన్ నడిపెల్లి విజ్జ న్ రావు, మండల స్థాయి అధికారులు, గ్రామ సర్పంచులు, పాల్గొన్నారు

# ఓ బి సి మోర్చా జిల్లా ఉపాధ్యక్షులుగా మూర్తి శంకర్



**చిన్న శంకరంపేట,ఆగస్టు 03, మన ప్రజావాణి:** మెదక్ జిల్లా బిజెపి కార్యాలయంలో భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షులు వాల్దాస్ మల్లేశం గౌడ్ ఆధ్వర్యంలో బిజెపి ఓబీసీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులుగా చిన్నశంకరంపేట మండల పరిధిలోని శాలిపేట గ్రామానికి చెందిన భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు మూర్తి శంకర్ నూ రెండోసారి నియమించడం జరిగింది. అనంతరం మూర్తి శంకర్ మాట్లాడుతూ నాపై నమ్మకం ఉంచి రెండవసారి ఓబీసీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులుగా బాధ్యతలు ఇచ్చినందుకు బిజెపి జిల్లా అధ్యక్షులకు,మండల పార్టీ పార్టీ నాయకులకు కృతజ్ఞతలు తెలిపాడు. అలాగే పార్టీ ఇచ్చిన నియమ నిబంధనలను కట్టుబడి ఉండి పార్టీ బలే పోతే అని కృషి చేస్తానని తెలియజేయడం జరిగింది. బిజెపి పార్టీ మండలంలో బలోపేతం కావడానికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు.ం

# ఆత్మీయ అభినందన సభ

- ముఖ్య అతిథిగా విచ్చేసిన పంచాయతీరాజ్, స్త్రీ శిశు సంక్షేమ శాఖల మంత్రి ధనుసరి అనసూయ సీతక్క



**గంగారం మండల ప్రతినిధి:- ఆగస్టు 03. (మన సమగ్ర ప్రజావాణి):-** మహబూబాబాద్ జిల్లా, గంగారం మండలంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఆత్మీయ అభినందన సభ నిర్వహించారు. ఈ కార్యక్రమం లో మంత్రి సీతక్క.. నూతన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ముడిగ వీరభద్ర పోతయ్య కు పుష్పగుచ్ఛం అందచేసి శుభాకాంక్షలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీకి 7 ఏండ్లు సేవలు అందించిన గంగారం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు జాడి వెంకటేశ్వర్లు కు శాలువ తో సత్కరించి, వారి ఆధ్వర్యం లో కాంగ్రెస్ పార్టీకి గొప్ప విజయాలు అందించారని, అభివృద్ధిలో భాగంగా పలు సమస్యల పై మా దృష్టికి తీసుకువచ్చి, గంగారం ప్రాంత అభివృద్ధి కి చేసిన సేవలు అజరామరం అని అభినందించారు. ఒకరికొకరు పార్టీ కార్యక్రమాల్లో భాగంగా చర్చించి ప్రజలకు ఉపయోగపడే పనులను ముందుండి నడిపించాలని, మునుముందు ఉన్నత స్థాయిలో మీరు చేసే పనులను బట్టి అధిష్టానం పదవులను ఇస్తుందన్నారు. మండలంలో ప్రతి నిరుపేద కుటుంబానికి ఇందిరమ్మ ఇళ్లు ఇస్తామని అన్నారు. ప్రతి వితంతు మహిళ కు పింఛన్లు అందిస్తాము హామీ ఇచ్చారు.

## రైతులకు శుభవార్త.. ఖరీఫ్ పంటల బీమా గడువు పొడిగింపు



**అమరావతి, ఆగస్టు 3 :** రైతులకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం శుభవార్త తెలిపింది. ఖరీఫ్ పంటల బీమా గడువును పొడిగిస్తున్నట్లు ప్రకటించింది. ఖరీఫ్ పంటలకు బీమా నమోదు గడువును మరో 15 రోజులు పొడిగించినట్లు స్పష్టం చేసింది. జులై 31వ తేదీతో ముగియాల్సిన గడువుకు మరో 15 రోజులపాటు అవకాశం కల్పించినట్లు వెల్లడించింది. ప్రకృతి వైపరీత్యాలు, వరదలు, వర్షాభావం వల్ల పంట నష్టాలకు బీమా రక్షణ కల్పిస్తున్నట్లు ఏపీ ప్రభుత్వం స్పష్టం చేసింది. రూ. 1 ప్రీమియంతో అన్నదాతలకు పంటల బీమా సౌకర్యం కల్పిస్తున్నట్లు ఏపీ సర్కార్ వివరించింది. ఇప్పటికి కూడా నమోదు చేసుకోని రైతులు వెంటనే బీమా నమోదు చేసుకోవాలని సూచించింది. సాగు చేసిన ప్రతి ఎకరానికి బీమా నమోదు చేసుకోవాలని విజ్ఞప్తి చేసింది. బ్యాంకులు, సీఎస్సీ కేంద్రాలు, రైతు సేవా కేంద్రాలు, చీజఞా మొబైల్ యాప్‌ల ద్వారా నమోదు చేసుకోవచ్చని ఏపీ ప్రభుత్వం పేర్కొంది.

## కోనసీమ లంకల్లో కన్నీళ్లు – ఇంకా జలదిగ్బంధంలోనే పలు గ్రామాలు

**కోనసీమ జిల్లా:** ఎగువ నుంచి గోదావరి ప్రవాహం క్రమేపి తగ్గుతున్నా కోనసీమ లంక గ్రామాల్లో మాత్రం వరద కన్నీళ్లు తెప్పిస్తోంది. గోదావరి, వృద్ధ గోదావరి, వశిష్ట, వైనతేయ నదీపాయలు ఉద్ధృతంగా ప్రవహిస్తుండటంతో అనేక లంక గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి. మరి కొన్ని లంక గ్రామాల్లో ఇళ్లను గోదావరి చుట్టుముట్టింది. వరదలో వాణిజ్యపంటలు దెబ్బతిని రైతులు లబోదిబోమంటున్నారు. ముంపు ప్రాంతాల్లో సహాయక శిబిరాలు: గోదావరి శాంతిస్తోంది. భద్రాచలం వద్ద నిన్న 55 అడుగులను దాటి ప్రవహించిన వరద ఈరోజు 45 అడుగుల దిగువకు చేరింది. క్రమంగా ఉద్ధృతి తగ్గుతూ వస్తోంది. ప్రస్తుతం ధవళేశ్వరం వద్ద 10 లక్షల క్యూసెక్కులకు పైగా వరదను దిగువకు విడుదల చేస్తున్నారు. బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలోని లంక గ్రామాలు మాత్రం ఇంకా



జలదిగ్బంధంలోనే ఉన్నాయి. అనేక లంక గ్రామాలకు రాకపోకలు స్తంభిం చాయి. ముంపు ప్రాంతాల్లో సహాయక శిబిరాలు ఏర్పాటు చేసి అవసరమైన సౌకర్యాలు కల్పిస్తున్నారు. ముంపు బారిన లంక గ్రామాలు : కోనసీమ జిల్లా ముమ్మిడివరం నియోజకవర్గంలో లంక గ్రామాలు ముంపు బారిన పడ్డాయి. గురజాపులంక వెళ్లే ప్రధాన రహదారి నీట మునిగింది. కూనలంక, లంకాఫ్ ఠాణేలంక, లంకాఫ్ గేదెల్లంకలో అంతర్గత రహదారులు వరదలో కలిసిపోయాయి. ఇళ్లను గోదావరి చుట్టుముట్టింది. కొబ్బరితోటలో నిలువ ఉంచిన కొబ్బరిని రైతులు గట్లకు తరలించారు. పి. గన్నవరం మండలం జి. పెదపూడిలంక వద్ద వశిష్ట గోదారి నదిపై నిర్మిస్తున్న వంతెనను తాకుతూ వరద ప్రవహిస్తోంది. జి. పెదపూడిలంక, బూరుగులంక, అరిగెలవారిపేట, ఉడుముడి లంక గ్రామాల ప్రజలు పడవలను ఆశ్రయించి రాకపోకలు సాగిస్తున్నారు. ఊడిమూడి ఏటిగట్టు దిగవన. గోదావరి పోటెత్తడంతో పేదల పూరి గుడిసెలు మునిగిపోయాయి. గౌతమి, వృద్ధ గౌతమి, వశిష్ట, వైనతేయ గోదావరి నదీపాయలు పోటెత్తి ప్రవహిస్తున్నాయి. కనకాయలంక, అయోధ్యలంక, మర్రిమూలపుచ్చలంక, రావిలంక, ఆనగారిలంక, పెదమలంక, ఉడిమూడిలంక, జి. పెదపూడిలంక, బూర్గులంక, అరిగెలవారిపేట, అద్దంకివారి లం క, అయినవిల్లిలంక వీరవల్లిపాలెం గ్రామాల ప్రజలు మర పడవలను ఆశ్రయించి రాకపోక లు సాగిస్తున్నారు. పడవలపై రాకపోకలు: కోనసీమ జిల్లా అయినవిల్లి, కొత్తపేట, కపిలేశ్వరపురం మండలాల్లోని గ్రామాలు వరద నీటిలో చిక్కుకున్నాయి దీంతో రాకపోకలు స్తంభించాయి. అయినవిల్లిలోని లంక గ్రామాలతో పాటు కొత్తపేట మండలం వానపల్లిలంక, కపిలేశ్వరపురం మండలం అద్దంకివారిలంక ప్రాంతాల్లో గోదావరి ఉద్ధృతి ఎక్కువగా ఉండటంతో స్థానికులు పడవలపై రాకపోకలు సాగిస్తున్నారు. ముక్తేశ్వరంలోని ఎదురుబిడియం కాజ్వేను వరద ముంచెత్తింది. రెవెన్యూ అధికారులు పడవల్ని ఏర్పాటు చేశారు. వరద ఉద్ధృతి తగ్గేవరకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

## మార్కెట్లో నకిలీ 'వైజాగ్ టీఎంటీ' కడ్డీలు – ఆర్ఐఎన్ఎల్ హెచ్చరిక

**అమరావతి, ఆగస్టు 3 :** సొంతింటి కలను నిజం చేసుకునేందుకు ఇల్లు కడుతున్నారా? భవన నిర్మాణాలకు వాడే స్టీల్ కొనుగోలు చేస్తున్నారా? అయితే మీరు కచ్చితంగా అప్రమత్తం కావాల్సిందే. మార్కెట్లో అత్యంత ప్రజాదరణ పొందిన, నమ్మకమైన బ్రాండ్ 'వైజాగ్ టీఎంటీ' పేరుతో నకిలీ స్టీల్ కడ్డీలు విచ్చలవిడిగా చలామణి అవుతున్నాయి. ఈ మేరకు విశాఖపట్నం ఉక్కు కర్మాగారానికి (విశాఖ స్టీల్ ప్లాంట్) చెందిన కార్పొరేట్ సంస్థ రాష్ట్రీయ ఇస్పాత్ నిగమ్ లిమిటెడ్ (ఆర్ఐఎన్ఎల్) ఖాతాదారులకు, ప్రజలకు హెచ్చరికలు జారీ చేసింది. నకిలీ ఉత్పత్తుల పట్ల ప్రజలు, బిల్డర్లు, కాంట్రాక్టర్లు అప్రమత్తంగా ఉండాలని సూచించింది. నాసిరక ం ప్యాకింగ్ : విశాఖ ఉక్కు కర్మాగారానికి చెందిన ప్రతిష్టాత్మక బ్రాండ్ 'వైజాగ్ టీఎంటీ'. దీనికి మార్కెట్లో ఎంతో విశ్వసనీయత ఉంది. దీన్ని ఆసరాగా చేసుకుని కొందరు కేటుగాళ్లు మోసాలకు పాల్పడుతున్నారు. వైజాగ్ టీఎంటీ పేరుతో నకిలీ, నాసిరకం స్టీల్ కడ్డీలను విక్రయిస్తున్నట్లు సంస్థ దృష్టికి వచ్చింది. ప్యాకింగ్



విషయంలోనూ వినియోగదారులను తప్పుదోవ పట్టిస్తున్నారు. అచ్చం వైజాగ్ స్టీల్ తరహాలోనే ప్యాకింగ్ చేస్తూ మోసం చేస్తున్నారు. ఈ విషయాన్ని ఆర్ఐఎన్ఎల్ యాజమాన్యం తీవ్రంగా పరిగణించింది. ఇలాంటి మోసపూరిత ముఠాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కోరింది. ప్రమాదంలో భవనాల భద్రత : ఇల్లు, వాణిజ్య దాయాలు లేదా ఇతర మౌలిక సదుపాయాల నిర్మాణంలో స్టీల్ పాత్ర అత్యంత కీలకం. నకిలీ బ్రాండ్లతో వస్తున్న నాసిరకం స్టీల్ కడ్డీలు నాణ్యతా ప్రమాణాలకు అనుగుణంగా ఉండవు. ఇవి బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్ (బీఐఎస్) నిబంధనలకు పూర్తిగా విరుద్ధంగా ఉంటాయి. వీటిని వాడటం వల్ల నిర్మాణాల భద్రత, బలం దెబ్బతింటాయి. భవిష్యత్తులో భవనాలు కూలిపోయే ప్రమాదం కూడా ఉంటుంది. మన్నిక లేని ఈ నకిలీ కడ్డీలను కొనుగోలు చేసి ప్రాణాల మీదకు తెచ్చుకోవద్దని అధికారులు హెచ్చరిస్తున్నారు.'అసలైన వైజాగ్ టీఎంటీని మాత్రమే కొనండి' : వినియోగదారులు, కాంట్రాక్టర్లు స్టీల్ కొనుగోలు చేసేటప్పుడు అత్యంత అప్రమత్తంగా ఉండాలి. కేవలం ఒరిజినల్ ఉత్పత్తులను మాత్రమే కొనుగోలు చేయాలి. ప్రతి అసలైన టీఎంటీ కడ్డీపై 'వైజాగ్ టీఎంటీ' అనే బ్రాండ్ పేరు స్పష్టంగా ముద్రించి ఉంటుంది. కొనుగోలు చేసే సమయంలో ప్రతి కడ్డీపై ఈ మార్కు ఉందో లేదో ఒకటికి రెండుసార్లు సరిచూసుకోవాలి. నమ్మకమైన, అధికారిక డీలర్ల వద్ద మాత్రమే స్టీల్ కొనుగోలు చేయడం ఉత్తమమని సంస్థ సూచిస్తోంది. సందేహాలుంటే ఇక్కడ సంప్రదించండి : కొనుగోలుదారులు తాము కొంటున్న స్టీల్ అసలైనదో, నకిలీదో తెలుసుకోవడానికి ఆర్ఐఎన్ఎల్ ప్రత్యేక మార్గదర్శకాలు జారీ చేసింది. ఒరిజినల్ ఉత్పత్తుల కొనుగోలు కోసం లేదా నకిలీ ఉత్పత్తుల నిర్ధారణ కోసం దగ్గర్లోని ఆర్ఐఎన్ఎల్ బ్రాంచ్ ఆఫీసు లేదా మార్కెటింగ్ కార్యాలయాన్ని సంప్రదించవచ్చు. బ్రాంచ్ సేల్స్ ఆఫీసుల వివరాలు, సంబంధిత అధికారుల కాంటాక్ట్ నంబర్లను సంస్థ అధికారిక వెబ్ సైట్ పొందుపరిచారు. ఈ వెబ్ సైట్ లోని 'మార్కెటింగ్' విభాగంలోకి వెళ్లి 'నెట్ వర్క్' ఆప్షన్ ద్వారా పూర్తి వివరాలు తెలుసుకోవచ్చని ఆర్ఐఎన్ఎల్ కార్పొరేట్ కమ్యూనికేషన్స్ డీజీఎం జే. ఒక ప్రకటనలో స్పష్టం చేశారు.

## అలర్ట్.. రానున్న మూడు గంటల్లో ఏపీలో పిడుగులతో కూడిన వర్షాలు



**అమరావతి, ఆగస్టు 3 :** రానున్న మూడు గంటల్లో ఆంధ్రప్రదేశ్‌లోని పలు జిల్లాల్లో పిడుగుపాటుతో కూడిన వర్షాలు పడే అవకాశం ఉందని ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ అధికారులు హెచ్చరికలు జారీ చేశారు. ఈ నేపథ్యంలోనే విజయనగరం, విశాఖపట్నం, అల్లూరిసీతారామరాజు, అనకాపల్లి జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ జారీ చేశారు. ఆరెంజ్ అలర్ట్ జిల్లాల్లో పిడుగులతో కూడిన మోస్తరు వానలు పడతాయని వెల్లడించారు. అరకు, చింతపల్లె, నర్సీపట్నంలో పిడుగులతో కూడిన వర్షాలు కురుస్తాయని తెలిపారు. యలమంచిలి, అనకాపల్లి, విశాఖపట్నం పరిసరాల్లో పిడుగులు పడే అవకాశం ఉందని చెప్పుకొచ్చారు. శ్రీకాకుళం, మన్యం, కాకినాడకు ఎల్లో అలర్ట్ జారీ చేశారు. అలాగే, కోనసీమ, తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి జిల్లాలకు ఎల్లో అలర్ట్ హెచ్చరికలు చేశారు. ఏలూరు, చిత్తూరు, కర్నూలు జిల్లాల్లో తేలికపాటి వర్షాలు పడే సూచనలు ఉన్నాయని వెల్లడించారు. ఎల్లో అలర్ట్ జిల్లాల్లో చెదురుమదురుగా పిడుగులతో కూడిన వానలు కురుస్తాయని తెలిపారు. , పిడుగులు పడే సమయంలో ప్రజలు చెట్ల కింద నిలబడవద్దని సూచించారు. అత్యవసరమైతే తప్ప బయటకు వెళ్లవద్దని ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ అధికారులు విజ్ఞప్తి చేశారు.

## మంత్రి సుభాశ్ చొరవ.. ఆ వ్యాధితో బాధపడుతున్న బాలుడికి శస్త్రచికిత్స

**అమరావతి, ఆగస్టు 3 :**




ఫ్యాన్‌కోనీ అనీమియాతో బాధపడుతున్న బాలుడికి అండగా ఏపీ మంత్రి వాసంశెట్టి సుభాశ్ నిలిచారు. రూ. 20 లక్షల బోన్ మ్యారో ట్రాన్స్‌ప్లాంటేషన్‌కు ఏర్పాట్లు పూర్తి చేశారు. హైదరాబాద్ బసవతారకం ఆస్పత్రిలో చరణ్ తేజ పవన్‌కు శస్త్రచికిత్స నిర్వహించనున్నారు. బోన్ మ్యారో దాత నుంచి సేకరణ ప్రక్రియ విజయవంతమైంది. పేద కుటుంబానికి సహాయం అందించేందుకు మంత్రి ప్రత్యేక చొరవ తీసుకున్నారు. దాతలు, సేవా సంస్థల సహకారంతో చికిత్సకు నిధులను మంత్రి సుభాశ్ సమీకరించారు. సహారా హెల్త్ అండ్ డెవలప్‌మెంట్ సొసైటీ నుంచి రూ. 2 లక్షల ఆర్థిక సాయం అందజేశారు. ఈ చికిత్సలో భాగమైన వైద్యులు, ఆస్పత్రి యాజమాన్యానికి మంత్రి కృతజ్ఞతలు తెలిపారు. బోన్ మ్యారో ట్రాన్స్‌ప్లాంటేషన్ విజయవంతం కావాలని ఆకాంక్షించారు. చరణ్ తేజ పవన్ పూర్తిగా కోలుకోవాలని భగవంతుడిని మంత్రి సుభాశ్ ప్రార్థించారు.

## అత్యాధునిక సదుపాయాలు – అనుభవజ్ఞులైన వైద్యులు

**రాజమహేంద్రవరంటీ** కార్పొరేట్ హంగులు, అత్యాధునిక సదుపాయా లు, అనుభవజ్ఞులైన వైద్యులు కంటికి రెప్పలా చూసుకునే సిబ్బంది. ఈ మాటలు వింటుంటే అదేదో ప్రైవేటు ఆసుపత్రి అనిపిస్తోంది కదూ? రాజమహేంద్రవరంలో కార్మికలోకానికి వైద్యం కోసం ఈఎస్ఐసీ ఆస్పత్రుల్లో కల్పిస్తున్న సేవలివి. పైసా ఖర్చు లేకుండా పేద కుటుంబ ాలకు ఆరోగ్య భరోసా కల్పిస్తున్న ఆసుపత్రిపై ఈటీవీ భారత్ ప్రత్యేక కథనంఅత్యాధునిక ఆపరేషన్ థియేటర్లు, అధునాతన ప్రయోగశాల లు, లేటెస్ట్ టెక్నాలజీతో కూడిన స్కానింగ్ యంత్రాలు, విశాలమైన వార్డులు. కార్పొరేట్ ఆసుపత్రిని తలదన్నేలా రాజమహేంద్రవరంలోని ఈఎస్ ఐసీ ఆసుపత్రిలో సౌకర్యాలు కల్పించారు. శ్రమ జీవుల ఆరోగ్య పరిరక్షణను ప్రాధాన్యత ఇస్తున్న కూటమి సర్కారు, రాష్ట్రవ్యాప్తంగా ఈఎస్?ఐసీ ఆస్పత్రులను కార్పొరేట్‌కు దీటుగా నిర్మిస్తోంది. 100 పడకలతో : గతంలో 50పడకల ఆస్పత్రి



ఉండగా అది శిథిలావస్థకు చేరడంతో ఆ భవనాన్ని కూల్చివేసి అదే ప్రాంతంలో రూ. 75 కోట్లతో 100 పడకలతో అధునాతన సదుపాయాలతో ఆస్పత్రి నిర్మించారు. కార్పొరేట్ స్థాయిలో ఎల్?ఈడీ దీపాల వెలుగులు సౌకర్యవంతమైన లిఫ్టులు నిరంతరం కాపలా కాసే నిఘా నేత్రాలు అందుబాటులో ఉండటంతో కార్మికులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు?"ఫెసిలిటీస్ అవి అన్నీ బాగానే ఉన్నాయి. ఫ్రీ ట్రీట్మెంట్. బాగా చూస్తున్నారు. ఫుడ్ కూడా బాగుంది. సమ యానికి నర్సులు వచ్చి చెకప్ బాగా చేస్తున్నారు. ?ఎముకలకు సంబంధించింది, గర్భిణులకి, మొత్తం అన్నీ వైద్యం అందిస్తున్నారు. టెస్టులు అన్నీ ఫ్రీగా చేస్తారు. మంగళవారం, శుక్రవారం మొత్తం అందరూ డాక్టర్లు ఉంటారు. ఇక్కడ జాయిన్ అయిన వాళ్లకి కూడా పొద్దున టిఫిన్, పాలు, మధ్యా హ్నం భోజనం, గుడ్డు, అరటిపండు, మళ్లీ , అరటిపండు, భోజనం ఇస్తున్నారు."–సుమారు ఆరు ఎకరాల విస్తీర్ణంలో నిర్మించిన ఆసుపత్రి ప్రాంగణంలో అడుగు పెట్టగానే ఆహ్లాదకర వాతావరణం ఉట్టిపడుతోంది. దీంతోపాటు రోడ్లు, వాకింగ్ కౌంటర్ దగ్గర రోగులు వారి కుటుంబసభ్యులు కూర్చొనేందుకు సౌకర్యవంతమైన కుర్చీలతోపాటు సెంట్రల్ ఏసీ ఏర్పాటు చేశారు. ఆసుపత్రిలో అత్యాధునిక యంత్రాలు, ల్యాబ్‌లు, స్కానింగ్ యంత్రాలతో వైద్యం అందటంపై కార్మికుల కుటుంబాలు ఆనందం వ్యక్తం చేస్తున్నాయి. రోగితోపాటు సహాయకుడికీ ఉచితంగా భోజన సదుపాయం కల్పిస్తున్నారు. ఎముకలు, గుండె, ఊపిరితిత్తులు, కిడ్నీ, కళ్లకు చెందిన వైద్య నిపుణులు సహా మహిళలు, చంటి పిల్లల కోసం ప్రత్యేక వార్డులున్నాయి. తూర్పుగోదావరి జిల్లా సహా పరిసర ప్రాంతాల నుంచి లక్షా 50 వేల మంది కార్మికులకు ఈ ఆసుపత్రి కొండంత ధైర్యాన్ని కల్పిస్తోంది."కార్మికుడి ఆరోగ్యం, కార్మికుడి భద్రత అత్యంత ప్రతిష్టాత్మకంగా మేము తీసుకుంటున్నాం. సుమారు 1987లో 50 బెడ్డెడ్ హాస్పిటల్?గా ఉన్న ఈఎస్ఐ హాస్పిటల్ ఇప్పుడు అప్గ్రేడ్ చేసి 100 బెడ్ హాస్పిటల్ కింద చేశాం. సుమారు 1,50,000 స్క్వేర్ ఫీట్ బిల్డప్ ఏరియాలో కట్టడం జరిగింది. గత ప్రభుత్వంలో 150 ఉన్న ఓపీ, ఈరోజు 450 ఓపీ వరకు కూడా రావడం జరిగింది."–

## నాయకుల ప్రసంగాలు సమాజాన్ని రెచ్చగొట్టేలా కాకుండా, వృద్ధిలోకి తెచ్చేలా ఉండాలి

**అమరావతి, ఆగస్టు 3 :** యువత ప్రతి చిన్న విషయానికీ క్షణికావేశాల కు, ఆకర్షణలకు లోనుకావొద్దని, ఉద్రేకంగా ఉన్నప్పుడు చేసే పనులు జీవితాన్ని నాశనం చేస్తాయని రాష్ట్ర ప్రభుత్వ విద్య, నైతిక విలువల సలహాదారు చాగంటి కోటేశ్వరరావు అన్నారు. అసాంఘీక కార్యకలాపాల్లో పాల్గొని పోలీసు రికార్డులకెక్కితే అది జీవితంలో ఒక 'బ్లాక్ డాట్' గా మిగిలిపోయి భవిష్యత్తు ముగిసిపోతుందని స్పష్టం చేశారు. సీసీ కెమెరాలు, సాంకేతికత పెరిగిన ఈ రోజుల్లో తప్పు చేసిన వారిని సులువుగా గుర్తిస్తారని, యువతపై వారి కుటుంబాలు పెట్టుకున్న కలల సౌధాలను కూల్చవద్దని హితవు పలికారు. కృష్ణా విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో నిర్వహించిన 'విద్యార్థి సౌశీల్య వికాసం, నైతిక విలువల సదస్సులో చాగంటి కోటేశ్వరరావు ముఖ్యఅతిథిదిగా పాల్గొని కీలక ఉపన్యాసం చేశారు. అమరవీరుల చరిత్రలు చదవాలి: మాతృభాషను ఏమాత్రం తక్కువ చేసి చూడొద్దన్నారు. పిల్లలకు పద్యాలు, సాహిత్యంపై పట్టు సాధించేలా ప్రోత్సహిస్తే ఆ అందమే




వేరన్నారు. తరగతి గది అనేది విద్యార్థిని సంస్కారవంతునిగా తీర్చిదిద్దే పవిత్ర ప్రదేశమని, నేటి ఆధునిక కృత్రిమ మేధ సైతం చేయలేని అద్భుతాలను ఉపాధ్యాయులు మాత్రమే చేయగలరని ఉద్ఘాటించారు. పుట్టుకతో లేని అందాన్ని, గొప్పతనాన్ని విద్య మాత్రమే అందిస్తుందన్నారు. దేశ నిర్మాతలుగా నిలిచిన అబ్దుల్ కలాం, హోమీ భాభా, విక్రమ్ సారాభాయ్, మేడమ్ క్యూరీ లాంటి శాస్త్రవేత్తల జీవితాలను యువత ఆదర్శంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. స్వాతంత్ర్య సమరయోధుల తరహాలోనే దేశం కోసం శ్రమించిన వారి చరిత్రలు చదవాలన్నారు. కష్టమొస్తే కుంగిపోవద్దు: నాయకుల ప్రసంగాలు సమాజాన్ని రెచ్చగొట్టేలా కాకుండా, వృద్ధిలోకి తెచ్చేలా ఉండాలని సూచించారు. మన మాటలు పదిమంది మనసులు గెలుచుకునేలా ఉండాలన్నారు. కష్టపడటాన్ని ప్రతి ఒక్కరూ ఇష్టపడాలని, చెమట చిందించడమే మనిషికి నిజమైన పరిమళమని పేర్కొన్నారు. ఏమీ చేయకుండా 24 గంటల పాటు సెల్‌ఫోన్లు, యూట్యూబ్‌లలో పనికిరాని విషయాలు చూస్తూ సమయం వృథా చేయొద్దని సూచించారు. మనం చెత్తను చూడటం మానేసి, 'కృష్ణాతీరం' లాంటి అద్భుతమైన పుస్తకాలను చదవాలని సూచించారు. కష్టమొస్తే కుంగిపోకూడదని, నిరాశా నిస్పృహలతో ప్రాణాలు వదలడం పిరికితనం అన్నారు. ధైర్యంగా అన్నింటిని తట్టుకొని నిలబడినవారే జీవితంలో విజయాన్ని ని తెలిపారు. ఎ, అందరూ కష్టాలను దాటి నేడు విజయగాథలైన వారే అని చాగంటి తెలిపారు.

## నేతన్న సేవలో పథకం అర్హులకు మంత్రి సవిత కీలక సూచన..

**అమరావతి:**



ఆంధ్రప్రదేశ్ చేనేత, జౌళి శాఖ మంత్రి సవిత ఆ శాఖ అధికారులతో (సోమవారం) మధ్యాహ్నం సమీక్షా సమావేశం నిర్వహించారు. 'నేతన్న సేవలో' పథకం అమలు, కార్యాచరణపై అధికారులతో చర్చించి వారికి దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా చేనేత కార్మికులకు మంత్రి సవిత కీలక సూచనలు చేశారు. 'నేతన్న సేవలో' పథకానికి అర్హులు ఈ నెల 5వ తేదీ సాయంత్రం 5 గంటల లోపు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. గడువులోపు చేనేత కార్మికులందరూ దరఖాస్తులు చేసుకుని ప్రభుత్వం ఇచ్చే సాయాన్ని అందుకోవాలని మంత్రి సవిత విజ్ఞప్తి చేశారు. అంతర్జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా ఈ నెల 7న గుంటూరు జిల్లా చీరాలలో సీఎం చంద్రబాబు ఈ పథకాన్ని ప్రారంభించనున్నట్లు ఆమె పేర్కొన్నారు. దీని ద్వారా ఏటా రూ. 25 వేల ఆర్థికసాయాన్ని చేనేత కార్మికులకు అందించనున్నట్లు తెలిపారు. ఎన్నికల్లో హామీ ఇవ్వకున్నా 'నేతన్న సేవలో' పథకాన్ని కూటమి ప్రభుత్వం అమలు చేయబోతోందని మంత్రి ధీమా వ్యక్తం చేశారు. చేనేత కార్మికుల గౌరవప్రదమైన జీవనమే సీఎం చంద్రబాబు లక్ష్యమని ఈ సందర్భంగా సవిత చెప్పుకొచ్చారు.

# టీమిండియాలో సంజూ శాంసన్ శకం ముగిసిందా..




అపారమైన ప్రతిభ ఉన్నా అదృష్టం ఏమాత్రం కలిసిరాని భారత క్రికెటర్లలో సంజూ శాంసన్ పేరు ముందు వరుసలో ఉంటుంది. తాజాగా జట్టులో జరుగుతున్న పరిణామాలు చూస్తుంటే జాతీయ జట్టులో అతని ప్రయాణం దాదాపు ముగిసినట్లే అనిపిస్తోంది. కుర్రాళ్ల రాక, వరుస వైఫల్యాలతో అతని పునరాగమనం ఇప్పుడు కత్తిమీద సాములా మారింది. సెలెక్టర్లు సైతం అతడిని పక్కనపెట్టడమే మంచిదనే కఠిన నిర్ణయానికి వచ్చేసినట్లు స్పష్టంగా అర్థమవుతోంది.నిలకడలేమి.. అతిపెద్ద శత్రువు..సంజూ శాంసన్ బ్యాటింగ్ శైలి చూస్తే ఎవరైనా ఫిదా అవ్వాల్సిందే. అద్భుతమైన టైమింగ్, కళ్లు చెదిరే షాట్లతో మైదానంలో పరుగుల వరద పారించగల సత్తా అతడి సొంతం. అయితే జాతీయ జట్టు తరఫున ఆడుతున్నప్పుడు నిలకడ లేకపోవడం అతడికి అతిపెద్ద మైనస్‌గా మారింది. ఐపీఎల్‌లో రాజస్థాన్ రాయల్స్ కెప్టెన్‌గా ఏటా అదరగొట్టే ఈ కేరళ కుర్రాడు.. టీమిండియా జెర్సీ వేసుకున్నాక మాత్రం ఆశించిన స్థాయిలో రాణించలేకపోతున్నాడు. వచ్చిన అడపా దడపా అవకాశాలను రెండు చేతులా ఒడిసిపట్టుకోవడంలో దారుణంగా విఫలమయ్యాడు. కొన్ని మ్యాచుల్లో అద్భుతంగా ఆడినా.. ఆ వెంటనే వరుసగా తక్కువ స్కోర్లకే పెవిలియన్ చేరడం అతడి కెరీర్‌ను తీవ్రంగా దెబ్బతీసింది. ముఖ్యమైన ద్వైపాక్షిక సిరీస్‌లలో తనదైన మార్క్ చూపించలేకపోవడంతో సెలెక్టర్ల దృష్టిలో పడలేకపోయాడు. కేవలం అడపాదడపా మెరుపులు మాత్రమే జాతీయ జట్టులో సుదీర్ఘకాలం పాటు నిలబెట్టలేవన్న కఠిన వాస్తవం అతడికి ఇప్పుడు నెమ్మదిగా అర్థమవుతోంది.కుర్రాళ్ల రాకతో పెరిగిన తీవ్ర పోటీ.ప్రస్తుతం భారత క్రికెట్‌లో యువ రక్తం ఉరకలేస్తోంది. ముఖ్యంగా టాప్ ఆర్డర్, వికెట్ కీపర్ స్థానాలకు విపరీతమైన పోటీ నెలకొంది. యశస్వి జైస్వాల్, శుభ్‌మన్ గిల్, రుతురాజ్ గైక్వాడ్ లాంటి కుర్రాళ్లు ఓపెనర్లుగా జట్టులో పాతుకుపోయారు. ఇక వికెట్ కీపర్ల విషయానికొస్తే.. భయంకరమైన రోడ్డు ప్రమాదం తర్వాత అద్భుతంగా పునరాగమనం చేసిన రిషబ్ పంత్ మేనేజ్‌మెంట్ తొలి ఎంపికగా మారాడు. మరోవైపు ఇషాన్ కిషన్, ధ్రువ్ జురెల్ లాంటి ప్రతిభావంతులు సైతం తమ వంతు అవకాశాల కోసం వేచిచూస్తున్నారు. మిడిలార్డర్‌లో రింకూ సింగ్, శివమ్ దూబే లాంటి హిట్టర్లు తమ స్థానాలను సుస్థిరం చేసుకున్నారు. ఇలాంటి పరిస్థితుల్లో ముప్పై ఏళ్లకు చేరువవుతున్న సంజూ శాంసన్‌కు తుది జట్టులో చోటు దక్కడం ఒక కలలాగే మిగిలిపోయేలా కనిపిస్తోంది. జట్టులోని ప్రతి స్థానానికి ఇద్దరు ముగ్గురు ఆటగాళ్లు పోటీపడుతున్న ప్రస్తుత తరుణంలో ఒకప్పటిలా ఫామ్ లేకున్నా అవకాశాలు దక్కడం అసాధ్యం.కొత్త మేనేజ్‌మెంట్ ప్రణాళికల్లో లేనట్లేనా?టీమిండియాలో ఇప్పుడు

# టీమిండియాలోకి దేశవాళీ సంచలనం ఎంట్రీ.. ఎందుకో తెలుసా?




శ్రీలంకతో త్వరలో జరగబోయే రెండు మ్యాచ్‌ల టెస్టు సిరీస్‌కు ముందు టీమిండియాకు భారీ షాక్ తగిలింది. స్టార్ పేసర్ జస్ప్రీత్ బుమ్రా మోకాలి గాయం తగ్గకపోవడంతో ఈ పర్యటనకు దూరం కానున్నాడు. బిసిసిఐ వైద్యాధికారుల సూచనల మేరకు బుమ్రా స్థానంలో జమ్మూ కాశ్మీర్ పేస్ ఆల్‌రౌండర్ ఆకిబ్ నబీని జట్టులోకి తీసుకునేందుకు రంగం సిద్ధమైంది.ఇంగ్లాండ్‌తో జరిగిన వన్డే సిరీస్ సమయంలో జస్ప్రీత్ బుమ్రా ఎడమ మోకాలికి గాయమైంది. ఫిట్‌నెస్ సాధిస్తాడనే నమ్మకంతో శ్రీలంక పర్యటనకు ఎంపిక చేసినప్పటికీ, బెంగళూరులోని నేషనల్ క్రికెట్ అకాడమీలో అతడు బౌలింగ్ ప్రాక్టీస్ ప్రారంభించలేదు. రాబోయే ముఖ్యమైన మ్యాచ్‌లను దృష్టిలో ఉంచుకొని బుమ్రాపై అనవసర ఒత్తిడి తేకూడదని బిసిసిఐ వైద్య బృందం నిర్ణయించింది. వైద్యుల సలహా మేరకు అతడికి మరికొంత విశ్రాంతి నివ్వాలని సెలెక్టర్లు భావించారు.జమ్మూ కాశ్మీర్ సంచలనం ఆకిబ్ నబీకి ఊహించని ఛాన్స్..బుమ్రా దూరమవ్వడంతో జమ్మూ కాశ్మీర్‌కు చెందిన 29 ఏళ్ల పేస్ ఆల్‌రౌండర్ ఆకిబ్ నబీకి జాతీయ జట్టు నుంచి పిలుపు రావడం దాదాపు ఖాయమైంది. పర్వేజ్ రసూల్, ఉమ్రాన్ మాలిక్ తర్వాత జమ్మూ కాశ్మీర్ ప్రాంతం ఆధారంగా టీమిండియాకు ప్రాతినిధ్యం వహించనున్న మూడో ఆటగాడిగా నబీ నిలవనున్నాడు. రెడ్ బాల్ క్రికెట్‌లో అతడు కనబరిచిన అద్భుతమైన ప్రదర్శనే అతడిని ఈ స్థాయికి తీసుకెళ్లింది.

# టీమిండియా హెడ్ కోచ్‌గా వీవీఎస్ లక్ష్మణ్

భారత క్రికెట్ జట్టుకు కొత్త హెడ్ కోచ్ అవసరమా? గౌతమ్ గంభీర్ స్థానంలో వీవీఎస్ లక్ష్మణ్‌కు పగ్గాలు అప్పగించాలా? జింబాబ్వేపై 3-0 తేడాతో సిరీస్ క్లీన్ స్వీప్ చేయడంతో సోషల్ మీడియాలో ఈ చర్చ తీవ్రమైంది. ఇంగ్లండ్‌లో ఘోర పరాజయాల తర్వాత, యువ జట్టును లక్ష్మణ్ విజయపథంలో నడిపించిన తీరు సర్వత్రా ప్రశంసలు అందుకుంటోంది.ఇంగ్లండ్ పర్యటనలో నిరాశ.. జింబాబ్వేలో రికార్డు విజయం..ఇటీవల ఇంగ్లండ్, ఐర్లాండ్ పర్యటనల్లో భారత జట్టు పేలవ ప్రదర్శనతో తీవ్ర నిరాశకు గురిచేసింది. ఇంగ్లండ్‌తో టీ20 సిరీస్‌లో 4-0 తేడాతో వైట్‌వాష్ కావడంతో పాటు వన్డే సిరీస్‌ను సైతం కోల్పోయింది. ఐర్లాండ్‌పై కూడా ఓటమి పాలుకావడంతో ప్రధాన కోచ్ గౌతమ్ గంభీర్ వ్యూహాలపై తీవ్ర విమర్శలు వ్యక్తమయ్యాయి. ఆ పీడకల లాంటి ఇంగ్లండ్ టూర్ తర్వాత, గంభీర్ సహా సీనియర్ సహాయక సిబ్బందికి బీసీసీఐ విశ్రాంతినిచ్చింది. ఈ నేపథ్యంలో జింబాబ్వేతో జరిగిన టీ20 సిరీస్‌కు స్టాండ్-ఇన్ కోచ్‌గా వెళ్లిన వీవీఎస్ లక్ష్మణ్.. యువకులతో నిండిన జట్టును




అద్భుతంగా నడిపించాడు. శ్రేయాస్ అయ్యర్ కెప్టెన్సీలో బరిలోకి దిగిన భారత కుర్రాళ్లు ఏకంగా 3-0తో సిరీస్‌ను క్లీన్ స్వీప్ చేసి పాత పరాజయాలకు ప్రతీకారం తీర్చుకున్నారు.

ఇది కూడా చదవండి: చైనా గడ్డపై తెలుగమ్మాయి గర్జన.. వరల్డ్ కప్‌లో ఈషా సింగ్‌కు స్వర్ణం, మను భాకర్‌కు కాంస్యం!

నెట్టింట వైరల్‌గా మారిన డ్రెస్సింగ్ రూమ్ వీడియో..జింబాబ్వేపై అద్భుత విజయానంతరం బీసీసీఐ ఒక వీడియోను సోషల్ మీడియాలో పంచుకుంది. అందులో సిరీస్ విజయం తర్వాత డ్రెస్సింగ్ రూమ్‌లో కెప్టెన్ శ్రేయాస్ అయ్యర్, కోచ్ వీవీఎస్ లక్ష్మణ్ ఒకరినొకరు ప్రశంసించుకోవడం కనిపించింది. ఆపత్కాలంలో జట్టును అద్భుతంగా నడిపించిన లక్ష్మణ్ క్రీడాకారుల్లో స్ఫూర్తి నింపిన తీరును నెటిజన్లు ఆకాశానికెత్తుతున్నారు. ఇంగ్లండ్ టూర్‌లోని నెగిటివ్ వాతావరణం నుంచి కుర్రాళ్లను బయటకు తీసుకువచ్చి, వారికి పూర్తి స్వేచ్ఛనిచ్చిన విధానం అద్భుతమని కితాబిస్తున్నారు. ఈ వీడియో క్షణాల్లో వైరల్‌గా మారడంతో, సోషల్ మీడియాలో గంభీర్ వర్సెస్ లక్ష్మణ్ అనే సరికొత్త చర్చకు తెరలేచింది.గంభీర్‌ను తప్పించి లక్ష్మణ్‌ను తీసుకురావాలన్న ఫ్యాన్స్..

జింబాబ్వే సిరీస్ విజయం తర్వాత అభిమానులు గంభీర్‌పై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. పూర్తిస్థాయి హెడ్ కోచ్‌గా వీవీఎస్ లక్ష్మణ్‌ను వెంటనే నియమించాలంటూ బీసీసీఐకి సూచిస్తున్నారు. ప్రశాంతమైన వాతావరణంతో ఆటగాళ్లను ప్రోత్సహించడం లక్ష్మణ్ శైలి అని, గంభీర్ తీవ్రమైన స్వభావం జట్టుకు నష్టం

# భారత్‌లో బంగారం ధర రూ.37,000 మేర తగ్గినా, ప్రజలు ఎందుకు కొనడం లేదు..



ప్రజలకు బంగారంపై విరక్తి కలిగిందా? లేక ఏడాది పాటు బంగారం కొనుగోలుకు దూరంగా ఉండాలన్న ప్రధాని మోదీ విజ్ఞప్తిని మరీ సీరియస్‌గా తీసుకున్నారా? గణాంకాలు కూడా దాదాపు ఇలాంటి విషయాన్నే సూచిస్తున్నాయి. బంగారం చౌకగా లభిస్తున్నప్పటికీ, ప్రజలు దానికి దూరంగా ఉంటున్నారు. వరల్డ్ గోల్డ్ కౌన్సిల్ వారి 2026 రెండవ త్రైమాసిక నివేదిక ప్రకారం, బంగారం డిమాండ్ 6 శాతం మేర పడిపోయింది. ప్రజలు బంగారం కొనడానికి వెనుకాడుతున్నారు.

డబ్ల్యూజీసీ నివేదిక ప్రకారం, ఏప్రిల్-జూన్ 2026 త్రైమాసికంలో భారతదేశంలో బంగారం డిమాండ్ గతేడాదితో పోలిస్తే 6% తగ్గి 131.4 టన్నులకు పడిపోయింది. గత ఏడాది ఇదే త్రైమాసికంలో బంగారం డిమాండ్ 139.7 టన్నులకు చేరుకుంది. బంగారం ధరల విషయానికొస్తే, జనవరి నుంచి ధర రూ.37,000 మేర తగ్గింది. బంగారం ధరలు పడిపోయినప్పటికీ, డిమాండ్‌లో ఎలాంటి మార్పు లేదు. ఆభరణాల డిమాండ్ 15% కంటే ఎక్కువగా తగ్గి, 88.8 టన్నుల నుంచి 75.1 టన్నులకు పడిపోయింది.

బంగారం ఎంత చౌకగా మారింది?

ఇరాన్ యుద్ధం, పెరుగుతున్న ముడి చమురు ధరలు బంగారం ధరలపై గణనీయమైన ఒత్తిడిని తెచ్చిపెట్టాయి. ముడి చమురు ధరలు వేగంగా పడిపోతున్నాయి. జనవరి 29న, 10 గ్రాముల బంగారం ధర రూ.1.79 లక్షలకు చేరి గరిష్ట స్థాయికి చేరుకుంది. కానీ అప్పటి నుండి బంగారం ధర క్రమంగా తగ్గుతూ వస్తోంది. ఈ రోజు 10 గ్రాముల బంగారం ధర రూ.1.42 లక్షలకు చేరింది. అంటే, యుద్ధం ప్రారంభమైనప్పటి నుండి 10 గ్రాముల బంగారం ధర సుమారుగా రూ.37,000 మేర తగ్గిపోయింది. సాధారణంగా ధరలు తగ్గిన తర్వాత కొనుగోళ్లు పెరుగుతాయి. కానీ భారతదేశంలో బంగారం డిమాండ్ గణనీయంగా పడిపోయింది.భారతదేశంలో బంగారం డిమాండ్ తగ్గడానికి కారణం ఏమిటి?బంగారం దిగుమతులపై పెరిగిన పన్ను: గల్ఫ్ యుద్ధ సమయంలో ప్రభుత్వం బంగారంపై దిగుమతి సుంకాన్ని 6% నుండి 15%కి పెంచింది. దీనివల్ల బంగారం దిగుమతుల వ్యయం పెరిగి, కొనుగోళ్లు మందగించాయి. ఏప్రిల్-జూన్ 2026 త్రైమాసికంలో బంగారం దిగుమతులు గతేడాదితో పోలిస్తే 23% తగ్గి 98.1 టన్నులకు పడిపోయాయి.ప్రధాని మోదీ విజ్ఞప్తి ప్రభావం చూపింద: ఏడాది పాటు బంగారం కొనుగోలుకు దూరంగా ఉండాలని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. బంగారం దిగుమతులపై వెచ్చించే విదేశీ మారక నిల్వల భారాన్ని తగ్గించేందుకు ఆయన ఈ విజ్ఞప్తి చేశారు. ప్రధాని విజ్ఞప్తి

# జియో యూజర్లకు భారీ గుడ్‌న్యూస్.




రిలయన్స్ జియో తన లక్షలాది మంది వినియోగదారులకు ఒక అద్భుతమైన సర్‌ప్రైజ్ ఇచ్చింది. రిలయన్స్ జియో రూ.10,000 విలువైన కొత్త 'ఫ్రీడమ్ ఆఫర్'ను ప్రారంభించింది. ఇది గృహ వినియోగదారుల కోసం ఉద్దేశించిన ఒక కొత్త ప్లాన్. ఈ గృహ విభాగంలో ఫైబర్, ఎయిర్‌ఫైబర్ రెండూ ఉంటాయి. ఈ ప్లాన్ జియో వెబ్‌సైట్, మొబైల్ యాప్ రెండింటిలోనూ అందుబాటులో ఉంది. దీనిని 2026 స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ప్రవేశపెట్టారు. భారతదేశానికి ఎంతో ప్రత్యేకమైన ఈ రోజుకు ముందే రిలయన్స్ జియో తన వినియోగదారుల కోసం ఈ ఆఫర్‌ను సైలెంట్‌గా ప్రవేశపెట్టింది. ఈ ప్యాక్ ఆసక్తికరంగా ఉంది. ఎందుకంటే ఇది 15 నెలల సర్వీస్ వ్యాలిడిటీని అందిస్తుంది. ఇది కాకుండా, 15 నెలల సర్వీస్ వ్యాలిడిటీని అందించే మరో బ్రాడ్‌బ్యాండ్ ప్లాన్ జియో వద్ద లేదు. ఈ బ్రాడ్‌బ్యాండ్ ప్లాన్ ప్రయోజనాలను తెలుసుకుందాం.రిలయన్స్ జియో తన రూ.10,000 ఫ్రీడమ్ ప్యాక్‌తో 15 నెలల సర్వీస్ వ్యాలిడిటీని అందిస్తోంది. ఈ బ్రాడ్‌బ్యాండ్ ప్యాక్ డౌన్‌లోడ్, అప్‌లోడ్ రెండింటికీ 100ఎంబీపీఎస్ వేగవంతమైన ఇంటర్నెట్ స్పీడ్‌ను అందిస్తుంది. వినియోగదారులకు ఉచిత వాయిస్ కాలింగ్ కూడా లభిస్తుంది. అదనంగా, ఈ ప్లాన్ 1,000కు పైగా టీవీ ఛానెళ్లకు యాక్సెస్‌ను కూడా అందిస్తుంది. వీటిని వారు జియోటీవీ యాప్ ద్వారా చూడవచ్చు. మంచి విషయం ఏమిటంటే, వీటన్నిటి కోసం కస్టమర్లు కేవలం ఒకేసారి చెల్లింపు చేస్తే సరిపోతుంది. ఈ ప్లాన్‌లు ప్రత్యేకంగా ఒకేసారి చెల్లింపును ఇష్టపడేవారి కోసం, తరచుగా రీఛార్జ్‌ల ఇబ్బందిని కోరుకోని వారి కోసం రూపొందించింది.ఈ ప్లాన్‌తో పాటు అనేక ఉచిత ఓటీటీ (ఓవర్-ది-టాప్) సబ్‌స్క్రిప్షన్‌లు లభిస్తాయి. వీటిలో జియోహాట్‌స్టార్, సోనీలివ్, జీ5, సన్‌నెక్స్ట్, హోయ్‌చోయ్, డిస్కవరీ, టైమ్స్‌ప్లే, తరంగ్‌ప్లస్, ఈరోస్‌నౌ, లయన్స్‌గేట్ ప్లే, షెమరూమీ, ఈటీవీ విన్ ఉన్నాయి. ఈ 12 ఓటీటీ ప్రయోజనాలు, వినియోగదారులు తమకు

# దేశంలో పెరిగిన బొగ్గు ఉత్పత్తి.. రవాణా సామర్థ్యం



దేశానికి విద్యుత్ వెలుగులు.. దేశ ఆర్థికాభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్న కోల్ రంగం.. బొగ్గు ఉత్పత్తి.. రవాణాలో దూసుకుపోతంది. 2025 జులై నెలతో పోలిస్తే, జూలై 2026లో భారతదేశ బొగ్గు ఉత్పత్తి 7.51 శాతం వృద్ధిని నమోదు చేసింది. జూలై లో దేశంలో మొత్తం బొగ్గు ఉత్పత్తి 69.75 మెట్రిక్ టన్నులకు చేరుకుంది. ఇది జూలై 2025లో ఉత్పత్తి అయిన 64.88 మెట్రిక్ టన్నుల కంటే ఎక్కువ. గత నెల బొగ్గు రవాణా గతేడాదితో పోలిస్తే 17.34 శాతం బలమైన వృద్ధిని కనబరిచింది. గత సంవత్సరం 73.57 మెట్రిక్ టన్నులతో పోలిస్తే, ఈసారి ఇది 86.33 మెట్రిక్ టన్నులకు చేరుకుంది.బొగ్గు ఉత్పత్తి, రవాణాలో చోటు చేసుకుంటున్న వృద్ధి, బొగ్గు రంగంలో స్థిరమైన సరఫరా కార్యాచరణ స్థిరత్వాన్ని నిర్ధారించడానికి బొగ్గు మంత్రిత్వ శాఖ నిరంతర నిబద్ధత ప్రయత్నాలను స్పష్టం చేస్తుంది. 2026-27 ఆర్థిక సంవండియా లిమిటెడ్ బొగ్గు రవాణా కూడా 6.81 శాతం వృద్ధిని నమోదు చేసింది.సుస్థిర వృద్ధిని త్సరంలో జూలై వరకు బొగ్గు ఉత్పత్తి 302.24 మెట్రిక్ టన్నులుగా ఉండగా, బొగ్గు రవాణా 354.70 మెట్రిక్ టన్నులకు చేరుకుంది. ఇది గత ఆర్థిక సంవత్సరం ఇదే కాలంతో పోలిస్తే 5.87 శాతం వృద్ధిని నమోదు చేసింది.కోల్ ఇండియా లిమిటెడ్ ద్వారా జూలై ఉత్పత్తి గణాంకాలకు 50.35 మెట్రిక్ టన్నులు ఉండగా గతేడాదితో పోలిస్తే 8.42 వృద్ధిని సాధించింది. కోల్ ఇండియా లిమిటెడ్ జూలైలో 63.67 మెట్రిక్ టన్నుల బొగ్గును రవాణా చేసింది. 2025 జూలైలో రవాణా చేసిన బొగ్గుతో పోలిస్తే 17.43 శాతం వృద్ధిని నమోదు చేసింది. గత సంవత్సరం ఇదే కాలంతో పోలిస్తే, 2026-27 ఆర్థిక సంవత్సరంలో జూలై వరకు కోల్ ఇండియా లిమిటెడ్ బొగ్గు రవాణా కూడా 6.81 శాతం వృద్ధిని నమోదు చేసింది.సుస్థిర వృద్ధిని సాధించడం, బొగ్గు లభ్యతను మెరుగుపరచడం, దిగుమతులపై ఆధారపడటాన్ని తగ్గించడం వంటి వాటికి బొగ్గు మంత్రిత్వ శాఖ ప్రాధాన్యతగా తీసుకుంది. భవిష్యత్తులో భారతదేశ వృద్ధిని మరింత ముందుకు నడిపించడంలో బొగ్గు రంగం కీలక పాత్ర పోషిస్తుందని మంత్రిత్వ శాఖ స్పష్టం చేసింది.

మన ప్రజావాణి
తెలుగు డైలీ



## నాకు 5 వేలు, 10 వేల రూపాయలతో బ్రతకడం కూడా తెలుసు..:



జబర్దస్త్ ద్వారా కేవలం నటులు మాత్రమే కాదు యాంకర్స్ కూడా మంచి క్రేజ్ సొంతం చేసుకున్నారు. అనసూయ, రష్మీ గౌతమ్ లాంటి వారు మంచి గుర్తింపు తెచ్చుకుంది ఈ కామెడీ షో ద్వారానే.. అలాగే ఆ మధ్య జబర్దస్త్ ద్వారా యాంకర్ గా మారింది ఓ ముద్దగుమ్మ ఆమె సౌమ్య రావు. సీరియల్స్ ద్వారా మంచి గుర్తింపు తెచ్చుకున్న నటి సౌమ్య రావు. ఇక జబర్దస్త్ ద్వారా ఈ అమ్మడు మంచి గుర్తింపు తెచ్చుకుంది.

యాంకర్ గా చేసింది కొన్ని రోజులే కానీ తన మాటలతో , చలాకీ తనంతో మంచి గుర్తింపు తెచ్చుకుంది ఈ భామ. ఇక జబర్దస్త్ నుంచి బయటకు వచ్చిన తర్వాత పలు టీవీ షోల్లో పాల్గొంది. అలాగే కొన్ని ఇంటర్వ్యూల్లో ఆసక్తికర విషయాలను పంచుకుంది. ఈ క్రమంలోనే ఓ ఇంటర్వ్యూలో ఆమె కొన్ని ఎమోషనల్ కామెంట్స్ చేసింది. ఈ ఇంటర్వ్యూలో తన యూట్యూబ్ రెవెన్యూ, నెలవారీ ఖర్చులు, లైఫ్ స్టైల్ , ప్రేమ జీవితం గురించి పలు విషయాలను పంచుకుంది.యాంకర్ గా చేసింది కొన్ని రోజులే కానీ తన మాటలతో , చలాకీ తనంతో మంచి గుర్తింపు తెచ్చుకుంది ఈ భామ. ఇక జబర్దస్త్ నుంచి బయటకు వచ్చిన తర్వాత పలు టీవీ షోల్లో పాల్గొంది. అలాగే కొన్ని ఇంటర్వ్యూల్లో ఆసక్తికర విషయాలను పంచుకుంది. ఈ క్రమంలోనే ఓ ఇంటర్వ్యూలో ఆమె కొన్ని ఎమోషనల్ కామెంట్స్ చేసింది. ఈ ఇంటర్వ్యూలో తన యూట్యూబ్ రెవెన్యూ, నెలవారీ ఖర్చులు, లైఫ్ స్టైల్ , ప్రేమ జీవితం గురించి పలు విషయాలను పంచుకుంది.ముందుగా, తన సోషల్ మీడియా వాడకం గురించి మాట్లాడుతూ..ఇన్‌స్టాగ్రామ్‌లో తాను మంచి మేకప్ వేసుకున్నా, మంచి డ్రెస్ వేసుకున్నా అవుట్‌ఫిట్ చూపించడానికి మాత్రమే పెడతానని, కానీ కొంతమంది తినే ఫుడ్ నుంచి ఇంట్లోకి వచ్చిన కాక్రోచ్ వరకు మొత్తం షేర్ చేస్తుంటారు అని తెలిపింది. అలాగే తన యూట్యూబ్ ఛానెల్ గురించి మాట్లాడుతూ..ముందుగా, తన సోషల్ మీడియా వాడకం గురించి మాట్లాడుతూ..ఇన్‌స్టాగ్రామ్‌లో తాను

## వయసులో నాకంటే చిన్నోడు.. కానీ అతడి యాక్టింగ్ చూసి కాళ్లపై పడిపోయా



ప్రముఖ నటుడు, రచయిత తనికెళ్ళ భరణి తన సినీ ప్రస్థానంలో ఎదురైన కొన్ని కీలక మలుపులు, అనుభవాలను పంచుకున్నారు. రచయితగా ఆయనకు లేడీస్ టైలర్ సినిమా ప్రధాన బ్రేక్ త్రూగా నిలిచింది. దర్శకుడు వంశీ పరిచయంతో ఈ సినిమాకు ఏడు సన్నివేశాలు ఒక్క రోజులోనే రాసిచ్చినట్లు భరణి గుర్తుచేసుకున్నారు. లేడీస్ టైలర్ తర్వాత వంశీతో కలిసి కనకమహాలక్ష్మి రికార్డింగ్, లాయర్ సుహాసిని, లింగబాబు లవ్ స్టోరీ, చెట్టు కింద ప్లీడర్ వంటి అరడజనుకు పైగా చిత్రాలకు పనిచేశారు. యమలీల చిత్రంతో ఒక ఏడాదిలో ఇరవై ఆరు సినిమాలు చేసే అవకాశం వచ్చిందని, అది మానవాతీతమైన స్థితి అని పేర్కొన్నారు. ఈవీవీ సత్యనారాయణ, ఎస్.వి. కృష్ణా రెడ్డిల దర్శకత్వంలో నటించడం పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. రాఘవేంద్రరావు, వి.వి. వినాయక్, పూరీ జగన్నాథ్ వంటి పలువురు దర్శకులతో కలిసి పనిచేశారు. తన కెరీర్‌లో కొన్ని చేదు అనుభవాలను కూడా తనికెళ్ళ భరణి గుర్తుచేసుకున్నారు. క్రాంతి కుమార్ దర్శకత్వంలో ఒక చిత్రానికి మెయిన్ విలన్‌గా తనను ఎంపిక చేసి, తర్వాత వేరొకరితో ఆ పాత్ర చేయించిన సంఘటనను వివరించారు. హైదరాబాద్‌లోని అన్నపూర్ణ స్టూడియోస్‌లో జరిగిన ప్రారంభోత్సవానికి వెళ్లగా, తాను ఆ పాత్రలో లేనని తెలిసి నిరాశ చెందానని తెలిపారు.మరొక ముఖ్యమైన చేదు అనుభవం దర్శకుడు మణిరత్నంతో ముడిపడి ఉంది. ఒక సందర్భంలో దళపతి చిత్రం కోసం మణిరత్నం తనను పిలిపించి కథ చెప్పి, ఫొటోషూట్ కూడా చేయించారు. అయితే, ఆ పాత్రకు తాను చాలా చిన్న వయస్కుడిగా ఉన్నానని, వయసు మళ్లిన వ్యక్తి అవసరమని మణిరత్నం చెప్పడంతో ఆ అవకాశం చేజారిపోయింది. ఆ పాత్రను ప్రముఖ నటుడు అమ్రిష్ పురి పోషించారు. మణిరత్నం సినిమా కోల్పోయిన బాధ చాలా కాలం వేధించిందని భరణి అన్నారు. ఈ చేదు అనుభవం, చాలా ఏళ్ల తర్వాత తీరిపోయిందని తనికెళ్ళ భరణి వివరించారు. పొన్నియిన్ సెల్వన్ చిత్రం కోసం మణిరత్నం కార్యాలయం నుండి తనకు పిలుపు వచ్చిందని, తెలుగు సంభాషణలు రాయడానికి అవకాశం లభించిందని తెలిపారు.

## అతనంటే నాకు పిచ్చి .. నా గదినిండా ఆ హీరో ఫోటోలే.



ఫోక్స్ సాంగ్స్ తో విపరీతమైన క్రేజ్ సొంతం చేసుకుంది ఈ అందాల భామ. చూడచక్కని రూపంతో చక్కటి డాన్స్ తో కట్టిపడేస్తుంది ఫోక్ డాన్సర్ నాగ దుర్గ. ఈ చిన్నదానికి సినిమా హీరోయిన్స్ కు మంచి క్రేజ్ ఉంది. ఈ అమ్మడి సాంగ్స్ యూట్యూబ్ లో మిలియన్ వ్యూస్ సొంతం చేసుకుంటూ దూసుకుపోతున్నాయి. ఫోక్ సాంగ్స్ తో పాటు పలు ఇంటర్వ్యూల్లోనూ పాల్గొంటుంది ఈ చిన్నది. కాగా గతంలో ఓ ఇంటర్వ్యూలో నాగ దుర్గ ఆసక్తికర కామెంట్స్ చేసింది.ఈ ఇంటర్వ్యూలో ఆమె తన అభిమాన హీరో గురించి ఆసక్తికర విషయాలను పంచుకుంది. తాను ప్రభాస్‌కు డై హార్డ్ ఫ్యాన్ అని తెలిపింది. సినిమా థియేటర్లలో ప్రభాస్ సినిమాలను చూస్తున్నప్పుడు ఆమెకు ఫ్యాన్ గర్ల్ మూమెంట్స్ ఉంటాయని, సాధారణంగా చప్పట్లు కొట్టే అమ్మాయిలా కాకుండా, పేపర్స్ ఎగరేస్తూ ఎంజాయ్ చేస్తా అని తెలిపింది. చిన్నతనం నుంచే ప్రభాస్ పై అభిమానాన్ని పెంచుకున్నా అని తెలిపింది.ఈ ఇంటర్వ్యూలో ఆమె తన అభిమాన హీరో గురించి ఆసక్తికర విషయాలను పంచుకుంది. తాను ప్రభాస్‌కు డై హార్డ్ ఫ్యాన్ అని తెలిపింది. సినిమా థియేటర్లలో ప్రభాస్ సినిమాలను చూస్తున్నప్పుడు ఆమెకు ఫ్యాన్ గర్ల్ మూమెంట్స్ ఉంటాయని, సాధారణంగా చప్పట్లు కొట్టే అమ్మాయిలా కాకుండా, పేపర్స్ ఎగరేస్తూ ఎంజాయ్ చేస్తా అని తెలిపింది. చిన్నతనం నుంచే ప్రభాస్ పై అభిమానాన్ని పెంచుకున్నా అని తెలిపింది.ప్రభాస్ సినిమా విడుదలైతే మొదటి రోజు, రెండవ రోజు టిక్కెట్లు కొని స్నేహితులకు ఇచ్చేదాన్ని. వినాయక చవితి కార్యక్రమాల సమయంలో, జానపద పాటలకు డాన్స్ వేసేసమయంలో నన్ను ప్రభాస్ పాటలకు డాన్స్ చేయమని అడిగేవారు. ప్రభాస్ పాట చేయమని అడిగితే మాత్రం కాదనకుండా డాన్స్ చేసేదాన్ని అని తెలిపింది నాగ దుర్గ. ప్రభాస్ కోసం ఏమైనా చేస్తానని తెలిపింది.

ప్రభాస్ సినిమా విడుదలైతే మొదటి రోజు, రెండవ

## ఇండస్ట్రీలో వాడు నా బెస్ట్ ఫ్రెండ్



దర్శకుడు అనిల్ రావిపూడి తన సినీ ప్రయాణం, నటులతో తన అనుబంధం గురించి ఆసక్తికర విషయాలను గతంలో ఓ ఇంటర్వ్యూలో పంచుకున్నారు. ఐడ్రీమ్ బాపట్ల ఛానెల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆయన మాట్లాడుతూ.. అసిస్టెంట్ డైరెక్టర్‌గా తన ప్రారంభ రోజుల గురించి ప్రస్తావించారు. ఆ సమయంలో నటులు తనను ఇల్-ట్రీట్ చేయడం వంటి సంఘటనలు ఎప్పుడూ జరగలేదని, తాను "యూజర్ ఫ్రెండ్లీ" స్వభావం కలవాడినని తెలిపారు. ఒక రచయితగా, అసోసియేట్ డైరెక్టర్‌గా ఏకకాలంలో పనిచేయడం తనకు ఎంతో మేలు చేసిందని ఆయన వివరించారు. నటులు డైలాగులు మార్చడంలో లేదా మెరుగుపరచడంలో తనతో ఎక్కువ సమయం గడిపేవారని, రైటింగ్ అనేది తనకు ఎప్పుడూ ఒక కవచంలా నిలిచిందని అనిల్ పేర్కొన్నారు.నటులతో తన అనుబంధం గురించి చెబుతూ, శ్రీనివాసరెడ్డితో తనకున్న స్నేహాన్ని గుర్తుచేసుకున్నారు. అసిస్టెంట్ డైరెక్టర్‌గా ఉన్నప్పటి నుంచే శ్రీనివాసరెడ్డి తనకు చాలా దగ్గరని, అందుకే తన సినిమాల్లో ఆయనకు ఎప్పుడూ ఒక చిన్న స్పెషల్ రోల్ ఉంటుందని అనిల్ రావిపూడి తెలిపారు. ఇది తన సినీ ప్రయాణంలో నటులతో ఏర్పడిన దృఢమైన బంధానికి నిదర్శనమని ఆయన అన్నారు. అలాగే, నటుడు సప్తగిరితో తనకున్న స్నేహం గురించి కూడా అనిల్ రావిపూడి మాట్లాడారు. ఇద్దరూ "ఒరేయ్ ఒరేయ్" అని పిలుచుకునేంత మంచి స్నేహితులని ఆయన స్పష్టం చేశారు. అయితే, సప్తగిరి తన సినిమాల్లో ఎక్కువ కనిపించకపోవడానికి గల కారణాన్ని ఆయన వివరించారు.సప్తగిరి కేవలం ఒకటి రెండు సీన్లు అయితే చేయనని అంటాడని, పూర్తి నిడివి గల, అతనికి తగ్గ మంచి పాత్ర వచ్చినప్పుడు మాత్రమే చేస్తానని చెబుతాడని అనిల్ రావిపూడి తెలిపారు. అందుకే అలాంటి పాత్ర దొరికినప్పుడు తప్పకుండా తీసుకుంటానని ఆయన అన్నారు. ఒకటి రెండు మంచి

## స్నేహితుల దినోత్సవ ప్రత్యేకం: ఒంటరిగా కాదు కలిసి ఎదిగాడు



: సినీ పరిశ్రమలో, విజయం తరచుగా సంబంధాలను మార్చేస్తుంది. కెరీర్‌లు పెరిగేకొద్దీ, పరిచయాల వలయం చిన్నదవుతుంది. పాత స్నేహాల స్థానంలో కొత్త బంధాలు ఏర్పడతాయి, అలాగే ఒకప్పుడు ప్రయాణంలో భాగమైన వ్యక్తులు నెమ్మదిగా తెరమరుగున పడిపోతారు. కానీ అల్లు అర్జున్ ప్రయాణం ఒక విభిన్నమైన కారణంతో ప్రత్యేకంగా నిలిచింది. సంవత్సరాలుగా, అతను కేవలం ఒక విజయవంతమైన కెరీర్‌ను మాత్రమే కాకుండా, తనతో పాటు ఎదిగిన వ్యక్తుల సమూహాన్ని కూడా నిర్మించుకున్నాడు. కొన్ని నెలల క్రితం, ‌‌ూ23 ప్రకటించినప్పుడు, మైత్రి మూవీ మేకర్స్‌తో పాటు అల్లు అర్జున్ యొక్క అత్యంత సన్నిహితులైన నలుగురు స్నేహితులు సహ-నిర్మాతలుగా చేరడాన్ని చాలామంది గమనించారు. బన్నీ వాస్, సందీప్ రామినేని, నటరాజ్ పిళ్ళై మరియు స్వాతి ఇంతటి ప్రతిష్టాత్మక ప్రాజెక్ట్‌లో భాగం కావడం కేవలం నిర్మాణ భాగస్వామ్యం కంటే లోతైన విషయాన్ని ప్రతిబింబించింది; అది సంవత్సరాల తరబడి ఉన్న నమ్మకాన్ని, స్నేహాన్ని ప్రతిబింబించింది.సంవత్సరాలుగా అల్లు అర్జున్ సన్నిహిత వర్గంలో ఉన్న చాలా మంది, నిర్మాతలుగా అలాగే పారిశ్రామికవేత్తలుగా తమకంటూ ఒక ప్రత్యేక గుర్తింపును సంపాదించుకున్నారు. ఎస్.కె.ఎన్, శరత్ చంద్రనాయుడు, వంశీ నందిపాటి, ధీరజ్ మొగిలినేని, ఏలూరు శ్రీను వంటి వారందరూ ఆయన సన్నిహిత వర్గంలో ఉంటూనే పరిశ్రమలో తమకంటూ ఒక ప్రత్యేక మార్గాన్ని ఏర్పరచుకున్నారు. ప్రతి వ్యక్తి ప్రయాణం వారిదే, అది వారి కృషి, ప్రతిభ అలాగే పట్టుదలతో నిర్మించబడుతుంది. అదే సమయంలో, అల్లు అర్జున్ తన చుట్టూ ఉన్నవారిని నిరంతరం ప్రోత్సహిస్తూ, వారిపై నమ్మకంతో బాధ్యతలు అప్పగిస్తూ, వారు ఎదగడానికి అనువైన వాతావరణాన్ని కల్పించారని పరిశ్రమలోని చాలా మంది గమనించారు. బహుశా అదే ఆయన ప్రయాణాన్ని ప్రత్యేకంగా నిలుపుతుంది.ఆయన కేవలం సినిమాలను

## ఓటీటీలోకి 'లెనిన్'! అఖిల్ అక్కినేని, భాగ్యశ్రీల సూపర్ హిట్ సినిమా స్ట్రీమింగ్ ఎప్పటినుంచంటే?




2015లో అఖిల్ సినిమాతో హీరోగా ఎంట్రీ ఇచ్చాడు అక్కినేని అఖిల్. ఇందులో అతని యాక్టింగ్ కు మార్కులు పడినా సినిమా ఆడలేదు. ఆ తర్వాత కూడా అఖిల్ చాలా సినిమాలు చేసినా సాలిడ్ సక్సెస్ రాలేదు. అయితే లెనిన్ సినిమా రూపంలో ఎట్టకేలకు ఓ మంచి విజయాన్ని అందుకున్నాడు అఖిల్. జులై 10న విడుదలైన ఈ ప్రేమకథా చిత్రం అఖిల్ కు మర్చిపోలేని విజయాన్ని అందించింది. మొదటి షో నుంచే పాజిటివ్ టాక్ అందుకున్న లెనిన్ ఆ తర్వాత బాక్సాఫీస్ వద్ద సాలిడ్ కలెక్షన్లు రాబట్టింది. మొదటి మూడు రోజుల్లోనే రూ. 50 కోట్ల క్లబ్ లో చేరిన లెనిన్ ఇప్పటివరకు సుమారు రూ. 90 కోట్ల వరకు రాబట్టిందని ట్రేడ్ నిపుణులు చెబుతున్నారు. సుమారు రూ. 45 కోట్ల బడ్జెట్ తో తెరకెక్కిన ఈ సినిమాకు ఇప్పటికే భారీగా లాభాలు వచ్చాయని తెలుస్తోంది. ఇప్పటికీ చాలా చోట్ల లెనిన్ సినిమా థియేటర్లలో ఆడుతోంది. ఈ నేపథ్యంలో ఓటీటీలోనూ అఖిల్ సినిమాను చూడాలని చాలా మంది ఎదురుచూస్తున్నారు. ఈ నేపథ్యంలో లెనిన్ సినిమా ఓటీటీ స్ట్రీమింగ్ పై ఒక ఇంట్రెస్టింగ్ అప్డేట్ వచ్చిందిఖిల్ లెనిన్ సినిమా డిజిటల్ స్ట్రీమింగ్ హక్కులను ప్రముఖ ఓటీటీ సంస్థ జీ5 సొంతం

Printed, Published and Owned by RAYINIPATLA KUMARASWAMY, Printed at RAMANI WEB OFFSET PRINTERS, Auto Nagar, Bommakal, Karimnagar, Editor : RAYINIPATLA KUMARASWAMY, MANAPRAJAVAANI BROAD CASTING AND PUBLICATIONS, Ankireddypally, Thanggellapally, Rajanna Sircilla, TELANGANA-505405. RNI NO:TGTEL/25/A5443 Contact No : 9440032006. MAIL ID : Kumaraswamyrayinipatla@gmail.com